జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 18 మార్చి 2025 | సంపుటి: 18 | సంచిక: 10 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర ఋతువు, సూర్యోదయం : 06:23 AM , సూర్యాస్తమయం : 06:31 PM. దిన ఆనందాది యోగము : ధ్వజ యోగము, ఫలితము: కార్యజయం , స్త్రీ సౌఖ్యము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఎంపీలకు రాష్ట్రపతి అల్పాహారవిందు

హాజరైన పలు రాష్ట్రాల ఎంపీలు

న్యూఢిల్లీ,మార్చి17(ప్రజాజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌తోపాటు పలు రాష్ట్రాల ఎంపీలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అల్పాహార విందు ఇచ్చారు. సోమవారం రాష్ట్రపతి

మిగతా1 2లో..


JAAGRUTHI DEGREE & PG COLLEGE
Azad Road, BHONGIR-508116, Dist. Yadadri Bhongir, Cell: 9848350474
(Affiliated to Mahatma Gandhi University-Nalgonda)
WANTED FACULTY
Applications are invited for the following Posts. Interested candidates can send your resumes to jaagruthi4016@gmail.com on or before dt. 20-03-2025. Qualification: min 55% in PG.
- Computer Science
- Chemistry
- Applied Nutrition
- Commerce
- English
- Business Management
- Telugu

Sd/- PRINCIPAL


# ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

- భారత్-న్యూజిలాండ్ నిర్ణయం
- ప్రధాని మోడీతో తులసీ గబ్బార్డ్ భేటీ



న్యూఢిల్లీ,మార్చి17(ప్రజాజ్యోతి): ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఉగ్రవాదంపై సమష్టి పోరాటానికి భారత్-న్యూజిలాండ్ నిర్ణయించాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఉభయదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగుపరచుకోవడం, అంతర్జాతీయ సవాళ్లను కలిసికట్టు-గా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. న్యూజిలాండ్ ప్రధాని క్రిష్టోపర్ లక్సన్ తో భేటీ- అనంతరం ఉభయులూ సంయుక్తంగా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. న్యూజిలాండ్ ప్రధాన లక్సన్ మాట్లాడుతూ, భారతదేశంతో పటిష్ట సంబంధాలకు తాము కట్టు-బడి ఉన్నామని అన్నారు. ఇరుదేశాల మధ్య వారధిగా న్యూజిలాండ్‌లోని ఎన్ఆర్ఐలు నిలుస్తున్నారని ప్రశంసించారు. న్యూఢిల్లీకి తనను ఆహ్వానించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కాగా, లక్సన్ పర్యటన సందర్భంగా రక్షణ రంగంలో రెండు దేశాల మధ్య

మిగతా 12లో..

## రాజ్‌నాథ్ సింగ్‌తో ఆమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ సమావేశం



న్యూఢిల్లీ,మార్చి17(ప్రజాజ్యోతి): కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ఆమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసి గబ్బర్డ్ సోమవారం సమావేశమయ్యిరు. ఈ సమావేశంలో ఇరుదేశాల మధ్య రక్షణ, భద్రతా సహకారం బలోపేతంపై చర్చించారు. ఒక రక్షణ ఒప్పందపైన కూడా చర్చలు జరిగినట్టు తెలుస్తోంది. తులసి గబ్బర్డ్‌తో సమావేశమైన విషయాన్ని సామాజిక మాధ్యం 'ఎక్స్'లో రాజ్‌నాథ్ సింగ్ షేర్ చేశారు. రక్షణ, సమాచార షేరింగ్‌తో పాటు, ఇండియా-యూఎస్ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు సమావేశంలో ఉభయులూ చర్చించినట్టు చెప్పారు. ట్రంప్ రెండో విడత కార్యవర్గంలోని సీనియర్ స్థాయి

మిగతా 12లో..

## అసెంబ్లీ బీసీ, ఎస్సీ రిజర్వేషన్ బిల్లులు

# ఆమోదం

### బీసీ రిజర్వేష్ బిల్లుకోసం కేంద్రంపై ఒత్తిడి

### తానే నాయకత్వం వహిస్తానన్న సీఎం రేవంత్

హైదరాబాద్,మార్చి17(ప్రజాజ్యోతి): రిజర్వేషన్ల సాధనాకు తాను నాయకత్వం వహిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలిసి కట్టుగా అందరం ప్రధాని మోదీ వద్దకు వెళ్దామని ఆయన అన్ని పార్టీలకు పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో బిసి, ఎస్సీ రిజర్వేషన్లపై చర్చ సందర్భంగా సిఎం మాట్లాడారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఇప్పించాలని కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో తాము రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ సైతం తీసుకుంటామన్నారు. ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సైతం కలిసి రావాలని కోరుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో ఆమోదానికి బీసీ రిజర్వేషన్ బిల్లు వచ్చింది. ఈ బిల్లు ఆమోదం కోసం చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించి.. ఈ బిల్లు పెట్టామని పేర్కొన్నారు. అలాగే రాజకీయంగానూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు.

మిగతా 12లో..

- ప్రభుత్వానికి మద్దతు ప్రకటించిన విపక్ష బీఆర్ఎస్
- బీసీలకు అన్ని రంగాల్లో న్యాయం జరగాల్సిందే
- వారికి రాజ్యాంగ పరంగా హక్కులు దక్కాలి
- బీసీ బిల్లుకు మద్దతు తెలిపిన బీజేపీ



## తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు

- బిల్లును ఆమోదించిన తెలంగాణ శాసనసభ
- చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు పొట్టి శ్రీరాములు పేరు
- కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్ సూచన
- పొట్టి శ్రీరాములు త్యాగాలను ఎన్నటికీ మరువం
- కొందరు ప్రజల్లో అపోహలు కలిగించేలా కుట్రలు
- ఇదివరకు పలు సంస్థలకు పేర్లను మార్చిన సందర్భాలున్నాయి
- అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,మార్చి17(ప్రజాజ్యోతి): తెలుగువర్సిటీ పేరు ఇక సురవరం ప్రతాపరెడ్డి వర్సిటీగా మారనుంది. దీనికి సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెట్టారు. దీనిపై చర్చ అనంతరం బిల్లును సభ ఆమోదించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర గత శాసనసభ సమావేశాల్లో సభ దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప రెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ఒకే పేరుపై యూనివర్సిటీలు, సంస్థలు ఉంటే పరిపాలనా పరమైన సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దాన్ని పరిష్కరించేందుకే రాష్ట్రంలోని యూనివర్సిటీలు, సంస్థలకు తెలంగాణకు సంబంధించిన పేర్లు పెడుతున్నామని చెప్పారు. శాసనసభలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్, తెలుగు వర్సిటీ పేరు మార్పు తదితర బిల్లులు ప్రవేశపెట్టిన నేపథ్యంలో సీఎం మాట్లాడారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు. పేరు మార్చినంత మాత్రాన పొట్టి శ్రీరాములు త్యాగాలను తక్కువగా చూడటం లేదన్నారు.

మిగతా 2లో..



## తెలంగాణలో పిచ్చిడి చేతిలో రాయిలా పాలన

- మాపై నిందలు మోపినప్పుడు మేం ఎన్నో బాధలు పడ్డాం
- మాకు కుటుంబాలు ఉన్నాయ్..
- వారు గతంలో ఎన్నో బాధలు పడ్డారు
- రెవెన్యూను సాధించడంలో రేవంత్‌రెడ్డి ఘోర విఫలం
- రేవంత్‌రెడ్డి భాష జుగుప్సాకరం
- అసెంబ్లీలో కేటీఆర్ ఫైర్
- అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించిన బీఆర్ఎస్ కార్యకర్తలు

హైదరాబాద్,మార్చి17(ప్రజాజ్యోతి): గతంలో రేవంత్‌రెడ్డి తన పట్ల చేసిన వ్యాఖ్యలపై మా కుటుంబాలు ఎంతగానో బాధపడ్డాయని, మాకు కుటుంబాలు ఉన్నాయనే విషయాన్ని మరిచి ఎన్నోసార్లూ ఇష్టారీతిన విషయాన్ని మాజీమంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి మాదిరి తయారైందని ఘాటువ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా పలు కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి అప్రూవర్‌గా మారి..

మిగతా 2లో..

# పురుడు పోసుకున్న రాజీవ్ యువవికాసం

### ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగులకు రుణాలు

- సబ్సిడీ ద్వారా రుణాలు అందచేత
- లాంఛనంగా ప్రారంభించిన సీఎం రేవత్
- ఒకప్పుడు ఉద్యోగాల కోసం ధర్నాలు
- ఇప్పుడేమో నోటిఫికేషన్ల మధ్య గ్యాప్ కోసం ధర్నాలు
- ఉద్యోగాలు, ఉపాధి పథకాలతో యువతను ఆదుకుంటున్నాం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్,మార్చి17(ప్రజాజ్యోతి): రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అసెంబ్లీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు పార్టీ నేతలతో కలిసి ఈ పథకాన్ని సీఎం ప్రారంభించారు. కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలోనే 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. తొలి ఏడాదిలోనే ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం

మిగతా 12లో..




## ఓయూ క్యాంపస్‌లో విద్యార్థుల ర్యాలీ

**పోలీసుల మొహరింపుపై ఆగ్రహం**

హైదరాబాద్,మార్చి17(ప్రజాజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీలో అన్ని రకాల ఆందోళనలను నిషేధిస్తూ అధికారులు సర్క్యులర్ విడుదల చేసిన నేపథ్యంలో ఓయూలో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతోంది. క్యాంపస్ మొత్తం ఖాకీల అడ్డాగా మారిపోయింది. పరిపాలన భవనం గేటు వద్ద పదుల సంఖ్యలో పోలీసులు, మరోవైపు పదుల సంఖ్యలో ఓయూ సెక్యూరిటీ-సిబ్బందిని మోహరించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మెయిన్ లైబ్రరీ నుండి ఆర్ట్స్ కళాశాల వరకు

మిగతా 2లో..

## హైడ్రాపై కాంగ్రెస్ ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు

నోటీసులు ఇచ్చి లావాదేవీలు నడుపుతున్నారు

హైడ్రా తీరుపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,మార్చి17(ప్రజాజ్యోతి): హైడ్రా నోటీసులు ఇచ్చి లావాదేవీలు నడుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫోన్ లిఫ్ట్ చేయడు.. ఆయన దగ్గర నుండి ఎలాంటి

మిగతా 2లో..

# డీ లిమిటేషన్‌పై ఉమ్మడి పోరు

### కలసికట్టుగా ముందుకు సాగాలని నిర్ణయం

### అఖిలపక్ష భేటీలో ప్రభుత్వం వెల్లడి

### సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ దూరం

హైదరాబాద ,మార్చి17(ప్రజాజ్యోతి): డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా కేంద్రంపై పోరుకు దక్షిణాది రాష్ట్రాలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే తమిళనాడు కేంద్రంలోని మోడీ సర్కార్‌పై యుద్ధం ప్రకటించింది. డీలిమిటేషన్ విషయంలో తమిళనాడు బాటలోనే తెలంగాణ వెళ్తోంది. ఈ క్రమంలోనే నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని అన్ని పార్టీలను ఏకంగా చేసేందుకు కాంగ్రెస్ పావులు కదుపుతోంది. ఈ మేరకు కాంగ్రెస్ సోమవారం అఖిల పక్ష సమావేశం నిర్వహించింది.డిప్యూటీ- సీఎం భట్టి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్‌లో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, బీజేపీ దూరంగా ఉన్నాయి. ఈ రెండు పార్టీ తరుపున ఎవరూ సమావేశానికి హాజరు కాలేదు. సీపీఐ, సీపీఎం, ఎంఐఎం ప్రతినిధులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సంద్భరంగా డీలిమిటేషన్‌పై చర్చించారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణా భారత్ కు జరిగే అన్యాయం.. ఈ విషయంలో కేంద్రంపై ఏ విధంగా ఒత్తిడి తీసుకురావాలనే అంశాలపై ప్రధానంగా చర్చ చేసినట్లు తెలిసింది. ఈ సమావేశం అనంతరం జానారెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

మిగతా 2లో..

## తెలంగాణ ప్రతినిధుల లేఖలకు ఆమోదం

**వారానికి రెండు రోజులు బ్రేక్‌కు టీటీడీ అనుమతి**

తిరుమల,మార్చి17(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రజాప్రతినిధులకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి శుభవార్త వినిపించింది.. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల

మిగతా 2లో..



# సంపాదకీయం

## కొత్త సంవత్సరంలో ప్రజల కోసం పనిచేయాలి !

కొత్త సంవత్సరంలో అధికార విపక్షాలు పరస్పర విమర్శలు మాని ఇక ప్రజల కోసం పనిచేయాలి. ప్రజలు లక్ష్యంగా సమస్యలపై పోరాడాలి. నిర్మాణాత్మక పాత్ర పోషించాలి. లేకుంటే ప్రజల్లో ఇరు పక్షాల పట్ల ఏహ్యాభావం ఏర్పడగలదు. ఇకపోతే రాజకీయంగా 2024 సంవత్సరం కాంగ్రెస్‌కు కలిసి రాగా..ప్రధాని మోడీకి మత్రం హెచ్చరిక చేసింది. రెండు పర్యాయాలు అత్యధిక మెజార్టీతో గెలిచిన బిజెపి..మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం బాగా దెబ్బతిని మెజార్టీకి దూరంగా ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇదో హెచ్చరికగా గుర్తించాల్సిన మోడీ..అలా చేయడం లేదు. పాలనలో మార్పు కనిపించడం లేదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. ఇదే ఏడాది కాంగ్రెస్ పార్టీకి కొద్దో గొప్పో కలిసొచ్చిందనే చెప్పాలి. ఎందుకంటే.. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకొంది. దీంతో లోక్‌సభలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టారు. ఇక కేరళలోని వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంకగాంధీ భారీ మెజార్టీతో గెలుపొందారు. దాంతో ఆమె సైతంపార్లమెంట్ సభ్యురాలిగా తొలిసారిగా లోక్ సభలో అడుగు పెట్టారు. ఇది ఓ రకంగా సోనియా కుటుంబానికి కలిసి వచ్చిన అంశంగా చెప్పుకోవాలి. వారికి పార్టీలో ఇక తిరుగులేదన్న విధంగా పరిస్థితి మారింది. అన్నా చెల్లెళ్లు లోక్‌సభలో, తల్లి సోనియా రాజ్యసభలో ఉన్నారు. 2004 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సారథ్యంలో మోదీ పాలన పగ్గాలు చేపట్టిన నాటి నుంచి వరుసగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో.. అంటే 2019లో సైతం కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకోలేదు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీ ఆ హోదాను దక్కించుకోవడమే కాకుండా.. ప్రియాంక సైతం ఎంపీగా గెలుపొందారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ.. తమ కుటుంబానికి కంచుకోట అయిన ఉత్తరప్రదేశ్‌లోని అమేథితోపాటు కేరళలోని వయనాడ్ నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. అయితే అమేథి నుంచి బీజేపీ అభ్యర్థిగా స్మృతీ ఇరానీ బరిలో నిలిచారు. దీంతో ఈ నియోజకవర్గం ప్రజలు ఆమెకు పట్టం కట్టారు. వయనాడ్ నుంచి రాహుల్ గెలుపొందారు. ఇక 2024 ఎన్నికల పోలింగ్ మొత్తం 7 దశల్లో జరిగింది. దీంతో వయనాడ్ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ గాంధీ నామినేషన్ వేశారు. తొలి దశలోనే ఈ నియోజకవర్గం పోలింగ్ జరిగింది. అనంతరం రాయబరేలి నుంచి సైతం పోటీ చేయాలని ఆయనపై పార్టీ ఒత్తిడి తీసుకు వచ్చింది. దీంతో ఆయన ఆ స్థానం నుంచి బరిలో దిగారు. ఇక ఎన్నికల ఫలితాల్లో ఆయన రెండు స్థానాల నుంచి విజయకేతనం ఎగుర వేశారు. అయితే ఈ రెండు స్థానాల్లో ఒక స్థానాన్ని ఆయన వదులుకోవాల్సి వచ్చింది. దీంతో రాహుల్ గాంధీ వయనాడ్ స్థానాన్ని వదులు కోవాగా, ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దాంతో ఈ స్థానం నుంచి ప్రియాంక గాంధీని కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిపింది. ఈ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అలా ఆమె సైతం లోక్ సభలో అడుగు పెట్టారు. అదీకాక.. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాల్లో మాత్రమే పాల్గొనే ప్రియాంక గాంధీ ఇలా లోక్ సభలో అడుగు పెట్టేందుకు వయనాడ్ వేదికగా మారింది. లోక్ సభలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి మరో గొంతుక ప్రియాంక రూపంలో తోడు అయినట్లు అయింది. మొన్నటి శీతాకాల సమావేశాల్లో ఆమె గట్టిగానే నిలబడ్డారు. తన సత్తా చాటారు. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా పరాజయం పాలైన తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గురించి కాంగ్రెస్ తన ఆందోళనా స్వరాన్ని పెంచింది. ఎన్నికల సమగ్రతకు సంబంధించి చాలా అంశాలున్నాయి. వాటి పట్ల భారత ఎన్నికల సంఘం స్వచ్ఛంగా వుండాల్సిన అవసరముంది. ఇదే సమయంలో ఎన్నికల సంఘం తీరుపై సుప్రీంలో కేసు కూడా దాఖలు చేసింది. ఇ.వి.ఎం లను ఎలక్ట్రానిక్ ట్యాంపరింగ్ చేసే ముప్పు కొనసాగిందన్న వాదనతో కాంగ్రెస్ గొంతెత్తుతోంది. అది కూడా ఎంపిక చేసుకున్న అంశాలపైనే, అందులోనూ ఓడిపోయిన వాటిపైనే మాట్లాడుతోంది. ఇ.వి.ఎం లకు సంబంధించి అవకతవకల ముప్పు వుందని సూచించేలా పరోక్షంగా లేదా ముందుగానే ప్రోగ్రామింగ్ చేయడం ద్వారా ట్యాంపరింగ్ జరిగి వుంటుందన దానికి ఎలాంటి ఆధారాలు లేవని కాంగ్రెస్ నేతలే కొందరు బహిరంగంగా అభిప్రాయపడ్డారు. ఇద్దరు ప్రతిపక్ష నేతలు నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ కూడా ఈ ఆరోపణలతో తమకు సంబంధం లేదని అన్నారు. ఇ.వి.ఎం లలో చాలా కచ్చితంగా, తెలివిగా అవకతవకలకు పాల్పడ్డారని భావించేందుకు వీల్లేదు. ఎందుకంటే, కొన్ని రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించింది, మరికొన్ని రాష్ట్రాల్లో ఓడిపోయింది. కాబట్టి ఇక్కడ ఆ లాజిక్ పని చేయడం లేదు. ఇదంతా కాకపోయినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజారిటీని సాధించలేకపోయింది. పైగా, ఈ ఫలితాలన్నీ మరీ ముఖ్యంగా హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు సామాజిక, రాజకీయ సమీకరణలు ఎలా పనిచేసినవో సరిగానే వివరించాయి. మహారాష్ట్రలో ఇవిఎంల ట్యాంపరింగ్‌పై సుప్రియా కూడా విభేదించారు. ఇలా జరిగివుంటే అందరం ఓడిపోయేవారమన్న భావనను వ్యక్త పరిచారు. అంతెందుకు ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే బిజెపి కేంద్రంలో భారీ మెజార్టీతో గెలిచేవారు. రాయబరేలీ, అమేథీ, వయనాడ్‌లలో కూడా బిజెపి గెలిచివుండేది. కాబట్టి ఈ విషయాల జోలికి ఇక పోకపోవడమే మంచిది. ఇవిఎంల గురించి గతంలో ఎన్నికల సంఘం పలుమార్లు వివరణ ఇచ్చింది. కాంగ్రెస్ ఈ విషయంలో అతిగా మాట్లాడడం మానుకోవాలి. ఎందుకంటే ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే కాంగ్రెస్ ఈ స్థాయికి వచ్చేది కాదు. అలాగే మోడీ కూడా భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే వారు. ఇకపోతే మోడీ కూడా ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుని ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై దృష్టి పెట్టాలి. క్షుద్ర రాజకీయాలు మాని ప్రజా సంక్షేమంపై దృష్టి సారించకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. కాంగ్రెస్ కూడా ప్రజల సమస్యలు ఎజెండాగా నిర్మాణాత్మక విపక్ష పాత్రను పోషించాలి.

## తెలంగాణ ప్రతినిధుల లేఖలకు ఆమోదం



మొదటిపేజీ తరువాయి..

సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేయడం.. టీటీడీ కూడా సిఫార్సు లేఖలకు అనుమతిస్తామని చెప్పినా.. అది కార్యరూపం దాల్చకపోవడంతో.. టీటీడీ అధికారులపై విమర్శలు పెరిగాయి.. ఈ నేపథ్యంలో.. తెలంగాణ ప్రజాప్రతినిధులకు శుభవార్త చెప్పింది టీటీడీ.. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధులు సిఫార్సు లేఖలు స్వీకరించబోతోంది అయితే, తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై సోమవారం, మంగళవారాల్లో బ్రేక్ దర్శనాలు కల్పించనున్నారు. ఇక, బుధవారం ,గురువారం రోజుల్లో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను జారీ చేయనున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది.

## టెన్త్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

మెదక్,మార్చి17(ప్రజాజ్యోతి): పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తిచేసింది. 19 నుంచి ఏప్రిల్ 6 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా విద్యాశాధికారితెలిపారు. పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశాం. ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్నిఏర్పాట్లు పూర్తిచేశాం. విధి నిర్వహణలో ఎవరైనా అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. విద్యార్థులు కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలి. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఏ ఒక్కరు కేంద్రంలో ప్రాంగణంలో కానీ.. గోడ దూకడం కానీ చేయొద్దని ఆదేశాలు జారీచేశారు. పరీక్షల సమయంలో పరిసర ప్రాంతాల్లో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసేయాలని సూచించారు. కరోనా నేపథ్యంలో పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. మాస్కులు వేసుకున్నా పరీక్షలకు అనుమతించనున్నారు. ఇప్పటికే ప్రశ్నాపత్రాలు ఆయా మండలాల పోలీస్‌స్టేషన్లకు చేరుకున్నాయి. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ పరీక్షలు జరుగనున్నాయి.అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్, తాగునీటి వసతి కల్పించారు.

## తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు

మొదటిపేజీ తరువాయి..

ఆయన ప్రాణత్యాగాలను మనం స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ ఏపీలో కొనసాగుతోందన్నారు. తెలంగాణ వచ్చాక అనేక వర్సిటీలకు పేర్లు మార్చుకున్నామని చెప్పారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం ఎంతో అవసరమన్నారు. తెలంగాణ వచ్చాక ఆర్టీసీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేర్లు మార్చుకున్నామని చెప్పారు. కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు పేర్లు పెట్టుకున్నామని తెలిపారు. అదే ఒరవడిలో తెలుగు వర్సిటీ పేరును మారుస్తున్నామ న్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయం ఒక వ్యక్తి కోసమో.. ఒక కులం కోసమో కాదన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలంగాణకు గొప్ప సేవ చేశారని గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా సురవరం ప్రతాప్‌రెడ్డి పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పరిపాలనలో భాగంగా కొన్ని పాలనా పరమైన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుని వారి పేర్లు పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన తరువాత గత పదేళ్లుగా ఈ పక్రియ కొనసాగుతోందన్నారు. కొన్ని వర్గాలకు కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర పదవుల్లో ఉన్నవారు కూడా ఇలా చేయడం సమంజసం కాదన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నామని.. ఇది ఎన్టీఆర్ ను అగౌరవపరిచినట్టు కాదు అని తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీకి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టుకున్నామని చెప్పారు. వైఎస్ పేరుతో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామన్నారు. వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరును పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగానే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకున్నామని చెప్పారు. ఏపీలో ఆ పాత పేర్లతో కొనసాగుతున్న యూనివర్సిటీలకు తెలంగాణలో పేర్లు మార్చుకున్నామన్నారు. ఒకే పేరుతో రెండు యూనివర్సిటీలు ఉంటే పరిపాలనలో గందరగోళం ఉంటుందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలకు, సంస్థలకు తెలంగాణ పేర్లు పెట్టుకుంటున్నామని వెల్లడించారు. అంతే కానీ వ్యక్తులను అగౌరవపరిచేందుకు కాదని స్పష్టత ఇచ్చారు. విశాల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు బాధ్యతాయుత పదవుల్లో ఉన్నవారు కులాన్ని ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. కుల, మత ప్రాతిపదికన విభజించి రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకుంటే అది తప్పని అన్నారు. గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరుతో ఉన్న స్టేడియం పేరు తొలగించి ప్రధాని మోదీ పేరు పెట్టారన్నారు. తాము అలాంటి తప్పిదాలు చేయలేదని.. చేయమని స్పష్టం చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుందామన్నారు. చిత్తశుద్ధి ఉంటే కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రం నుంచి అనుమతులు తీసుకురావాలని అన్నారు. బల్కంపేట నేచర్ క్యూర్ హాస్పిటల్‌కు రోశయ్య పేరు పెట్టుకుందామన్నారు. రోశయ్య సేవలను కీర్తించుకునేలా అక్కడ వారి విగ్రహాన్ని ఆవిష్కరించుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 'తెలంగాణ సమాజానికి సురవరం ఎంతో సేవ చేశారు. గోల్కొండ పత్రికను సురవరం నడిపారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదు. దివంగత మాజీ సీఎం రోశయ్య, ఆర్యవైశ్య సమాజం పట్ల ప్రభుత్వానికి అపారమైన గౌరవం, నమ్మకం, విశ్వాసం ఉంది. కులం, మతం పేరుతో రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకోవడం సరికాదు. బల్కంపేట్‌లో నేచర్ క్యూర్ ఆస్పత్రికి రోశయ్య పేరు పెడతాం. ఆయన సుదీర్ఘ అనుభవం గల నేత. గవర్నర్‌గా, సీఎంగా ఎన్నో సేవలందించారు. నేచర్‌క్యూర్ ఆస్పత్రి సమీపంలో రోశయ్య విగ్రహం నెలకొల్పి అధికారికంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తాం' అని సీఎం ప్రకటించారు. పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ పేరు మార్పు బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు యూనివర్సిటీగా పేరు మార్చారు. విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ భౌగోళిక ప్రాంతంలో ఉన్నవి ఆంధ్రకు, తెలంగాణలో ఉన్నవి తెలంగాణకు కేటాయించడం జరిగిందని, అందులో భాగంగా పేర్లు మార్చుకోవడంం జరుగుతోందని చెప్పారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆంధ్రకు వెళ్లిందని, తెలంగాణ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకోవడం జరిగిందని అన్నారు. దీనికి అర్థం ఎన్టీఆర్ పై గౌరవం లేనట్లు కాదని గుర్తు చేశారు. అదే కోణంలో తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టుకోవడం సముచితం అని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తెలుగు యూనివర్సిటీకి ఆంధ్రాలో అదే పేరు కొనసాగుతోంది. కానీ తెలంగాణలో కొత్త నామకరణం చేయడం జరిగిందని అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి సేవలను గుర్తించుకోవాల్సిన అవసరం ఉందని, తెలంగాణకు అసలు భాషనే లేదు అన్న సందర్భంలో గోల్కొండ పత్రిక ప్రారంభించి కవులను ఏకథాటిపైకి తెచ్చి నడిపించారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సురవరం సేవ మరువలేనిదని అందుకే ఆయన పేరును తెలుగు యూనివర్సిటీకి పెట్టడం సముచితం అని అన్నారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ ఏపీలో కొనసాగుతోందన్నారు. తెలంగాణ వచ్చాక అనేక వర్సిటీలకు పేర్లు మార్చుకున్నామని చెప్పారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం ఎంతో అవసరమన్నారు. తెలంగాణ వచ్చాక ఆర్టీసీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేర్లు మార్చుకున్నామని చెప్పారు. కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు పేర్లు పెట్టుకున్నామని తెలిపారు. అదే ఒరవడిలో తెలుగు వర్సిటీ పేరును మారుస్తున్నామన్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయం ఒక వ్యక్తి కోసమో.. ఒక కులం కోసమో కాదన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలంగాణకు గొప్ప సేవ చేశారని గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా సురవరం ప్రతాప్‌రెడ్డి పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలు కలుషితమయ్యాయో నాయకుల ఆలోచనలు కలుషితమయ్యాయో తెలియడం లేదన్నారు. పొట్టి శ్రీరాములు చేసిన కృషిని ఎవరూ తక్కువగా చూడటంలేదని.. వారి ప్రాణత్యాగాన్ని గుర్తించి అందరూ స్మరించుకోవాలన్నారు. పరిపాలనలో భాగంగా కొన్ని పాలనా పరమైన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుని వారి పేర్లు పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన తరువాత గత పదేళ్లుగా ఈ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కొన్ని వర్గాలకు కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర పదవుల్లో ఉన్నవారు కూడా ఇలా చేయడం సమంజసం కాదన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నామని.. ఇది ఎన్టీఆర్ ను అగౌరవపరిచినట్టు కాదు అని తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీకి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టుకున్నామని చెప్పారు. వైఎస్ పేరుతో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామన్నారు. వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరును పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగానే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకున్నామని చెప్పారు. ఏపీలో ఆ పాత పేర్లతో కొనసాగుతున్న యూనివర్సిటీలకు తెలంగాణలో పేర్లు మార్చుకున్నామన్నారు. ఒకే పేరుతో రెండు యూనివర్సిటీలు ఉంటే పరిపాలనలో గందరగోళం ఉంటుందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలకు, సంస్థలకు తెలంగాణ పేర్లు పెట్టుకుంటున్నామని వెల్లడించారు. అంతే కానీ వ్యక్తులను అగౌరవపరిచేందుకు కాదని క్లారిటీ ఇచ్చారు. విశాల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు బాధ్యతాయుత పదవుల్లో ఉన్నవారు కులాన్ని ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. కుల, మత ప్రాతిపదికన విభజించి రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకుంటే అది తప్పని అన్నారు. గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరుతో ఉన్న స్టేడియం పేరు తొలగించి ప్రధాని మోదీ పేరు పెట్టారన్నారు. తాము అలాంటి తప్పిదాలు చేయలేదని.. చేయమని స్పష్టం చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుందామన్నారు. చిత్తశుద్ధి ఉంటే కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రం నుంచి అనుమతులు తీసుకురావాలని అన్నారు. బల్కంపేట నేచర్ క్యూర్ హాస్పిటల్‌కు రోశయ్య పేరు పెట్టుకుందామన్నారు. రోశయ్య సేవలను కీర్తించుకునేలా అక్కడ వారి విగ్రహాన్ని ఆవిష్కరించుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణలో పిచ్చిడి చేతిలో రాయిలా పాలన

మొదటిపేజీ తరువాయి..

తన పాలన అట్టర్ ఫ్లాప్ అని తానే చెప్పారన్నారు. 71 వేల కోట్లు రెవెన్యూ తీసుకురాలేమని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. 2014లో రేవంత్ లాంటి మూర్ఖుడు సీఎం అయి ఉంటే.. తెలంగాణ వెనక్కి పోతుందన్న సమైఖ్యాంధ్రనేతల మాటలు నిజం అయ్యేవన్నారు. 'కుటుంబాలు మాకు లేవా.. పిల్లలు మాకు లేరా? రేవంత్‌కే ఉన్నారా? నాకు అడ్డమైనవారితో లింకులు పెట్టిన నాడు.. మా కుటుంబాలు బాధ పడలేదా? ఢిల్లీలో రేవంత్ రెడ్డి దూకిన గోడలు, హైదరాబాద్‌లో దాటిన రేఖలు, వాణిలు బయట పెట్టాలా? పిచ్చి పనులకు చేస్తున్నారు కాబట్టే.. సీఎంను ప్రజలు తిడుతున్నారు.. దానికి ఎవరు ఏం చేస్తారు? నిండు సభలో బట్టలు విప్పి కొడతామని రేవంత్ బజారు భాష మాట్లాడారు' అంటూ ఫైర్ అయ్యారు. మెదటి ఏడాదిలో రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు కూడా రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. సంపద సష్టించే జ్ఞానం, తెలివి రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చితే.. తెలంగాణ పెరుగుతుందా అని ప్రశ్నించారు. కేంద్రంతో సఖ్యతగా ఉండి.. నిధులు సాధిస్తానని ఎంత తెచ్చారని నిలదీశారు. కేసీఆర్‌పై కోపంతో.. రైతులను గోస పెడుతున్నారని ఫైర్ అయ్యారు. గాసిప్స్ బంద్ చేసి.. రేవంత్ రెడ్డి గవర్నరెన్స్‌పై దృష్టి పెట్టాలని హితవుపలికారు. పదిహేనేళ్ళగా రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్‌లో పత్తాలు ఆడేవారితో గాసిప్స్ నడపటం అలవాటంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. సీఎం ఢిల్లీకి పంపే మూటల లెక్కలు చెప్తున్నారన్నారు. ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీ, కేసీ వేణుగోపాల్‌కు డబ్బులు పంపే పనిలో రేవంత్ బిజీ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై రాజాసింగ్ చేసిన కామెంట్స్‌ను ఎందుకు ఖండించటం లేదని ప్రశ్నించారు. రాజాసింగ్‌ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా అని అడిగారు. సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవస్థ అని.. అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే.. ఎలా శిక్షిస్తారు? రేవంత్ చెప్పాలన్నారు. సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవాడో కూడా తెలుసన్నారు. ఇప్పటకీ సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ.. ఉదయ 5 గంటలకు మైహోం బూజాకు రేవంత్ రెడ్డి వెళుతున్నారన్నారు. బీజేపీ నేతల బాగోతాలు కూడా తన దగ్గర ఉన్నాయన్నారు. పదేళ్ళ అధికారంలోకి ఉన్న తమకు ఎవరు ఎంటో అన్నీ తెలుసన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఆందోళన అవుతుంటే.. రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు.ఫార్ములా ఈరేసింగ్ కేసును రేవంత్ వదిలిపెట్టినా తాను వదిలిపెట్టేది లేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక.. ఈ రేసింగ్ ఏకపక్ష రద్దుపై విచారణ జరుపుతామన్నారు. ఒలంపిక్స్ నిర్వహణపై ఎంత ఖర్చు అవుతందో రేవంత్‌కు తెలుసా అని అన్నారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చిన సన్నాసికి ఒలంపిక్స్ కావాలా అంటూ మండిపడ్డారు. ఎంఐఎం విషయంలో తాము కూడా తప్పు చేశామన్నారు. ఎంఐఎంకు ఉన్న సంఖ్యా బలమెంత? అక్బరుద్దీన్‌కు ఇస్తోన్న సమయం ఎంత అని ప్రశ్నించారు. అక్బర్ స్పీచ్‌ను పది నిమిషాల్లో క్లోజ్ చేయాలన్నారు. మళ్ళీ అధికారంలోకి వచ్చి... ఈసారి తామేంటో ఎంఐఎంకు చూపిస్తామని హెచ్చరించారు. పదేళ్ళు అధికారంలో ఉండగా.. అక్బరుద్దీన్ తీరును గమనించినట్లు తెలిపారు. అలగటం.. ఏదొక పని చేపించుకోవటం ఆయన నైజమన్నారు. వాళ్ళ పని అయిపోయిందని కాంగ్రెస్ సీనియర్ నేతలే చెప్తున్నారన్నారు. ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ అని.. మంత్రులే చెప్తున్నారన్నారు. అందాల పోటీలు పెట్టి.. ఏం సాధించాలనుకుంటున్నారో రేవంత్ చెప్పాలన్నారు. రైతులకు ఇవ్వటానికి లేని డబ్బులు.. అందాల పోటీలకు ఎక్కడవి అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహిస్తే ఎలా తప్పు అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. అసెంబ్లీ ముట్టడికి యత్నించిన బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే ఓయూలో నిరసనలు, ధర్నాలను నిషేధించడాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ దగ్గర బీఆర్ఎస్ కార్యకర్తలు ధర్నాకు దిగారు. ఆ క్రమంలో తమ డిమాండ్లను ప్రభుత్వానికి వినిపించేందుకు కార్యకర్తలు అసెంబ్లీ వైపు దూసుకెళ్లారు. అయితే, ముందుగా అంచనా వేసిన పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. ఉస్మానియా యూనివర్శిటీలో నిరసనలు, ధర్నాలను నిషేధిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ జీవోను వ్యతిరేకిస్తూ అసెంబ్లీ ముట్టడికి బీఆర్ఎస్, విద్యార్థి సంఘాల కార్యకర్తలు యత్నించారు.

## ఎంపీలకు రాష్ట్రపతి అల్పాహారవిందు

మొదటిపేజీ తరువాయి..

భవన్‌లో ఎంపీలకు అల్పాహార విందు ఇచ్చారు. ఈ విందులో పాల్గొన్న ఎంపీలందర్నీ కలిసి.. వారి వారి పార్లమెంట్ నియోజకవర్గ విశేషాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ ఓం బిర్లాతోపాటు– కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా తదితరులు హాజరయ్యారు. అలాగే ఏపీ, కేరళ, కర్ణాటక, హర్యానాకు చెందిన ఎంపీలు ఈ అల్పాహార విందుకు విచ్చేశారు. ఈ అల్పాహార విందుకు ఆహ్వానించినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎంపీలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ఓయూ క్యాంపస్‌లో విద్యార్థుల ర్యాలీ

మొదటిపేజీ తరువాయి..

భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిరసన ప్రదర్శన నిర్వహించిన అనంతరం లా కళాశాల ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించేందుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో విద్యార్థులు ఓయూ వీసీ, ప్రభుత్వం, పోలీసులకు వ్యతిరేకంగా నినదించారు. పోలీసులు అడ్డుకోగా విద్యార్థులు ప్రతిఘటించారు. ఈ నేపథ్యంలో ఇరుపక్షాల మధ్య తీవ్ర తోపులాట చోటు–చేసుకుంది. అక్కడ ఉన్న విద్యార్థి నాయకులను అందర్నీ పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకొని అంబర్‌పేట,నల్లకుంట పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. యూనివర్సిటీలను నిర్వీర్యం చేసే కుట్ర రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది అని ఆరోపించారు. వర్సిటీలో విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేసే పని ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. ఉస్మానియా ఉద్యమ స్ఫూర్తి ముఖ్యమంత్రి కి ఏం తెలుసని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇకనైనా కక్షపూరిత రాజకీయ పాలన మానుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఓయూ విద్యార్థులను వాడుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. ఉస్మానియా విద్యార్థులతో బస్సు యాత్ర చేయించింది అప్పుడే మర్చిపోయారా అని దుయ్యబట్టారు. తమ హక్కుల కోసం పోరాడే విద్యార్థులను అణగదొక్కేందుకు ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టు–కొని నిర్బంధం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి–కై–నా అధికారులు జారీ చేసిన సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల రాజ్యాంగ హక్కులను అణిచివేసేందుకు నియంతృత్వ మార్గాలను ఎంచుకున్న ఓయూ వైస్ ఛాన్సలర్ చర్యలను తీవ్రంగా ఖండించారు. వైస్ ఛాన్సలర్ ఎం.కుమార్ తీరు నియంతృత్వ పోకడలతో ఉన్నదని మండిపడ్డారు. యూనివర్సిటీ–లలో ప్రజాస్వామ్య చర్చలు, పరిశోధనలు సహజమైన అంశమని గుర్తు చేశారు.దేశంలో, రాష్ట్రంలో సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ అంశాల్లో అన్యాయం జరిగితే ఓయూ విద్యార్థులు స్పందిస్తారని చెప్పారు. తెలంగాణ ఉద్యమం మొదలు అనేక ప్రజాస్వామ్య ఉద్యమాలకు ఓయూ వేదికగా ఉన్నదని గుర్తు చేశారు. విద్యార్థులు తమ సమస్యల పరిష్కారానికి, రాజ్యాంగం కల్పించిన హక్కులు అమలుకు ఉద్యమాలు నిర్వహిస్తారనే కనీస అవగాహన లేకుండా సర్క్యులర్ జారీ చేయడం అధికారుల అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఓయూ అభివృద్ధికి, ఓయుకు నిధులు కోసం ఓయూ విద్యార్థి సంఘాలు, ప్రొఫెసర్లు ఉద్యమించడం సాధారణమేనని చెప్పారు. కానీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మాత్రం విద్యార్థుల సంక్షేమం గాలికొదిలి, యూనివర్సిటీ– అస్తిత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులపై చెత్త నిర్ణయాలు రుద్దాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. వర్సిటీ–లో అకడమిక్ వాతావరణ కాపాడటం అంటే విద్యార్థులకు అవసరమైన టీ–చర్ పోస్టుల భర్తీ గురించి మాట్లాడటమని అభిప్రాయపడ్డారు. కానీ అధికారులకు విద్యాసదుపాయాలు, వసతులు మెరుగు పరచడం అనే కనీస అవగాహన లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు నెలల వీసీ పాలనలో ఆయన విద్యార్థులతో, విద్యార్థి సంఘాల నాయకులతో ఒక్క సమస్య మీద కూడా చర్చించలేదని గుర్తు చేశారు. దివ్యాంగ విద్యార్థులు తమ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తే, వారిని అమానుషంగా అరెస్టు చేయించి, కేసులు నమోదు చేశారని వాపోయారు. ఓయూ వైస్ ఛాన్స్లర్ అంటే విద్యార్థులు, ప్రొఫెసర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ కు అందుబాటులో ఉండాలి అనే సోయి మరిచి, తానొక కార్పొరేట్ కంపెనీ సీఈవోగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.

## డీ లిటిటేషన్‌పై ఉమ్మడి పోరు

మొదటిపేజీ తరువాయి..

డీలిమిటెషన్‌పై ఉన్న ఆందోళనను అన్ని పార్టీలతో చర్చించి అభిప్రాయాలు తెలుసుకున్నామని అన్నారు. అన్ని పార్టీల అభిప్రాయాలు తెలుసుకోమని ప్రభుత్వం తనకు చెప్పిందన్నారు. డీలిమిటేషన్‌పై ఐక్యంగా పోరాడాలని ప్రాథమికంగా నిర్ణయించామని తెలిపారు. ఇది డీలిమిటేషన్ విషయంలో కేంద్రానికి వ్యతిరేకంగా చేస్తోన్న పోరాటంలో తొలి అడుగు అని పేర్కొన్నారు. భవిష్యత్‌లోనూ ఇలాంటి సమావేశాలు మరిన్ని జరుగు తాయన్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్ నేతృత్వంలో చెన్నైలో జరగనున్న దక్షిణాది రాష్ట్రాల అఖిలపక్ష సమావేశానికి తెలంగాణ డెలిగేషన్ వెళు తుందని.. ఈ బృందంలో అన్ని పార్టీల నుండి ఒక్కొకరు హాజరవుతారని తెలిపారు. ఇక.. ఈ సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ డుమ్మా కొట్టడంపైన ఆయన స్పందించారు. అఖిల పక్ష సమావేశానికి పార్టీల గైర్హాజరు తాత్కాలికమేనని.. భవిష్యత్తులో అన్ని పార్టీలు కలిసి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ విషయంలో అందరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో చివరకు అందరం ఒక్క దగ్గర కలుస్తామని పేర్కొన్నారు. అయితేకాంగ్రెస్ పార్టీకి డిలిమిటేషన్ పై చిత్తశుద్ధి లేదని మీడియాతో జరిగిన చిట్ చాట్ లో బీఆర్ఎస్ నేతలు మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ మాట్లాడుతూ.. అన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ వైఖరి ఎంటో చెప్పలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి కేంద్రంలో



అధికారం లేదు.. అధికారంలో ఉన్న బీజేపీకి మేము డీ లిమిటేషన్ పై చెప్పాల్సింది గట్టిగా చెప్తాం.. ఇవాళ్టి అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టారో స్పష్టత లేదని వారు పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న వివక్ష, అన్యాయంపై మేము ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్నామని హరీష్ రావు, కేటీఆర్ తెలిపారు. ఇక, దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కంటే ముందే మేము గొంతు ఎత్తామని కేటీ–ఆర్, హరీష్ రావు చెప్పుకొచ్చారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన పాలసీపై కేంద్రానికి మేము చెప్తామని తెలిపారు. అలాగే, ఈ నెల 22వ తేదీన తమిళనాడులో జరిగే దక్షిణాది రాష్ట్రాల జేఏసీ సమావేశంకు మా ప్రతినిధుల బృందం హాజరవుతుందని వెల్లడించారు.

## హైడ్రాపై కాంగ్రెస్ ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి..

రెస్పాన్స్ ఉండదని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేకే స్పందించకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు. మ్యాన్ హట్టన్ ప్రాజెక్టుపై మరోసారి సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేస్తా అని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. ఖాజాగూడలోని కొత్తకుంటలో వంశీరాం బిల్డర్లు నిర్మాణాల విషయంలో ఇటీవల హైడ్రా తీరుపై ఎమ్మెల్యే అనిరుధ్ విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా హైడ్రాపై మరోసారి ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.



దేవాదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానము మరియు
శ్రీ మాల్ మైసమ్మ అమ్మవారి దేవాలయం
ఎల్.బి.నగర్., సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా

నెం.23/ఎస్‌పిఎఎస్‌డి/2025 తేది:17-03-2025

బహిరంగ వేలం ప్రకటన

ఇందుమూలంగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా తేది 02-04-2025 బుధవారం రోజున ఉ. 10.00 గంటలకు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానము మరియు శ్రీ మాల్ మైసమ్మ అమ్మవారి దేవస్థానము, ఎల్.బి.నగర్, సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా ఆలయ ప్రాంగణంలో దేవాదాయ-ధర్మాదాయ శాఖ అధికార్ల పర్యవేక్షణలో హాజరు అయిన వారి సమక్షంలో దేవస్థానమునకు చెందిన ఈ క్రింది (5) షాపులు (3) సంగల కాలపరిమితికి గాను అద్దెకు ఇచ్చుటకు సీల్డ్ టెండర్-కమ్-బహిరంగ వేలం ప్రక్రియ నిర్వహించబడును. కావున ఆసక్తి గల వారు సదరు సమయమునకు హాజరై టెండర్-కమ్-బహిరంగ వేలము ప్రక్రియలో పాల్గొనగలరని కోరుచున్నాము.

| షాపు నెం. | షాపు కొలతలు | డిపాజిటు |
|---|---|---|
| షాపు నెం. 14బిఎఫ్ | 24'-0" x 12'-0" | రూ.1,00,000/- |
| షాపు నెం. 14ఎఫ్ఎఫ్ | 24'-0" x 12'-0" | రూ.1,00,000/- |
| షాపు నెం. 62 | 19'-0" x 10'-0" | రూ.1,00,000/- |
| షాపు నెం. 89 | 17'-0" x 10'-0" | రూ.1,00,000/- |
| షాపు నెం. 90 | 17'-0" x 10'-0" | రూ.1,00,000/- |

సీల్డ్ టెండర్-కమ్-బహిరంగ వేలములో పాల్గొను వారు నిర్ణీత డిపాజిటును డిమాండ్ డ్రాఫ్ట్/నగదు రూపములో దేవస్థాన కార్యాలయములో చెల్లించవలెను. ఇతర పూర్తి వివరములకు దేవస్థాన కార్యాలయములో సంప్రదించగలరు. సంప్రదించవలసిన నెం. 9550948989, 7095754327.

ఫౌండర్ ట్రస్టీ / ఛైర్మన్ సం/- కార్యనిర్వహణాధికారి

DIPR R.O.No.11551-PP/CL/ADVT/1/2024-25, Date:17.03.2025

ది ఆదిలాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి. ఆదిలాబాద్
సినిమా రోడ్డు, ఆదిలాబాద్-504001 (టి.జి),
ఫోన్: 08732-232339, 232223, ఫ్యాక్స్: 08732-232941,
ఇ-మెయిల్ ఐడి: ceo_adb@adbdccb.org
ఇ-మెయిల్: adccadilabad@yahoo.com

బంగారు ఆభరణముల వేలము ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా డిసిసి బ్యాంకు లి॥ సారంగపూర్ శాఖలో ఈ దిగువ తెలుపబడిన వ్యక్తి బంగారు నగలు తాకట్టు పెట్టి అప్పు తీసుకొనియున్నారు. అట్టి అప్పును చెల్లించమని వీరికి మూడు నోటీసులు ఇచ్చినప్పటికీ సకాలంలో అప్పు తిరిగి చెల్లించనందున వారి ఆభరణములను తేది: 25.03.2025 నాడు క్రింద తెలిపిన బ్రాంచిలో ఉ॥ 11.00 గం॥ల నుండి వేలము వేయబడును.

వేలము నియమ నిబంధనలు:
1. వేలములో పాల్గొనదలచిన వారు రూ. 5,000/- సెక్యూరిటీ డిపాజిట్ చేయవలెను.
2. వేలం దారులు మొత్తము డబ్బును వెంటనే చెల్లించి ఆభరణములు తీసుకొనవలెను.
3. ఆభరణములను వేలము సమయములో మాత్రమే తనిఖీ చేసుకొనవలయును.
4. ఆభరణములకు సరి అయిన విలువ రానిచో లేదా ఏ కారణముతో అయినా వేలము రద్దు చేయుటకు బ్యాంకుకు అధికారము కలదు.
5. వేలము తేది మరియు వడ్డీ లెక్కించబడును.
6. వేలము వేయు క్రింది జాబితాలో గల ఆభరణము సంబంధిత ఋణ గ్రహీత వేలము సమయము వరకు బకాయిపడిన అప్పు మొత్తము చెల్లించినట్లయితే వేలము వేయుట నిలిపివేయుట జరుగుతుంది.

మిగతా విషయములకు సంబంధిత బ్రాంచి మేనేజరు గారిని సంప్రదించగలరు.

| క్రమ సంఖ్య | బ్రాంచి పేరు | ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు | స్థూల బరువు గ్రాములలో | వేలము వేయు స్థలము |
|---|---|---|---|---|---|
| 1 | సారంగపూర్ | 191750400011117 | మట్ల బాలనాగయ్య | 20.30 | బ్రాంచి సారంగపూర్ |

తేది: 17.03.2025 సం/- ముఖ్య కార్యనిర్వహణాధికారి

# అంగన్వాడీ సమస్యల పరిష్కారం దిశగానే ఎర్రజెండా పోరాటం

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఖలందర్ అలీ ఖాన్.



**ప్రజాజ్యోతి మర్చి 17(చెన్నూర్) :** పల్లె, పట్టణ ప్రాంతాల్లో అంగన్వాడీల వ్యవస్థ కీలకమైనదిగా ఉన్నప్పటికీ, అంగన్వాడీల సమస్యలపై అధికారుల కనీస స్పందన కరువైందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఖలందర్ అలీ ఖాన్ చెన్నూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమావేశంలో అన్నారు. అంగన్వాడీలకు అండగా ఎర్రజెండా ఉన్నంతకాలం వారి పట్ల అన్యాయాలకు పాల్పడుతూ, వారి హక్కులను కాలరాసే ప్రయత్నం అధికారులు చేస్తే తాము ఉపేక్షించేది లేదని ఆయన పేర్కొన్నారు. కల్మషం లేకుండా పల్లె ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీల పట్ల అధికారులు వివక్ష చూపెడుతున్నట్లు పలువురు అంగన్వాడీలు వారి ఆవేదనను వ్యక్తపరిచారని, కనీస వసతులు కల్పించనప్పటికీ సమస్యలతో సావాసం చేస్తూనే విధులు నిర్వహిస్తున్న వారిపై అధికారులు ఇలా వ్యవహరించడం, వారిని ఒత్తిళ్లకు గురి చేయడం వంటివి మానుకోవాలని, వారి సమస్యల పరిస్కార దిశగా అధికారులు ఇకనైనా దృష్టి సారించాలని, ఇటీవలే వచ్చిన జీవో ప్రకారం చేపట్టిన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ బదిలీలు మరియు పదోన్నతులను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణగానే అర్హులైన ప్రతీ ఒక్కరికీ వర్తింపజేయాలని లేని పక్షంలో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి అధికారులతో పాటు కమీషనరేట్ వరకు వెళ్ళి జిల్లాలోని అంగన్వాడీల పట్ల అధికారులు వ్యవహరిస్తున్న తీరును, వారి సమస్యలపై సంబంధిత అధికారుల నిర్లక్ష్యాలను ఎండగడతామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా స్పందిస్తూ జిల్లాలోని అంగన్వాడీల సమస్యల పరిష్కరానికి, పారదర్శకంగా వారి బదిలీలను పదోన్నతులను చేపట్టాలని ఖలందర్ అలీ ఖాన్ సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు మిట్టపల్లి పాల్, మండల కార్యదర్శి నెన్నెల సమ్మయ్య, టౌన్ కార్యదర్శి సుంకరి చందు, జిల్లా నాయకులు బడికెల మధునయ్య, సూత్రం నారాయణ, రాలబండి వెంకటేష్, చాడం మహేందర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి తోకల సరస్వతి, అధ్యక్షురాలు భూపతి రమాదేవి, జిల్లా నాయకులు పీ సురేఖ, అరుణ, రాజమణి, బొల్లం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూర్ పట్టణ సీఐ రవీందర్ బదిలీ

• కొత్తగా బాధ్యతలు చేపట్టిన దేవేందర్ రావు



**ప్రజాజ్యోతి మర్చి 17(చెన్నూర్) :** ఇటీవలే మల్టీ జోన్ 1 పరిధి బదిలీల్లో భాగంగా హైదరాబాద్ ఇంటిలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న పోలినేని దేవేందర్ రావు బదిలీలో వచ్చి సోమవారం రోజున చెన్నూరు సీఐగా భాద్యతలు స్వీకరించారు. ఆయనకు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, స్థానికులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవలే సీఐగా విధులు నిర్వహించిన రవీందర్ బదిలీ వెనుక రాజకీయ ఒత్తిళ్లు, గత కొద్దిరోజులుగా పట్టణంలో జరిగిన కొన్ని కీలక సంఘటనలు, కొన్ని కేసులల్లో ఆయన వ్యవహరించిన తీరు, కొన్ని వర్గాలకు మాత్రమే అనుకూలంగా ఉంటున్న కారణంగానే ఈ బదిలీ జరిగిందని స్థానికులు గుసగుసలు ఆడుకుంటున్నారు. నేడు బాధ్యతలు చేపట్టిన దేవేందర్ రావు ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేసిన అనుభవంతో పాటు చెన్నూర్‌లో శాంతి, భద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణ, అక్రమ దందాలు, గంజాయి వంటి మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపుతామని సీఐ దేవేందర్ పేర్కొనగా, ఆయన రాక చెన్నూర్ ప్రజానీకంలో ఎలాంటి ప్రభావం చూపిస్తుందో చూడాలంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఫిర్యాదుదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ఇక నుంచి ప్రతీ సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు
- ప్రతి సోమవారం ఉదయం 10 నుండి సాయంత్రం వరకు
- ఫిర్యాదులపై వెంటనే సంబంధి త ఎస్ఐలకు ఫోన్ ద్వారా సూచన
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపి ఎస్



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 17, (ప్రజా జ్యోతి) :** ఇక నుంచి ప్రజలు సమస్యలపై జిల్లా ఎస్పీ ని ప్రతి సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో సంప్రదించవచ్చు అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ తెలిపారు. ప్రతి సోమవారం ప్రత్యేకంగా ప్రజలకై ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు పోలీసు ముఖ్య కార్యాలయంలో అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలపై తక్షణ మే స్పందిస్తూ సంబంధిత అధి కారులను సమస్య పరిష్కారాలపై వెంటనే స్పందించి పరి ష్కరించాలని ఆదేశాలు ఇవ్వ డం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్ లలో ప్రజల కొరకై ప్రత్యేకంగా రిసెప్షన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు సమస్య పరిష్కారం కానప్పు డు జిల్లా ఎస్పీని సంప్రదించ వ చ్చని తెలిపారు. ప్రజలనుంచి సోమవారం 8 ఫిర్యాదులు అందగా వాటిలో కొన్ని కుటుంబ సమస్యలు, కేసుల పరిష్కరిం చే సమస్యలు, కుటుంబ వ్యవ హారాలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయి. ఫిర్యాదులు అందిన వెంటనే ఫిర్యాదు దారుల సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా సూచనల నుంచి పరి ష్కరించాలని జిల్లా ఎస్పీ తెలి పారు. అధికారుల దృష్టికి వ చ్చినప్పుడు సమస్యల పరి ష్కారం సత్వరమే సాధ్యమవు తుందని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిసి దుర్గం శ్రీ నివాస్, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు లేకుండానే సామాజిక తనిఖీలు...

జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదికలు 14వ విడత తనిఖీ" ప్రజలు లేకుండానే సామాజిక తనిఖీ



**నార్నూర్ మార్చ్ 17(ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలో "మహాత్మా గాంధీ "గ్రామీణ "జాతీయ ఉపాధి హామీ పథకం" సామాజిక తనిఖీ ప్రజావేదికను 14వ విడత నార్నూర్ మండల పరిషత్ ఆవరణలో నిర్వహించారు. సామాజిక తనిఖీలో భాగంగా మండలంలో ఈ సంవత్సరం 23 గ్రామపంచాయతీలలో నిర్వహించినటువంటి పనులకు సంబంధించిన సామాజిక తనిఖీ నివేదికను ఆయా గ్రామాలకు చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ సెక్రటరీలు ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామాలలో నిర్వహించినటువంటి యొక్క పనులకు సంబంధించినటువంటి సామాజిక నివేదికను చదివి వినిపించారు. జిల్లా డిఆర్‌డిఓ రవీందర్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని కొనసాగించారు. కార్యక్రమానికి ఏ గ్రామపంచాయతీ నుండి కూడా ఒక్క కూలీ గాని ఒక్క సభ్యులు గానీ రాకుండానే కేవలం అధికారులు మాత్రమే సామాజిక తనిఖీ నిర్వహించారు. కార్యక్రమాన్ని సామాజిక తనిఖీలో భాగంగా గత కొన్ని సంవత్సరాలుగా మామూలుగానే సామాజిక తనిఖీలు కొనసాగుతున్నప్పటికీ ఎక్కడ జరిగిన పనులకు సంబంధించి ఇంతవరకు కూడా ఏ ఒక్క రికవరీ జరగనందున ప్రజలు దీనిపై విసిగి చెంది వారు రాలేదు సామాజిక తనిఖీలు తప్పులు ఎత్తిచూపితే ఫీల్డ్ అసిస్టెంట్లు పని రోజులు తగ్గిస్తారని భయంతో ఏ ఒక్కరు కూడా సామాజికత్వం దిగి రాలేదు అని అక్కడ ప్రజలు అంటున్నారు. ప్రజా వేదికలో అడిషనల్ ఎపిడి కుటుంబ రావ్, ఏపిడి కృష్ణ రావ్,ఎంపీడీఓ జవహర్ లాల్, ఎంపీఓ సాయి ప్రసాద్,ఏపీఓ జాదవ్ సురేష్, ఇసి సురేందర్ ఈఏలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పట్టింపు కరువాయే

జిల్లా కేంద్రంలో నేటికి కూడా పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయని దుస్థితి



**కొమరం భీం జిల్లా ప్రతినిధి మార్చ్ 17 ప్రజా జ్యోతి :** కొమరం భీం జిల్లా కేంద్రంలో గల ప్రజా సమస్యలపై ప్రజా ఫిర్యాదు విభాగంలో జిల్లా కలెక్టర్‌కి టీఏజీఎస్ మరియు డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నేటికి కూడా ప్రజా టాయిలెట్స్ నిర్మించలేని పరిస్థితి దాపురించిన దౌర్భాగ్య స్థితిలో జిల్లా కేంద్రం ఉందనడంలో సందేహం లేదు ఇక్కడి పాలకులకు ప్రజా సమస్యలపై పట్టింపు ఏ మాత్రం ఉందో ఇట్టే అర్థమవుతుంది 70 సంవత్సరాల ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తే మరి నేటి ప్రభుత్వం చుట్టం చూపుకు కూడా చూడని వైనం అసలు ఆసిఫాబాద్ ప్రాంతంలో ప్రభుత్వ పరిపాలన నడుస్తుందా అన్న అనుమానాలు లేకపోలే అధికారం అందరికీ కాకుండా కొందరికే అధికారం అన్న విధంగా మారిన వైనంగా మారిందన్నారు ప్రజలు ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారులకు ప్రజా ఫిర్యాదుల్లో చెప్పి పరిష్కరించుకునే అవకాశం కల్పిస్తూ అధికారులు అమ్ముడుపోకుండా నీతిగా నిజాయితీగా తమ విధులను నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోని పట్టణంలో ప్రభుత్వ టాయిలెట్ నిర్మించి ప్రజలకు సేవలందించాల్సిన అవసరం ఉంది కార్యక్రమంలో టిఏజిఎస్ జిల్లా అధ్యక్షులు కుర్సెంగా మాల శ్రీ మరియు భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసేలా కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# యాసంగికి జల గండం .. రోజురోజుకూ తగ్గుతున్న భూగర్భ జలాలు..

- ఎండుతున్న వరి పంటను చూసి దిగులు చెందుతున్న రైతన్న
- నాలుగు తడులు అందితే పంట చేతికొస్తుందని ఆవేదన





**భీమదేవరపల్లి మార్చ్ 17 ప్రజా జ్యోతి :** యాసంగికి జల గండం.. రోజురోజుకూ తగ్గుతున్న భూగర్భ జలాలు.. ఎండుతున్న వరి పంటను చూసి దిగులు చెందుతున్న రైతన్న నాలుగు తడులు అందితే పంట చేతికొస్తుందని ఆవేదన పంట చేతికొచ్చేది అనుమానమే. ఎండలు రోజురోజుకూ ముదురుతున్నయ్.. అంతే రూవడిగా భూగర్భ జలాలు అడుగంటుతున్నయ్.. నాలుగు తడులైతే పంట చేతికొస్తదని రైతన్న విలవిల్లాడుతున్నాడు. అప్పులు చేసి బోర్లు వేసినా నీటి ధార జాడ లేక గుండెలు బాదుకుంటున్నడు. వరి పొలాలు ఎండుతున్నాయి. నెల కిందటే బోర్లల్లో నీళ్లు తగ్గాయి. సగం పంటనైనా దక్కించుకుందామని బోర్లు వేయించినా నీళ్లు రాక.. రైతన్నకు కంటనీరే మిగులుతున్నది.

**తడి కోసం తండ్లాట.....** యాసంగి సీజన్ లో వందల ఎకరాల్లో వరి వేశారు. ఇందులో అనేక ఎకరాల్లో బోర్ల కిందనే సాగవుతోంది. బోర్లు ఎక్కువ. ఫిబ్రవరిలో సగటు నీటి మట్టం, మార్చిలో సగటు నీటి ఉంది. నెల రోజుల వ్యవధిలోనే నీటి మట్టాలు తగ్గాయి. రెండు మూడు బోర్లు వేయించినా ఫలితం లేదు. రైతులు సాధారణంగా 250 నుంచి 500 ఫీట్ల లోతు వరకు కొన్నిచోట్ల 600 ఫీట్ల వరకు బోర్లను వేసేవారు. 500 ఫీట్ల లోతు వరకు ఉన్న బోర్లలో కూడా కొన్ని ఏరియాల్లో నీటిమట్టాలు తగ్గుతుండటంతో ఇంకా అధిక లోతులో కొత్తగా బోర్లను వేస్తూ పంటలను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కొందరు రైతులు 2, 3 బోర్లు వేయించినా కూడా ఫలితం లేదు..పొట్ట దశలోని వరిని కాపాడుకునేందుకే మండలంలోని ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన బొక్కల గోపాల్ రెడ్డి అనే రైతు తాను సాగు చేసిన వరి పంట కోత దశకు చేరుకున్న తరుణంలో పంటకి అవసరమైన నీరు లేకపోవడంతో చూస్తూ ఊరుకోలేక, వాటర్ ట్యాంకర్ సహాయంతో వరి పంటకు నీరందిస్తూ పంటను కాపాడెందుకు ప్రయత్నం చేస్తున్నాడు. ఇటీవల ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోవడంతో మండల వ్యాప్తంగా భూగర్భ జలాలు తగ్గిపోవడంతో బావుల్లో నీరు అడుగంటి పోయింది. తీరా చేతికొచ్చిన పంట చేతికి వస్తుందో లేదోనని రైతులు ఆవేదన చెందుతున్నారు.

# ఆశ కార్యకర్తల హామీలను నెరవేర్చాలి



**భీమదేవరపల్లి మార్చి 17 ప్రజా జ్యోతి :** ఆశా కార్య కర్తలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.రాష్ట్రవ్యాప్తంగా 2023 లో ఆశా కార్యకర్తలు 15 రోజుల నిరవధిక సమ్మె అనంతరం అప్పటి హెల్త్ డైరెక్టర్ ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000/-లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని ప్రమోషన్, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ, భీమదేవరపల్లి మండల ఆశా కార్యకర్తలు తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2024 లో ఆరోగ్య శాఖ కమీషనర్ కార్యాలయం ముందు ఆశాల ధర్నా, చర్చల సందర్భంగా కమీషనర్ స్పందిస్తూ రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. సమస్యలు పరిష్కారం చేయాలని, అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు ఈ సంవత్సర కాలంలో మంత్రులకు, ఎంఎల్ఎలకు. ఉన్నతాధికారులకు ఆశాలు అనేక విజ్ఞప్తులు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం

• ప్రజావాణిలో 82 దరఖాస్తులు • జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 17,( ప్రజా జ్యోతి) :** ప్రజావాణి లో వచ్చే దరఖాస్తు లను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే వి ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి అధికారు లకు సూచించారు. సోమవా రం కలెక్టరేట్ సమావేశ మంది రంలో ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వి విధ ప్రాంతాల నుండి వచ్చిన దర ఖాస్తుదారుల నుండి 82 దర ఖాస్తులను స్వీకరించడం జరిగిందనీ, వాటిలో విద్యా, వై ద్యం, మిషన్ భగీరథ నీటి స మస్యలు, ఆసరా పెన్షన్లు, ఇరి గేషన్ , భూ సర్వే, గ్రామ పంచా యతి , ఇతర శాఖలకు సంబం ధించిన సమస్యల పై దరఖా స్తులు వచ్చాయని, ప్రజావాణి ద్వారా వచ్చిన అర్జీలను పెం డింగ్ ఉంచకుండా ఎప్పటి క ప్పుడు పరిష్కరించాలని అధి కారులను ఆదేశించారు. ఈ ప్ర జావాణిలో జిల్లా అదనపు క లెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలె క్టర్ అభిగ్యాన్, రెవెన్యూ డివిజ నల్ అధికారి వినోద్ కుమార్, జిల్లా అధికారులు, రెవెన్యూ సి బ్బంది, తదితరులు పాల్గొన్నా రు.

# ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రోగ్రాం అమలు చేసేందుకు 8 పాఠశాలలు

• ఇప్పర్ వాడ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో ప్రారంభం • జిల్లా కలెక్టర్ రాజర్షి షా







**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 17, (ప్రజా జ్యోతి) :** ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రోగ్రామ్‌ను జిల్లాలో అమలు చేసేందుకు మొదటగా 8 పాఠశా లలను ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. (ఎఫ్ ఎల్ ఎన్)ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రోగ్రాంను సోమ వారం జైనథ్ మండలం పిప్పర్ వాడ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూజిల్లాలో 8 స్కూల్స్‌ను ఎంపిక చేయడం జరిగిందని, దేవాపూర్ 2 ఉర్దూ, తెలుగు మీడియం ప్రైమరి స్కూల్, తాటిగూడ, కోడద్, బాలాపూర్, రణదీవ్ నగర్, పిప్పర్ వాడ, అడలలో ఈ కార్య క్రమం ప్రారంభించడం జరిగిందనీ అన్నారు. ప్రైమరీ స్కూల్, హై స్కూల్‌లలోకం ప్యూటర్ సిస్టమ్స్ ల్యాబ్ తప్పని సరిగా ఉండాలని, మైక్ హె డ్సెట్ ఇవ్వడం జరిగిందని, నలుగురు ఉపాధ్యాయులు హై దరాబాద్ లో శిక్షణా తీసుకున్న వారు ఉపాధ్యాయులకు అవ గాహన కల్పిస్తున్నారని, విద్యాశాఖ, ఏషియా ఫౌండేషన్ వారి కోఆర్డినేషన్‌తో ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టడం జరి గిందనీ, మూడవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు ఎవరైతే పిల్లలు వెనుకబడి ఉంటారో వారిని గుర్తించి వెనుకబడిన వారిని ఏబిసి కేటగిరీలుగా విభజించి బి,సి కేటగిరి వారిని వారిలో పది మందిని పిల్లలను తీసుకొని వీరికి మాత్రమే ఏ వన్ ద్వారా బోధన చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పాఠశాలలో 16 మంది విద్యా ర్థులను గుర్తించడం జరిగిందనీ అన్నారు. ప్రతిరోజు పిల్లలకి20 నిమిషాల సెషన్ ఉంటుందని, వారానికి నాలుగు సెషన్ లలో పిల్లలకి మౌస్, లాగిన్ ఎలా చేయడం టీచర్స్ దగ్గరుండి నే ర్పించాలని, 3 నుండి 5 వ తర గతి లో నేర్చుకుంటే పదవ తర గతిలో మంచి రిజల్ట్ వస్తుం దని, పెప్పర్ వాడ స్కూల్ కూడా టాప్‌లో ఉండాలని కోరారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిప్పర వాడలో ఆరోగ్య పాఠశాల కార్యక్ర మంలో భాగంగా నిర్వహిస్తు న్న హెల్త్ కార్నర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు న్యూట్రిషన్ డేలో భాగంగా వివిధ రకాల కూరగా యలు,పండ్లు, పాలు, గుడ్లు లలో లభించే. పోషకాలు, విట మిన్ లను వివరించిన తీరును ఆసక్తిగా గమనించి ప్రధానోపా ధ్యాయులు శశికళను, ఉపా ధ్యాయులు అనితను విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్ర మంలో ద్యా శాఖ అధి కారి ప్రణీత, తదితరులు ఉ న్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని, అదనపు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 17, (ప్రజా జ్యోతి) :** అదిలాబాద్ జిల్లాకు నూతనం గా విచ్చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ సోమవారం స్థానిక కోర్టు ప్రాంగణం లోజిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాక ర్ రావుని, అదనపు డిస్ట్రిక్ట్ సె క్షన్స్ జడ్జి డాక్టర్ పి శివ రాంప్ర సాద్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్క అందజేసి శుభాకాం క్షలు తెలి పారు. ఈ సందర్భంగా ఇరువురు అధికారులు చర్చిం చుకుంటూ న్యాయస్థానాల పరిధిలో పెం డింగ్‌లో ఉన్న కేసుల వివరాలపై చర్చించారు. రానున్న లోక్ అదాలత్ లపై ప్ర త్యేక దృష్టి సారిస్తూ బాధితుల కు సత్వర న్యాయం అందించే విధంగా ఇరు వర్గాల వారిని ఒప్పిస్తూ ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కరించే దిశగా కృషి చేయాలని చర్చించుకున్నారు. ఇరువురు అధికారులు జిల్లా ఎస్పీని ఆదిలాబాద్ జిల్లాకు స్వాగతం తెలియజేశారు.

# గిరిజనుల సమస్యలు సత్వర పరిష్కారానికి చర్యలు

• ఐటిడిఏ ఏవో దామోదర స్వామి



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 17, (ప్రజా జ్యోతి) :** గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ఎఓ దామోదర్ స్వామి అధికారులకు సూచించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వ హించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజ ల సమస్యల అర్జీలను స్వీక రించారు. పింఛన్, రెండుపడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసా య, రెవెన్యూ శాఖలకు సంబం ధించిన సమస్యలు పరిష్కరిం చాలని ప్రజలు దరఖాస్తులు స మర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీ సుకోవాలని ఎవో సంబంధిత శాఖల అధికారులను ఆదేశిం చారు. ఈ ప్రజావాణిలో ఎపిఓ పీ వి టిజీ మిశ్రమ మనోహర్, ఈ ఈ తానాజీ ఏఓ దామోదర్ స్వామి, మేనేజర్ శ్యామల డి పిఓ ప్రవీణ్ జేడీఎం నాగభూషణం, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ఉస్మానియా యూనివర్సిటీ సందర్శన



**బెల్లంపల్లి, మార్చి 17(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టి కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యుల రేణికుంట్ల ప్రవీణ్ సోమవారం ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించారు. ఇంజనీరింగ్ హాల్‌లో విద్యార్థులు, ఉద్యోగులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సత్వరమే పరిష్కారించాలని వైస్-ఛాన్సలర్ కుమార్‌కి ఆదేశాలు జారి చేశారు. ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకెళ్తామని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ట్స్ ప్రిన్సిపల్ ఖాసీం పాల్గొన్నారు.

# హామీలిచ్చితప్పించుకుంటూరా?

• డీఏలు, పీఆర్సీలు అడగొద్దన్న సీఎం వ్యాఖ్యలపై రిటైర్డ్ ఉద్యోగ, ఉపాధ్యాయుల బిజెపి అది లాబాద్ జిల్లా అధ్యక్షులు నల్ల రత్నాకర్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 17, (ప్రజా జ్యోతి) :** రిటైర్డ్ ఉద్యోగుల,ఉపాధ్యాయ పెన్షనర్ల డీఏలు, పీఆర్సీలు అ డగొద్దన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బిజెపి రిటైర్డ్ ఉ ద్యోగుల, ఉపాధ్యాయుల అది లాబాద్ జిల్లా అధ్యక్షులు నల్ల రత్నాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం అదిలాబాద్ లో ఆయన విలేకరుల తో, మాట్లాడుతూ డిఎ లు ప్రక డించడంలో ప్రభుత్వం తీవ్రం గా జాప్యం చేస్తోందని అన్నా రు. 'జీతాలు ఇచ్చేందుకే తల ప్రాణం తోకకు వస్తుంది' అన్న సీఎం మాటలను తీవ్రంగా ఖం డించారు. అదిగో పీఆర్సీ, ఇది గో డీఏ అంటూ సాగదీసిన ప్ర భుత్వం ఇప్పుడు ఇవ్వలేమన డం దారుణమని మండిపడ్డా రు. ఎన్నికల ముందు మ్యాని ఫెస్టోలో అనేక హామి లిచ్చి, ఇ ప్పుడేమో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదనితప్పించుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రజ లకు ఉచితాలు, సంక్షేమ పథ కాలు ఇస్తున్నారని, ఉద్యోగులూ ప్రజలేనని, కనీసం మూ డు డీఏలైనా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షనర్ బెనిఫిట్స్ అందజేయాలని, అన్ని దవా ఖానాల్లో క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అమలుచే యాలని నల్ల రత్నా కర్ రెడ్డి కోరారు.

# జడ్చర్ల జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- ప్రమాదంలో తాతా మనవడు మృతి మరొకరికి గాయాలు
- కారు టైర్ పగలడంతో డివైడర్ దాటి అవతలి వైపు బస్సును ఢీకొన్న కారు
- మాచారం వద్ద 44వ జాతీయ రహదారిపై ఘటన





**జడ్చర్ల : ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** కారు అదుపుతప్పి ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో తాత మనవడు మృతిచెందగా తల్లికి తీవ్ర గాయాలైన ఘటన సోమవారం జడ్చర్ల మండల పరిధిలోని మాచారం వద్ద 44వ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రేమనగర్ కాలనీకి చెందిన వెంకటరెడ్డి 70 టూన్ను 20 మున్నీ ఒకే కుటుంబానికి చెందినవారు హైదరాబాద్ నుండి మహబూబ్ నగర్ కు కారులో బయలుదేరారు ఈ క్రమంలోని జడ్చర్ల మండలం మాచారం వద్దకు రాగానే కారు టైర్ పగలడంతో ఒక్కసారిగా కారు అదుపుతప్పి డివైడర్ ను దాటుకుంటూ హైదరాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సును ఢీకొంది. దీంతో కారు పూర్తిగా కావడంతో కారులో వెంకటరెడ్డి, టూన్ను, తీవ్ర గాయాలతో రక్తపుమడుగులో కారులో ఇరుక్కున్నారు ఈ ఘటనను గమనించిన స్థానికులు ప్రయాణికులు కారులో ఇరుక్కున్న వెంకటరెడ్డి టున్ను లను అతి కష్టం మీద బయటకు తీశారు. అప్పటికే తీవ్ర ఇరువురు స్పృహ కోల్పోయి ఉండడంతో వారిని 108 సహాయంతో జిల్లా ఆస్పత్రికి తరలించారు ఆస్పత్రిలో పరిశీలించిన వైద్యులు ఇద్దరు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు ఈ ఘటనలో గాయపడిన టూన్ను తల్లికి చికిత్స అందించారు. ఈ ప్రమాదంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోవడంతో స్థానిక పోలీసులు సహాయక చర్యలు చేపట్టి ట్రాఫిక్ను క్లియర్ చేశారు రోడ్డు ప్రమాదంలో జిల్లా కేంద్రంలోని ప్రేమనగర్ కాలనీకి చెందిన ఒకే కుటుంబానికి చెందిన తాతా మనవడు మృతి చెందిన ఘటనతో కాలనీలో తీవ్ర విషాదఛాయలు కలుగుతున్నాయి ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు జడ్చర్ల పోలీసులు తెలిపారు.

# విద్యతోనే సమాజంలో మార్పు

- గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్
- పదవ తరగతి విద్యార్థులకు పెన్స్ ప్యాడ్స్ సామాగ్రి వితరణ



**నాగర్ కర్నూల్ మార్చ్ 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** విద్యతోనే వివిధ రకాల మార్పు సమాజంలో చెందుతుందని తద్వారా విద్యా ద్వారానే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ డాక్టర్ అనురాధ మేడమ్ సూచన మేరకు వంశీ యువసేన ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల బాలుర ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్య అతిథులుగా హాజరై, చైర్మన్లు, రాజేందర్ గార్లపాటి శ్రీనివాసులు, విద్యార్థినులకు ఉపాధ్యాయులు నాయకులతో కలిసి పెన్నులు ప్యాడ్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు స్ట్రెస్ కి గురికాకుండా పదవ తరగతి విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో ఆలోచింపజేసే సరళీలో పరీక్షలు రాయాలని విద్యార్థినులకు సూచించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తోపాటు స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేట నియోజకవర్గం లోని ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తమ వంతు కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్ పేర్కొన్నారు. దీంతోపాటు నల్లమల్ల ప్రాంతానికి పేరు తెచ్చే విధంగా 10/10 జీపీఏలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ మాజీ ఎంపీపీ రామనాథం వంశీ యువసేన అధ్యక్షులు బిర్జుల రవీందర్ టీచర్లు జనార్దన్ కౌన్సిలర్ బాబా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బలరాం చందర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం ఎంపీ డీకే అరుణకు భద్రత పెంచాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మీ కాంత్ రెడ్డి



**నర్వ మార్చి 17 ( ప్రజా జ్యోతి )** హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఎంపీ డీకే అరుణ నివాసంలో మొన్న రాత్రి ఓ అగంతుకుడు గుర్తుతెలియని వ్యక్తి అర్ధ రాత్రి ఇంట్లోకి చొరబడి సుమారు గంటన్నరకు పైగా గదులను తిరిగి పరిశీలించి సాఫిగా బయటికి వెళ్లడం అనేది ముమ్మాటికీ భద్రత లోపం,రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, తప్పితే ఇంకోటి కాదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి ఖండించారు. ఎంపీ డీకే అరుణకు భద్రతను పెంచి రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వము చర్యలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో మహిళలకు భద్రత కరువైందని, మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు ఇంతటి హోదా కలిగిన మహిళ కే తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం భద్రతను కల్పించలేక పోతే ఇక సామాన్య మహిళల కు,ప్రజలకు రాష్టం లో భద్రత ఎక్కడిదని ప్రశ్నించారు. ఇంట్లో ప్రవేశించిన అనుమానాస్పద వ్యక్తి ఉద్దేశ్యం ఏమిటో నని,ఇంట్లో చిన్న పిల్లలు ఉండటంతో ఈ ఘటన మరింత బయాందోళనగా మారిందన్నారు. రాష్టంలో శాంతి భద్రతలు పూర్తిగా లోపించాయని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పోలీస్ వ్యవస్థ పూర్తిగ చేతులెత్తేసిందని, మహిళలపై జరుగుతున్న దాడులను నివారించేందుకు ఎటువంటి సమర్ధవంతమైన చర్యలు తీసుకోవడం లేదని, మహిళల భద్రతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతము కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఘటన పై సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వం ఎంపీ అరుణ కి పటిష్ట మైన భద్రత కల్పించాలన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం

- ప్రజావాణికి 30 దరఖాస్తుల స్వీకరణ



**గద్వాల మార్చి 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 30 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డిఓ శ్రీనివాసరావులతో కలసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు.వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- గతాన్ని తలుచుకున్న బాల్య స్నేహితులు
- 48 ఏళ్ల తరువాత ఒకే చోట బాల్య మిత్రులు





**నాగర్ కర్నూల్, మార్చ్ 17 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ,తరగతి 1976-77 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం హైద్రాబాద్ సమీపంలోని తుక్కుగూడలోని ఒక వ్యవసాయ క్షేత్రంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఒకే చోట సమావేశమై గత అనుభవాలు,మధుర స్మృతులను, పాత జ్ఞాపకాలును తలచుకున్నారు.48 సంవత్సరాల సుదీర్ఘ సమయం తరువాత కలుసుకున్న మిత్రులు ఒకరినొకరు తమ ప్రస్తుతస్థితి గతులను,తమ కుటుంబ సభ్యుల వివరాల ను తెలుపుతూ తమ జీవిత బాగస్వామి ని పరిచయం చేసుకున్నారు. నాడు గురువులు నేర్పిన క్రమ శిక్షణ చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నందుకు గర్వపడుతున్నామని తెలుపుతూ పాఠశాల ఉపాధ్యాయులను తలుచుకుని, చిన్న నాటి నుండి తమతో పాటు చదువుకొని ప్రస్తుతం ఈ లోకంలో లేని తోటి మిత్రులను తలుచుకుని రెండు నిమిషాల పాటు మౌనాన్ని పాటించారు. ఉదయం 10గం : నుండి సాయంత్రం వరకు ఆటపాటలతో సందడిచేసారు. కార్యక్రమంలో వివిధ ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. కార్యక్రమం అనంతరం వ్యాపార నిమిత్తం ప్రస్తుతం వనపర్తి జిల్లా కేంద్రంలో స్థిరపడిన వావిరాల శ్రీనివాసులు (వాసు)దంపతులు చిన్ననాటి స్నేహితులందరికి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# నేడు జరిగే మెగా ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేద్దాం

- టీయుడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్



**వనపర్తి టౌన్. మార్చి17 (ప్రజా జ్యోతి)** టీయుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో (18-03-2025) నేడు ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లాలోని జర్నలిస్టులందరు కుటుంబ సమేతంగా సద్వినియోగం చేసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, మెడికల్ క్యాంపు నిర్వాహకులు బొడ్డుపల్లి లక్ష్మణ్, ద్యారపోగు మన్యం, కుమార్, గంధం దినేష్, తైలం అరుణ్ రాజ్ లు సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. మెడికవర్ హాస్పిటల్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించ తలపెట్టిన ఉచిత మెగా వైద్య శిబిరం వనపర్తి జిల్లా చిట్యాల క్రాస్ రోడ్ లో గల దేశినేని శ్యామలమ్మ ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నామని వారు పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు, 2డి ఎకో, ఈసీజీ, షుగర్, బీపీ, ఎత్తు, బరువు వంటి అనేక వైద్య పరీక్షలు చేయడమే కాకుండా ఉచితంగా మందులు కూడా అందించడం జరుగుతుందనీ తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ హాజరుకానున్నారని బొడ్డుపల్లి లక్ష్మణ్, ద్యారపోగు మన్యం, కుమార్, గంధం దినేష్, తైలం అరుణ్ రాజ్ లు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వెంబడే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్

- ప్రజావాణికి 30 ఫిర్యాదులు





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి17:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 30 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడి సంచిత్ గంగ్వార్,అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం,ఆర్. డి. ఓ. రాంచందర్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాసీల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల ధర్నా

- ఆశా వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి




**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 17 (ప్రజా జ్యోతి):** ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్లతో ధర్నా నిర్వహించి తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులకు బాలింతలకు పిల్లలకు అనేక సేవలందిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న ఆశా వర్కులతో ఎట్టి చాకిరీ చేయించుకుంటున్నది. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన ఆశల సమస్యలు పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని ఆనాడు హామీ ఇచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు మేం అధికారంలోకొస్తే ఆశల సమస్యలు పరిష్కరించి ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు ఈరోజు హామీ గానే మిగిలిపోయింది. ఈ అసెంబ్లీ సమావేశంలోనే ఆశలకు కనీస వేతనాలు పెంచాలని ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఆశలకు హెల్త్ ఇన్సూరెన్స్ 50 లక్షలు కల్పించాలి, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ!! 5 లక్షలు చెల్లించాలి. ఇస్తున్న పరిదోషకాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలి. కర్ని పి హెచ్ సి పరిధిలో ఆశల లెప్రసి 2022 నుండి 2025 పెండింగ్ బిల్లులు చెల్లించాలి. తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో పి హెచ్ సి నాయకురాలు గోవిందమ్మ, అమీనా బేగం, యశోద, ఇందిరా, అనిత, పార్వతమ్మ, వెంకట్ లక్ష్మి, వెంకటమ్మ, సుజాత, పద్మ, లక్ష్మి, రసీదా బేగం 80 మంది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# సాసనులు గ్రామంలో ఎద్దుల దొంగతనం







**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్17:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం సాసనూలు గ్రామంలో ఇద్దరు అన్నదమ్ముల ఎద్దులను దొంగలించడం జరిగింది అని బోయ ఈదన్న కొడుకులు,బోయ మద్దిలేటి,లక్ష్మీ నాయుడు తెలిపారు విరివి ఒక్కొక్క ఎద్దులను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారని బాధితులు బోరున విలపించారు.రాత్రి 11 గంటల నుండి 12 సమయంలోఅన్నదమ్ముల ఎద్దులను దొంగలించినట్టు తెలిపారు,తెల్లవారుజామున నాలుగు గంటలకు ఎద్దుల దగ్గరికి వెళ్లి చూడగా ఎద్దులు లేకపోవడంతో లబోదిబోమంటున్నారు గ్రామస్తులు అందరూ వెళ్లి చూసిన వెంటనే కోదండాపూర్ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడంజరిగింది. దీనిపైన పోలీస్ అధికారులు విచారణజరుపుతున్నారుకాగా ఒక్కోఎద్దు రూ.70,000 విలువ ఉంటుందని బాధితులు తెలిపారు,ప్రభుత్వం నుండి మాకు సహాయం అందించాలని బాధితులు తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి టౌన్, మార్చి 17 (ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనప కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య ,ఆర్డీవో సుబ్రహ్మణ్యంలతో కలిసి ప్రజల నుంచి అదనపు కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 43 ఫిర్యాదులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

- జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు



**గద్వాల మార్చి 17 (ప్రజా జ్యోతిని ప్రతినిధి):** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు తెలిపారు.సోమవారము నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 10 ఫిర్యాదులు డి ఎస్పి వై మోగిలయ్య, ఆయా సర్కిల్ అధికారుల సమక్షంలో స్వీకరించి అధికారులకు తగు సూచనలు ఇవ్వడం తో పాటు ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా,ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని,పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి,వినతులు,ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు.గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## ఎస్సారెస్పీ కెనాల్‌లో గుర్తు తెలియని శవం లభ్యం



దామెర, మార్చి 17 (ప్రజాజ్యోతి : ఎస్సారెస్పీ కెనాల్‌లో గుర్తు తెలియని శవం లభ్యమైంది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని దామెర శివారులోని ఎస్సారెస్పీ కాలువలో సోమవారం మధ్యాహ్నం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కొట్టుకొని వచ్చిందని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న ట్రైనీ ఐపీఎస్ మనన్ భట్, పరకాల రూరల్ సిఐ రంజిత్ రావు, దామెర ఎస్సై కొంక అశోక్ మృతదేహాన్ని పరిశీలించారు. ఎస్సారెస్పీ కాలువ ప్రవాహం ఎక్కువగా ఉండడం తో ఎస్సారెస్పీ డీ ఈ తో మాట్లాడి నీటి ప్రవాహాన్ని తగ్గించి స్థానికుడైన పండుగ శ్రీను సహకారం తో మృతదేహాన్ని కాలువ లోనుంచి బయటకు తీశారు. మృతదేహం లభించిందని వివిధ పోలీస్ స్టేషన్‌లకు సమాచారం అందించగా ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో మార్చ్ 8వ తేదీన ఎస్సారెస్పీ కెనాల్‌లో కొట్టుకు పోయిన వ్యక్తిగా అనుమానంతో వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే ఎల్కతుర్తి పోలీసులు, వ్యక్తి కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించగా తమ కుమారుడు ఎల్కతుర్తికి చెందిన మహమ్మద్ సలీం (25)గా గుర్తించారు. మృతదేహంను చూసి కుటుంబ సభ్యులు రోదించారు. కెనాల్‌లో పడి చాలా రోజులు కావడంతో మృతదేహం డీ కంపోజ్ కావడంతో వైద్యులను ఘటనా స్థలానికి పిలిపించి అక్కడే పంచనామా, పోస్ట్ మార్టం ను నిర్వహించి మృతదేహాన్ని అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## వసంత చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



భీమదేవరపల్లి, మార్చి 17 ప్రజా జ్యోతి : భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన పట్టాభి వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి స్థానిక కాంగ్రెస్ యువజన నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, వసంత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్ది వెంకటనారాయణ గౌడ్ 50 కిలోల బియ్యం అందజేశారు. మృతుల కుటుంబాలకు తన వంతు సహాయం చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నాడు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పోగుల శ్రీకాంత్, చిట్కురి అనిల్, నితిన్ పాల్గొన్నారు.

## తాటి చెట్టు నుండి జారిపడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు



కొడకండ్ల/జనగామ, మార్చి 17 (ప్రజాజ్యోతి) : మండలంలోని ఏడునూతుల గ్రామానికి చెందిన ఎలికట్టె వెంకన్న రోజు వారి వృత్తిలో భాగంగా సోమవారం తాటి చెట్టు ఎక్కే క్రమంలో జారి కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు హనుమకొండలోని ఆసుపత్రికి తరలించగా వెన్నుపూసకు తీవ్ర గాయమై ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలని గీత కార్మికులు, గౌడ సంఘాల నేతలు ప్రభుత్వాన్ని కోరారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల సరళి పరిశీలించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ ప్రతినిధి, మార్చి 17 (ప్రజాజ్యోతి) : ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పరిశీలించారు. ధర్మకంచలోని ప్రభుత్వ కో–ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరును తెలుసుకున్నారు పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది, మూత్రశాలలు అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. సరిపడా ఔషధాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ లను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలను నిర్వహించాలని, పరీక్ష పూర్తైన వెంటనే జవాబు పత్రాలను పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని, ఎలక్ట్రానిక్ గడియారాలు, మొబైల్ ఫోన్ల వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదింపజేసి అమలు చేయాలి

ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్ మాదిగ



రాయపర్తి, మార్చి 17 ప్రజా జ్యోతి : ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదింపజేసి అమలు చేయాలని ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్ మాదిగ డిమాండ్ చేశారు. రాయపర్తి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు క%ళి%తుల జంపి మాదిగ అధ్యక్షతన సోమవారం రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్ మాదిగ విచ్చేసి మాట్లాడుతూ 5 వ రోజు రిలే నిరాహార దీక్షలు ఎస్సీ వర్గీకరణ ఏ.బి.సి.డి.లుగా వర్గీకరణ ను వాయిదా వేయడానికి కుట్ర చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం. తక్షణమే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించి అమల్లోకి తీసుకురావాలి. ఎం.ఎస్.పి.రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 6వ తారీఖున క్యాబినెట్లో ఎస్సీ వర్గీకరణకు ఆమోదించిన అనంతరం 12వ తేదీన అసెంబ్లీలో చట్టం ప్రవేశపెడతామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 17వ తేదీన పెడతామని నిన్న మళ్ళీ 18వ తేదీ వాయిదాలు వేసి ప్రయత్నం చేయడం జరిగింది. రోజుకో డేటు మార్చుకుంటూ కాలయాపన చేయడం మంచిది కాదు,సరికాదని అన్నారు ఈ కార్యక్రమంలో కందికట్ల శ్రీనివాస్ మాదిగ, కందిగట్ల హరిబాబు ,కందికట్ల కొమురయ్య మాదిగ, జేతురాం నాయక్, గారే నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలను రాయండి



సైకాలజిస్ట్ పోగు అశోక్

కొడకండ్ల/జనగామ, మార్చి 17 (ప్రజాజ్యోతి) : విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సైకాలజిస్ట్ పోగు అశోక్ అన్నారు. ఈనెల 21 నుండి రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలను రాయబోతున్న సందర్భంలో విద్యార్థులలో తెలియని భయం, ఒత్తిడి ఉండే అవకాశం ఉంటుందని, విద్యార్థులు పరీక్షలు అంటే ఎలాంటి భయం లేకుండా, ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పోగు అశోక్ విద్యార్థులకు సూచిస్తున్నారు. నేను బాగా చదవగలను, నేను పరీక్షలను బాగా రాయగలను, నాకు మంచి ఫలితాలు వస్తాయి, అనే ఆశావాహ దృక్పథంతో, మీ మీద మీకు నమ్మకం కలిగి ఉండాలని, మీ మీద మీకు విశ్వాసం ఉండాలని, మహోన్నత విశ్వాసాల నుండి మహత్తర విజయాలు సాధించబడతాయి అని, ఆత్మవిశ్వాసం మీ ఆయుధమైతే విజయం మీ బానిస అవుతుందని, ప్రతి సబ్జెక్టును ప్రణాళిక ప్రకారం ఇష్టపడి చదవాలి, ఆసక్తితో చదవడం వల్ల అద్భుత ఫలితాలు వస్తాయి. ఆసక్తి ఉంటే ఏ శక్తి మిమ్మల్ని ఆపలేదు అని చెబుతున్నారు. విద్యార్థులు ఈ సమయంలో మనసులో ఎలాంటి నెగటివ్ ఆలోచనలు దరిచేరనీయకుండా, తాము గతంలో సాధించిన విజయాలు, సందర్భాలను గుర్తుకు చేసుకుంటూ ఉండాలి. దీనివలన విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరిగి ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయగలుగుతారు. పట్టుకుంటే పాదరసంలా జారిపోయే సమయం అత్యంత విలువైనదిగా గ్రహించి బంగారంలో ఉన్న ప్రతి చిన్న కణానికి ఎంతటి విలువ ఉందో ఇప్పుడు మీ ముందున్న ప్రతిక్షణం అంతే విలువైనదిగా భావించి, సమయపాలన పాటించి పరీక్షలకు సిద్ధం కావాలి. ఈ సమయంలో విద్యార్థులు మీ యొక్క సమయాన్ని వృధా చేసే సెల్ ఫోన్లు టీవీలు చాటింగ్ లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి. సాగిపోయే కాలం మీ కోసం ఆగిపోదు, కరిగిపోయే ప్రతిక్షణం మీకోసం పెరిగిపోదు, అందుకే కాలం వెంట పరిగెత్తు విజయాలను సాధించు అని మహాత్ముడు అన్న మాటలను స్ఫూర్తిగా తీసుకుంటూ ప్రతి విద్యార్థి పరీక్షలు అద్భుతంగా రాయాలని సూచిస్తున్నారు. ఈ సమయంలో విద్యార్థులు ఆహారం విషయంలో జాగ్రత్త వహించాల్సి ఉంటుంది సాత్విక ఆహారం–శాఖాహారం తొందరగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవడం మంచిది. ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ లకు దూరంగా ఉండాలి. మధ్య మధ్యలో తగినంత నీటిని తీసుకోవడం ఉత్తమం. ఈ సమయంలో విద్యార్థులు ఎవరైనా ఒత్తిడికి లోనైతే, పరీక్షలంటే భయం కలిగినట్లయితే వాటిని తొలగించడానికి తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ విద్యార్థులకు తోడ్పాటును అందిస్తుందని, విద్యార్థులు 9391117100, 9440890073 ఫోన్ నెంబర్లను సంప్రదించి తమ ఒత్తిడిని, భయాన్ని తొలగించుకోవచ్చు అని సైకాలజిస్ట్ పోగు అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి
- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మరపెడలో రిలే నిరవధిక దీక్షలు ప్రారంభం



మరిపెడ,మార్చి17(ప్రజాజ్యోతి) : తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరవధిక దీక్షలను ఆ సంఘం సీనియర్ నాయకులు మంద వెంకన్న పూల మాల వేసి ప్రారంభించారు. ఈ దీక్షలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఇరుగు రవి మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్ట బద్ధత కల్పించేంతవరకు గ్రూప్ 1,2,3తో పాటు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు, అన్ని రకాల ఉద్యోగ భర్తీలను తక్షణమే నిలుపుదల చేయాలన్నారు. మాదిగ, మాదిగ ఉప కులాలకు న్యాయం జరిగేంత వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు రాష్ట్రంలో రెండు మంత్రి పదవులు ఏర్పాటు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఓయూలో జరుగుతున్న నిరసన దీక్షలను ధ్వంసం చేసి ఓయూ విద్యార్థులను, ఎమ్మార్పీఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాదిగల వర్గీకరణ సమస్యను పరిష్కరించని యెడల రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మాదిగలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మరిపెడ పట్టణ అధ్యక్షులు బాషిపంగు వీరబాబు, మరిపెడ మండల అధ్యక్షుడు ఐనాల వెంకన్న,సంఘం నాయకులు ఎడెల్లి వెంకన్న,రంగన్న,తప్పెట్ల వెంకన్న, భాషిపంగు నాగరాజు,తప్పెట్ల సైదులు, మంద వెంకన్న,సీత వెంకన్న,వంగూరి బాబు,బాషిపంగు వెంకన్న,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా

# ‘ఆపద’ మిత్రులకు శిక్షణ అందించాలి





అదనపు కలెక్టర్ సంధ్యారాణి

వరంగల్ బ్యూరో, మార్చి 17 (ప్రజాజ్యోతి): ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా ‘ఆపద’ మిత్రులకు శిక్షణ అందించాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి సూచించారు. అన్ని రకాల ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించే విధంగా ఆపద మిత్రులకు పరిపూర్ణమైన శిక్షణ అందజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. సోమవారం హసన్పర్తి లోనిటిటిడిసి శిక్షణ కేంద్రంలో వరంగల్ జిల్లాకు సంబంధించిన ఆపదమిత్ర పథకం ద్వారా ఎంపికైన 120 మంది వాలంటీర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ విపత్తులకు సంబంధించి అవగాహన మరియు విపత్తులు సంభవించినప్పుడు ఆపదలో ఉన్న వారిని ఏ విధంగా రక్షించాలో శిక్షణ కార్యక్రమంలో ద్వారా నేర్చుకోవాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలతోపాటు, మానవ తప్పిదాల కారణంగా జరిగే ప్రమాదాలను ఎదుర్కొనే విధానంపైనా శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా అగ్నిమాపక నియంత్రణ అధికారి సతీష్, జిల్లా ప్రణాళిక అధికారి గోవింద రాజన్, కలెక్టరేట్ అగ్నిమాపక కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దీక్షను విరమింప చేసిన మాజీ సమీతి అధ్యక్షులు గోమస ప్రేమనందం



భూపాలపల్లి బ్యూరో మార్చి 17 (ప్రజా జ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గత ఏడు రోజులుగా వర్గీకరణ బిల్లును ఆమోదింప చేయాలని ఆమోదింప చేసిన తర్వాతనే నియామకాలని విడుదల చేయాలని చేస్తున్న నిరసన కార్యక్రమాలు ఏడు రోజులు గడచిన తరుణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ కు మాజీ సమితి అధ్యక్షుడు ప్రేమానందం నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఆయనతో పాటు మైనార్టీ ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు అమీన్ ఎమ్మార్పీఎస్ శ్రేణులకు నిమ్మరసం ఇచ్చి దీక్షని విరమింపజేశారు. గత ఏడు రోజుల నుండి చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గోమాస ప్రేమానందం మాట్లాడుతూ మాదిగలు తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటాలు చేస్తూనే ఉన్నారని ఈరోజు వారి పోరాటం సమాజానికి స్ఫూర్తి దాయకమని అన్నారు. ఈరోజు వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేస్తున్నామని తెలిపారు.

అదేవిధంగా ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మాదిగలకు ఎమ్మార్పీఎస్ శ్రేణులకు మా సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని వారి పక్షాన ఏ పిలుపునిచ్చిన మేము వారి పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలుపుతామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఈరోజు ప్రభుత్వం మాదిగలకు వర్గీకరణ పేరుతో మోసం చేస్తుందని వర్గీకరణ అయ్యేదాకా నియామకాలు ఆపకుండా ఒక్కొక్కటిగా ఉద్యోగుల ఫలితాలు విడుదల చేస్తూ మాదిగలను మోసం చేసిందని మా పోరాటం దీక్షలతో కాకుండా మరో రూపకమైన మందకృష్ణ మాదిగ పిలుపునిస్తే తూచా తప్పకుండా బలమైన పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని మందకృష్ణ మాది ఆదేశాల మేరకు మేము పని చేస్తామని ఇప్పటికైనా మాదిగలకు మంత్రి స్థానంలో రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, టౌన్ అధ్యక్షులు చింతకుంట్ల సదానందం, సీనియర్ నాయకులు వేమునూరి జక్కయ్య, బెల్లంపల్లి మల్లేష్, చకినారపు చందు, లింగాల కోటయ్య, బెల్లంపల్లి జాషువా,చింతకుంట్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ‘పగడాల’



దామెర, మార్చి 17 (ప్రజాజ్యోతి) : బీజేపీ నాయకులు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. బిజెపి రాష్ట్ర నాయకులు, పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు సోమవారం దామెర మండలం కోగిల్వాయి బిజెపి నాయకులు, మాజీ బూత్ అధ్యక్షులు జంగిలీ రాజేందర్ శిరీష వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, కానుక అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు జంగిలి నాగరాజు, సంగెం మండల అధ్యక్షులు దామెరుప్పుల చంద్ర మౌళి, బూత్ అధ్యక్షులు చుక్క మహేందర్ హరికృష్ణ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడి నిర్మాణానికి 50వేల విరాళం

ఎస్.ఆర్.ఆర్.ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.



రాయపర్తి మార్చి 17 ప్రజా జ్యోతి : రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం మైలారం ఎల్లమ్మ గుడి స్థలానికి 50,000 రూపాయలు విరాళం అందించిన ఎస్ .అర్.అర్ .ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. రాయపర్తి మండలం మైలారం గ్రామంలోస్థానిక ఎస్సి కాలనీలో చిర్ర పంగ వాళ్లకు సంబదించిన ఎల్లమ్మ గుడి కి భూమి అవసరం నిమిత్తం, సోమవారం ఎస్ .ఆర్ .ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి అడుగగా తక్షణమే స్పందించి భూమి అవసరానికి గాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్.అర్.అర్. ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, మరియు పార్టీ ముఖ్య నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య, గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్, ఎల్లస్వామి, చిర్ర బిక్షపతి, చిర్ర ఎల్లయ్య, చిర్ర సోమన్న, చిర్ర యాకయ్య, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి అంగడి సంత వేలం

రాయపర్తి, మార్చి 17, ప్రజా జ్యోతి : రాయపర్తి గ్రామపంచాయతీలో అంగడి సంత వేలం 2025 ఽ26 సంవత్సరానికి గాను మార్చి 19 వ తేదీ ఉదయం 11 గంటలకు అంగడి బహిరంగ వేలం/ టెండర్ ప్రకటన గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ ఆధ్వర్యంలోనిర్వహించడం జరుగుతుందని షీల్డ్ టెండర్లు స్వీకరించబడునని గ్రామపంచాయతీ కార్యదర్శి వల్లపు వినోద్ ఒక ప్రకటన విడుదల చేశారు. అంగడి సంత వేలంలో పాల్గొనేవారు ఉదయం 9 గంటల లోపల గ్రామపంచాయతీ కార్యాలయానికి రావలసిందిగా కోరారు.

## రైతులు పండించిన మిర్చికి కనీస మద్దతు ధర లభించాలి

- సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ



మరిపెడ,మార్చి17(ప్రజాజ్యోతి) : మిర్చి రైతులు అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో మిర్చి రైతుకి కనీసం ధర దక్కక రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది దీనివల్ల రైతులు అప్పులు తెచ్చి పంటకు పెట్టుబడి పెట్టి ధర తక్కువగా ఉండటం వలన కనీసం వారు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికిందని పరిస్థితి ఏర్పడి రైతులు ఆత్మహత్యలకు దారితీస్తుంది స్తుంది కాబట్టి మిర్చి కనీస ధర 28 వేల రూపాయలు ప్రకటించి మిర్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అనిసిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. మరిపెడలో అన్ని గ్రామాలలో రబీ సీజన్లో వరి పంట చేతికొచ్చే సమయంలో భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎన్ని ఎండిపోతున్నాయి వెంటనే అధికారులు అధికారులు, డోర్నకల్ ఎమ్మెల్యే ఎస్సారెస్పీ నీటి ద్వారామరిపెడ మండలానికి విడుదల చేసి అన్ని గ్రామాల్లోని చెరువులను నింపి పంటలను కాపాడాలని రైతులను ఆదుకోవాలని కోరుకుంటున్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎండి అబ్దుల్ రషీద్, పట్టణ కార్యదర్శి నాయకులు అంజి, నారాయణ, బద్రు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఉచితంగా వీల్ చైర్ పంపిణీ



వరంగల్ సిటీ, మార్చి 17 (ప్రజాజ్యోతి) : జిల్లాలోని నిరుపేద ఫ్లోర్ వాకర్ వికలాంగులకు బొగ్గరపు రామకృష్ణ ఆధ్వర్యంలో దాతల సహాయంతో ఉచితంగా వీల్ చైర్ పంపిణీ చేశారు. సోమవారం నగరంలోని శ్రీ వెంకటేశ్వర బధిరుల పాఠశాలలో బోగ్గరపు రామకృష్ణ ఆధ్వర్యంలో చిన్ననాటి మిత్రబృంద దాతల సహాయంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 11 మంది నిరుపేద ఫ్లోర్ వాకర్ వికలాంగులకు, 11 మంది వికలాంగులకు వీల్ చైర్ లను మరియు ఒక్కరికి చంక కర్రలను ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నవ తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీమ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఇలా దాతల సహాయంతో నిరుపేద వికలాంగులకు ఉచితంగా వీల్ చైర్లు ఇప్పిస్తూ వారికి అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తున్న రామకృష్ణ మరియు వారికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నాయకులు ఎండి అజీమ్, బండి చక్రపాణి, గై సతీష్, బత్తిని రాజు, పోరండ్ల సంపత్, బైల గోపి మరియు శ్రీ వెంకటేశ్వర బదిరుల పాఠశాల ఇన్చార్జి మరియు ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## లక్ష్మీదేవికాల్వ గ్రామానికి బస్సు పునరుద్ధరణ

అడ్డగూడూర్ మార్చి17(ప్రజా జ్యోతి)
అడ్డగూడూరు మండలంలోని లక్ష్మీదేవి కాల్వ గ్రామానికి టి ఎస్ ఆర్ టి సి బస్సు పునరుద్ధరణ జరిగింది. ఇట్టి బస్సు సూర్యాపేట డిపో నుండి లక్ష్మీదేవికాల్వ గ్రామానికి ఉదయం తొమ్మిది గంటలకు తిరుమలగిరి నుంచి బయలుదేరి




అనంతారం,చిర్రగూడూరు,చౌల్లరామారం, అడ్డగూడూరు మండలకేంద్రం మీదుగా ధర్మారం,లక్ష్మీదేవికాల్వ గ్రామానికి 9:45కు చేరును.లక్ష్మీదేవికాల్వ నుండి 10 గం,లకు భయలుధేరి సూర్యాపేటకు 12:20 కి చేరును.12:30 కి సూర్యాపేట నుండి భయలుధేరి 3:30 కి లక్ష్మీదేవికాల్వ కు చేరును.ఇక్కడి నుండి 4:10కి తిరుమలగిరికి చేరును.ఈ పల్లె వెలుగు బస్సు ఎమ్మెల్యే మందుల సామేల్ కృషి ఫలితంగా పునరుద్దరణ జరిగింది . బస్సు పునరుద్ధరణ పట్ల మండల వాసులు ఎమ్మెల్యే మందుల సామేల్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ బస్సు సర్వీసు మండల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పలువురు నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ బస్సు సౌకర్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## పాఠశాల స్థాయి సైన్స్ ప్రయోగాల కార్యాచరణ

**బాయ్స్ హై స్కూల్ కోదాడలో పాఠశాల స్థాయి సైన్స్ ప్రయోగాల కార్యచరణలో భాగంగా సబ్బు తయారీ విధానం ప్రదర్శన**

కోదాడ టౌన్ ,మార్చి 17 (ప్రజా జ్యోతి):
సోమవారం నాడు బాయ్స్ హై స్కూల్ కోదాడ యందు సూర్యాపేట జిల్లా సైన్స్ అధికారి ఎల్ . దేవరాజు సారధ్యంలో పాఠశాల స్థాయి సైన్స్ ప్రయోగాలు నిర్వహణ కార్యక్రమంలో భాగంగా సబ్బు తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా




విద్యార్థులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాఠశాలలో సైన్స్ విభాగం ఉపాధ్యాయులు విద్యార్థులకు సబ్బు తయారీ చేతుల పరిశుభ్రత వాషింగ్ మెటీరియల్ క్లీనింగ్ డిటర్జెంట్స్ తయారు చేయడంలో మేలుకోలను ప్రత్యక్షంగా నేర్పడాన్ని జిల్లా సైన్స్ అధికారి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయు డి. మార్కండేయ సైన్స్ విభాగం ఉపాధ్యాయులు ఈ.శ్రీనివాసరెడ్డి, డి. లింగయ్య, హేమలత, రాణి, సునీల, అశోక్ గౌడ్, ముక్తార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు డిమాండ్లపై తహసీల్దార్ కు ఆశాల వినతి

దామరచర్ల, మార్చి 17,( ప్రజాజ్యోతి ):
దామరచర్ల మండల కేంద్రంలోని ఆశా వర్కర్లు న్యాయమైన తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో తాహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి భైరం




దయానంద్,ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి లు మాట్లాడుతూ 2023 లో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె సందర్భం గా ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్ రాజు కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారన్నారు.ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, 50 లక్షలు ఇన్సూరెన్స్ ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్,సెలవులు ఇస్తామన్న డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాలలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఆశాలకు ప్రస్తుత సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని ,ఆరు నెలలు మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు.ఆశాల 18 రకాల తో కూడిన డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలని కోరుతూ 21 వ తారీకు అన్ని పిహెచ్సి లలో డాక్టర్ల కి సమస్యలతో కూడిన ప్లే కార్డుల ప్రదర్శన, 19 న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు,మార్చి 24న చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఈ కార్యక్రమానికి వేలాది ఆశలు తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల సిఐటియు సహాయ కార్యదర్శి ఎస్కె సుభాని, ఆశా మండల కమిటీ సభ్యులు జయమ్మ ,ఇందిరా, శ్రీదేవి ,గౌస్య జె. పద్మ , సరిత, సైదమ్మ తదితరు లు పాల్గొన్నారు.

## సన్నీ యాదవ్ బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి

తుంగతుర్తి, మార్చి 17, (ప్రజా జ్యోతి):
సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్ లో నూతనకల్ మండల కేంద్రానికి చెందిన భయ్యా




సన్నీ యాదవ్ అలియాస్ సందీప్ అను వ్యక్తి బెట్టింగ్స్ యాప్స్ ని ప్రమోట్ చేస్తూ యువతను బెట్టింగ్స్ కి అలవాటు చేస్తున్నాడని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీను అన్నారు. సోమవారం సిఐ విలేకరులతో మాట్లాడుతూ...తనను అనుసరించే వ్యక్తులను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయడం వలన అమాయకమైన యువత చెడు మార్గంలో ప్రయాణిస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఇలాంటి బెట్టింగ్ యాప్ వల్ల ఎవరైనా బాధితులు ఉన్నచో అట్టి ఆధారాలు తీసుకొని వచ్చి నూతనకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు .

# పంట మార్పిడి పై జిల్లా అధికారులు శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలి

**జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలి**

**మున్సిపాలిటీలు, గ్రామాలలో తాగునీటిఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల నుండి పిర్యాదులను స్వీకరించిన జిల్లా కలెక్టర్**

నల్గొండ మార్చి 17(ప్రజాజ్యోతి ప్రతినిధి):
పంట మార్పిడి పై జిల్లా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వ్యవసాయ





అధికారులను ఆదేశించారు. ఇందుకుగాను అవసరమైతే వ్యవసాయ సీజన్ కు ముందే ఆయా డివిజన్ల వారిగా రైతు సదస్సులను నిర్వహించాలని చెప్పారు. జిల్లాలో రైతులు ఎక్కువ శాతం వరినే పండిస్తున్నందున వేసవిలో సాగునీరు సరిపోయినంత లేని సమయంలో, అలాగే భూగర్భ జలాలు తగ్గినప్పుడు పంటలకు ఇబ్బంది ఏర్పడుతుందని, అదే ఆరుతడి, ఉద్యాన పంటలు పండించినట్లయితే తక్కువ నీరు అవసరం అవుతుందని, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని రైతులకు పంట మార్పిడి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి పిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఆమె జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు. జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని, ఆయా శాఖలకు ఫిర్యాదులు వచ్చిన, రాకున్నా హాజరు తప్పనిసరి అన్నారు. అధికారులందరు ప్రజావాణి కి హాజరైనప్పుడే ప్రజలకు అధికారుల పట్ల నమ్మకం కలుగుతుందని, కిందిస్థాయి అధికారులను ప్రజావాణికి పంపించవద్దని ఆమె పునరుద్ఘాటించారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం పాఠశాల విద్యార్థులకు జూన్ 12 న పాఠశాలల పునఃప్రారంభం తర్వాత యూనిఫామ్స్ ఇచ్చేందుకుగాను జిల్లా విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలు ముందే చర్యలు తీసుకోవాలని, డిఈఓ బిక్షపతిని, డిఆర్డిఓ శేఖర్ రెడ్డిని ఆదేశించారు. కాగా డిఆర్డిఓ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ 1180 పాఠశాలల్లో 70,253 మంది విద్యార్థులకు యూనిఫార్మ్స్ కుట్టేందుకు 1180 స్వయం సహాయక బృందాలను గుర్తించడం జరిగిందని, ఒక్కో సంఘానికి 70 చొప్పున డ్రెస్సులను ఇస్తున్నామని, మెటీరియల్ వచ్చిన వెంటనే మే 31 నాటికి వీటిని కుట్టడం పూర్తిచేసి అందజేస్తామని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్లో పంట మార్పిడి కింద వరికి బదులుగా ఇతర పంటలకు వేసుకోవాలని రైతులకు చెప్పాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులతో పాటు, మండల ప్రత్యేక అధికారులపై ఉందని అన్నారు. ఇందుకుగాను ముందుగానే వచ్చే వ్యవసాయ సీజన్లో రైతులు ఎంత మేర వరి పండిస్తున్నారో వివరాలు సేకరించాలని, రైతులు పూర్తిగా వరి పంట వైపు వెళ్లకుండా ఇతర పంటలు పండించాలని తెలియజేయాలని, ఒకవేళ వరి వేయాల్సి వస్తే అన్న ధాన్యం పండించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. దీంతో పాటు, జిల్లాలోని చాలా ప్రాంతాలలో ఉద్యాన పంటలకు మంచి అవకాశం ఉందని, అందువల్ల ఉద్యాన పంటల వైపు రైతులను మళ్లించాలని దీనివల్ల వేసవిలో సాగునీటి సమస్య రాదని, తద్వారా తాగునీటి సమస్య ఉండదని తెలిపారు. బీహార్ రాష్ట్రంలో "మఖాన" పంటను అధిక మొత్తంలో పండిస్తున్నారని, ఈ పంట వల్ల లాభం ఎక్కువగా వస్తుందని, జిల్లా రైతులు ఈ పంటను సాగు చేసే విధంగా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు ప్రోత్సహించాలని కోరారు. మఖానలో క్యాల్షియం ఎక్కువగా ఉంటుందని, దీనిని తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా ఉంటాయని, ప్రపంచ మార్కెట్లో సైతం మఖానాకు విపరీతమైన ధరలు ఉన్నాయని, దీన్ని దృష్టిలో ఉంచుకొని పైలెట్ పద్ధతిన జిల్లాలో పండించేందుకు రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో మాట్లాడడం జరిగిందని, ముందుగా నల్గొండ, కట్టంగూరు, తిప్పర్తి, కొండమల్లేపల్లి, చందంపేట తదితర మండలాలలో మఖాన ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మఖాన సాగుపై జిల్లా నుండి శాస్త్రవేత్తలను, వ్యవసాయ అధికారులను బీహార్ కు అధ్యయనం నిమిత్తం పంపించడం జరిగిందని వెల్లడించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ మఖాన పంట సాగు పద్ధతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో వ్యవసాయ, హార్టికల్చర్ విశ్వవిద్యాలయంలో సైతం మఖాన పట్ల ఆసక్తిగా ఉన్నారని, దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తే ఇక్కడ ప్రజలకు మఖాన తో పోషకాలు పొందడంతో పాటు, రైతులకు ఎంతో లాభంగా ఉంటుందని, ఈ విషయంపై అధికారులు దృష్టి సారించాలని, ఎంపిక చేసిన మండలాలలో మండల వ్యవసాయ అధికారులు నోడల్ అధికారిగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. మున్సిపాలిటీలు, గ్రామాలలో తాగునీటిఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మిషన్ భగీరథ తాగునీటిని ఇతర అవసరాలకు వాడవద్దని, ఒకవేళ ఎవరైనా ఆ విధంగా వాడినట్లయితే జరిమానా విధిస్తామని హెచ్చరించాలని కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ప్రత్యేక కలెక్టర్ నటరాజ్, ఇన్చార్జి డి ఆర్ ఓ వై. అశోక్ రెడ్డి,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# ఆశాలకు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని తహశీల్దార్ కు వినతి

**అర్హులందరికీ ప్రమాద భీమా, పీఎఫ్, ఈఎస్ఐ కల్పించాలి.. ఆశాలకు రూ.18వేలు చెల్లించాలి**

నాంపల్లి,మార్చి,17(ప్రజా జ్యోతి):
ప్రస్తుతం జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18వేలు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నాంపల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహశీల్దార్ దేవా సింగ్ కి సమస్యల మీద వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా పోరాటాలు నిర్వహించిన స్పందించలేదని వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశలకు పని భారం తగ్గించాలని పెండింగ్ లో ఉన్న కరోనా రిస్క్ అలవెన్స్ బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ కు ప్రమాద బీమా,పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రసూతి సెలవులు పైన సర్కులర్ ను వెంటనే జారీ చేయాలని ,హెల్త్ కార్డ్స్ ఇవ్వాలి ఆశాలకు జాబ్ చార్ట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్ష, కార్యదర్శులు రమావత్ కవిత, డి సునీత, తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు కోరె లలిత, శిర్ర మమత, మండల ఉపాధ్యక్షురాలు ఏ కవిత, సునీత, యాదమ్మ, రజిత, పద్మ,అరుణ, భాగ్యమ్మ, ఇందిరా, అండాలు, అంజమ్మ, సైదమ్మ, పద్మ, నాగమణి, విజయలక్ష్మి, యశోద, రేణుక, కౌసల్య, నీలిమ, తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మీయతకు, ఐక్యతకు క్రీడా సాంస్కృతిక పోటీలు

**దేశ చరిత్రలోనే కోదాడలో మొట్టమొదటిసారిగా విశ్రాంత ఉద్యోగుల క్రీడా పోటీలు**

**విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రావేళ్ళ సీతారామయ్య**

**హోరాహోరీగా కొనసాగుతున్న విశ్రాంత ఉద్యోగుల క్రీడా పోటీలు**

**ఆరు పదుల వయసు దాటినా... క్రీడల్లో హుషారుగా**

**హోరాహోరీగా క్యారమ్స్, చెస్, టెన్నికాయిట్, షటిల్, సాంస్కృతిక కళ పోటీలు**

కోదాడ టౌన్ ,మార్చి 17( ప్రజా జ్యోతి):
కోదాడలో జరుగుతున్న రాష్ట్రస్థాయి విశ్రాంత ఉద్యోగుల క్రీడా



సాహిత్య సంస్కృతిక పోటీలు ఆత్మీయతకు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. సోమవారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియం మైదానంలో రసవత్వంగా నడుస్తున్న క్రీడా సాంస్కృతిక పోటీలను వారు పర్యవేక్షించి మాట్లాడారు భారతదేశ చరిత్రలోనే కోదాడ లో మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రీడా సాంస్కృతిక సాహిత్య పోటీలు నిర్వహించడం చరిత్రలో మైలురాయిగా నిలుస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి ఆరుపదుల వయసు దాటిన యువకుల మాదిరిగా క్రీడల్లో పాల్గొనేందుకు భారీగా క్రీడాకారులు తరలివచ్చారన్నారు. క్రీడలు శారీరక వ్యాయామం మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. కాగా మంగళవారం క్యారమ్స్ చెస్ టెన్నికాయిట్ షటిల్ నడక పోటీలు సెమీఫైనల్ దశకు చేరుకున్నాయి రేపు మధ్యాహ్నం వరకు ఫైనల్స్ ముగించుకొని బహుమతి ప్రధానోత్స కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రతిభకు వయసు అడ్డం రాదని క్రీడల్లో విశ్రాంత ఉద్యోగులు ప్రతిభను కనిపరిస్తూ చూపరు లను ఆకట్టుకుంటున్నారు.





ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుదర్శన్ రెడ్డి బొల్లు రాంబాబు, యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, అక్కిరాజు వెంకట్రావు, విద్యాసాగర్ రావు, భ్రమరాంబ, రఘు, ఓరుగంటి రవి తదితరులున్నారు.

## ఎండిన వరి పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించాలి

**పంట రుణమాఫీ చేయాలి**

**విత్తనాలు ఉచితంగా సరఫరా చేయాలి**

**నష్టపరిహారంగా రూ.30వేలు చెల్లించాలి**

**కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వాసిపాక ముత్తి లింగం**

నాంపల్లి,మార్చి,17(ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం పల్లేటి వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు. సోమవారం నాంపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎండిపోయిన వరి పంట సాగు రైతులని రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం కింద రూ.30వేలు చెల్లించి ఆదుకోవాలన్నారు. ప్రైవేటు అప్పులు తెచ్చి, ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పంట పొలాలు అధిక ఉష్ణోగ్రతలకు బోరు బావులు ఎండిపోవడంతో నీళ్లు లేక పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో వ్యవసాయ, రెవెన్యూ అధికారులు గ్రామాలను సందర్శించి పంటల వారీగా, రైతులకు నష్టపరిహారం అంచనా వేసి నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని, నష్టపోయిన రైతులందరికీ పంట రుణమాఫీ చేయాలని, తిరిగి విత్తనాలు ఉచితంగా సరఫరా చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తదనంతరం తెలంగాణ రైతు సంఘం నాంపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా అందుగుల రాములు, కార్యదర్శిగా పల్లేటి వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా దండిగా శంకరయ్య, సహాయ కార్యదర్శిగా వాసిపాక ముత్తయ్య, మరో ఆరుగురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొమ్ము లక్ష్మయ్య, సైదులు, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.




## సుధాకర్ పివిసి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్ ల పంపిణీ

తుంగతుర్తి, మార్చి 17, (ప్రజా జ్యోతి):
సుధాకర్ పివిసి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల ప్యాడ్లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయం అని ప్రధానోపాధ్యాయులు శ్రవణ్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గొట్టిపర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో సుధాకర్ పివిసి సహకారం తో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు అందజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సుధాకర్ పివిసి వారు పరీక్ష ప్యాడ్ లు అందజేయడం అభినందనీయం అన్నారు.విద్యారంగంలో అక్షర ఫౌండేషన్ చేసే సేవలను కొనియాడారు. కార్యక్రమం లో ఫౌండేషన్ ఉపాధ్యాయక్షులు నరాల తిరుమల రెడ్డి ఉపాధ్యాయులు యాకన్న, పుల్లయ్య, సుజాత, శ్రీదేవి, రమేష్, వెంకట రెడ్డి, సురేందర్, బ్యూలా, కిరణ్, మమత పాల్గొన్నారు.



# ప్రజల సౌకర్యార్థం ఆరోగ్యశ్రీ సేవలు

సిద్దిపేట ప్రజాజ్యోతి:
ప్రజల సౌకర్యార్థం సిద్దిపేట పీపుల్స్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేయమని ఆసుపత్రి వైద్యులు కిషన్, మేనేజింగ్ డైరెక్టర్ తిరుపతి తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పీపుల్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో



వారు మాట్లాడారు. ప్రస్తుతం న్యూరో సర్జరీ, న్యూరాలజీ క్రిటికల్ కేర్ ,యూరాలజీ, పల్మోనోలజీ ,నెఫ్రాలజీ, కార్డియాలజీ సేవలు ఆరోగ్యశ్రీలో అందుబాటులో ఉన్నాయన్నారు. త్వరలో ఆర్తో, జనరల్ సర్జరీ ఆరోగ్యశ్రీ సేవలు కూడా అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. హైదరాబాద్ లాంటి మహానగరాలలో ఉండే కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా సౌకర్యాలు కల్పించామని, వెంటిలేటర్ సౌకర్యం కూడా కల్పించామని తెలిపారు. ఈ సదవకాశాన్ని సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు అందరూ సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలలో వైద్యులు పున్నం చందర్,దీపక్ జాదవ్,నిరంజన్ రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే బిసిల అభివృద్ధి

– బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్

జగదేవపూర్: మార్చి17(ప్రజాజ్యోతి)
దేశంలో అన్ని వర్గాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరిశంకర్ పేర్కొన్నారు. సోమవారం జగదేవపూర్ మండలం కొండపోచమ్మ ఆలయ ఆవరణలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గొల్ల, కురుమ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా నూతనంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ కు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే బీజేపీ పార్టీతోనే



సాధ్యమవుతుందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సబ్బండ వర్గాల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీలకు పెద్దపీట బీజేపీతోనే సాధ్యమవుతుందని, బిజెపి పార్టీలో బీసీలకు పెద్దపీట వేస్తున్నారని బీసీలంతా ఐక్యంగా ఉండాలని కోరారు. జిల్లాలో బిజెపి బలోపేతానికి సైనికుడిగా పని చేస్తానని, గొల్ల, కురుమ, బీసీల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకపోయి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఐలయ్య యాదవ్, సంఘం నాయకులు భాస్కర్, నర్సింలు, కరుణాకర్, రాజు, యాదగిరి, రాములు, రమేష్, బిక్షపతి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

జగదేవపూర్:మార్చి17(ప్రజాజ్యోతి):
మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన హౌస్ వైరింగ్ ఎలక్ట్రిషన్ కొడకండ్ల సాయికిరణ్ గత ఎనిమిది రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే.



సోమవారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ సిద్దులు ఆధ్వర్యంలో యువకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం 50కేజీల బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సిద్దులు మాట్లాడుతూ.. అందరితో కలుపుగోలుగా ఉండే సాయికిరణ్ మరణించడం బాధాకరం అన్నారు. మిత్రుని కుటుంబానికి తమవంతుగా అందుకోవడానికి ఎంతోకొంత సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు ఉన్నారు.

## శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో పుల్లూరు బండ త్రికుటేశ్వరాలయంలో కోటి తలంబ్రాల దీక్ష

### రామకోటి రామరాజు కృషికి ఘన సన్మానం

రాయపోల్ మార్చి 17 ప్రజా జ్యోతి
భద్రాచల దేవస్థాన సీతారాముల కల్యానానికి గోటి తలంబ్రాలు అందించాలని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ శ్రీకారం చుట్టింది. గత 26సంవత్సరాల ఆధ్యాత్మిక కృషి, పట్టుదలను గుర్తించి భద్రాచల దేవస్థాన గోటి తలంబ్రాల కార్యక్రమం ముచ్చటగా మూడో సారి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు 250కిలోల వడ్లను అందించారు.



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రామకోటి రామరాజు గారు గ్రామ, గ్రామాన తిరిగి లక్షల మంది భక్తులచే గోటి తలంబ్రాలు ఓలిపిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం నాడు సిద్దిపేట మండలం పుల్లూరు బండ త్రికుటేశ్వర దేవాలయంలో కోటి తలంబ్రాల దీక్ష పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇందులో 100మందికీ పైగా భక్తులు పాల్గొని 3గంటలపాటు రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి రామకోటి రామరాజు గారికి అక్కడే అందజేషి రామభక్తిని చాటుకున్నారు. మేము భద్రాచల వెళ్ళలేకున్న మా తలంబ్రాలు వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి అద్భుత అవకాశం కల్పించినందుకు ఆలయ నిర్వాహకులు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బాలకిషన్, భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వి మాటలెక్కువ..చేతలు తక్కువ

– మాజీ వైస్ ఎంపిపి, బిఆర్ఎస్ నేత మంద బాల్ రెడ్డి

మర్కూక్ మార్చి 17(ప్రజాజ్యోతి )
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని, కాంగ్రెస్ అంటేనే కరువుకు చిరునామా అని బిఆర్ఎస్ నేత, మాజీ వైస్ ఎంపిపి మంద బాల్ రెడ్డి ఆరోపించారు. సోమవారం మర్కూక్ లో విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆరోపించారు.



సీఎం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు గాలికి వదిలి గాలి మాటలతో పబ్బం గడుపుతుందని విమర్శించారు. గ్రామ పంచాయతీలకు నిధులు లేక కార్యదర్శిలకు నిర్వహణ భారంగా మారిందని, కార్యదర్శిలు అప్పులు చేసి పనులు చేయాల్సిన పరిస్థితి దాపురించిందని వాపోయారు. ట్రాక్టర్లకు డీజిల్ లేక చేత్త సేకరణ సరిగా చేయడం లేదని, దీంతో ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒకసారి కూడా పంటలు ఎండలేదని, పచ్చని తెలంగాణ కేసీఆర్ చేశారని గుర్తు చేశారు. పచ్చని తెలంగాణ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కరువు తెలంగాణగా మారుతుందని వివరించారు. రైతు భరోసా కొంతమంది రైతులకు ఇచ్చి చేతులు దులుపుకున్నారని , రైతు ప్రభుత్వం అంటూ కాంగ్రెస్ నేతలు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రైతు ప్రభుత్వం కాదని రాబంధుల ప్రభుత్వమని ఆరోపించారు. అడబిడ్డల పెళ్లికి తులం బంగారం ఇస్తామని చెప్పి నేటికి ఒక అడబిడ్డకు కూడా బంగారం అందించిన పాపాన లేదన్నారు. మహిళలను కోటీశ్వర్లను చెస్తామని మాటలే తప్ప చేసింది లేదన్నారు. కరెంటు సమస్యలు ప్రారంభం అయ్యాయని, రైతులకు మళ్లీ పంటపొలాల కాడ కరెంటు కోసం కవాలి ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ కట్టిన మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ప్రాజెక్టు కట్టింది లేదని, కనీసం కాల్వలు పూర్తి చేయడం లేదని , దీంతో గ్రామాల్లో చెరువు, కుంటలకు బోసిపోతున్నాయని ఆరోపించారు. పొద్దున లేచినప్పటి నుండి రాత్రి వరకు నోరు తెరిస్తే అబద్దాలు తప్ప నిజాలు చెప్పింది లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమని, చేతల ప్రభుత్వం కాదన్నారు. ప్రజా వ్యతిరేకతను గుర్తించే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదని విమర్శించారు.

# అక్షర జ్ఞానంతోనే మహిళల చైతన్యానికి నాంది

–దళిత ఆదివాసి లేడీ ఎంటర్ ఫెన్యూర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి. ఎన్ రత్న.

రాయపోల్ మార్చి 17 ప్రజా జ్యోతి
అక్షర జ్ఞానంతోనే మహిళలు చైతన్యవంతులు అవుతారని ఆడపిల్లలు అందరూ చదువుకొని అందరూ ఎదగాలని సమాజంలోని పురుషులతో పాటు అన్ని రంగాలలో రాణించాలని దళిత ఆదివాసి లేడీ ఎంటర్ ఫెన్యూర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి.ఎన్. రత్న, విద్యావేత్త డా. కొరవి వినయకళ అన్నారు. ఆదివారం స్ఫూర్తి భవన్ ఖైరతాబాద్, హైదరాబాద్ లో ఆదర్శ సేవా సమితి ఎన్జీవో ఆధ్వర్యంలో సుధామాల అంజలి కుమారి అధ్యక్షతన ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న మహిళలకు సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు పుట్టినప్పటి నుండి అనేక అవమానాలకు, దాడులకు, అత్యాచారాలకు గురవుతున్నారని మహిళలు అంటేనే బానిసలుగా చూస్తున్న ఈ దేశంలో మహిళా సాధికారత సాధిస్తేనే మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రతినిత్యం మహిళలపై దేశవ్యాప్తంగా ఎన్నో దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని రోజు రోజుకి మహిళల పట్ల హింస పెరిగిపోతుందని మహిళలకు రక్షణ కరువైందన్నారు. లింగ వివక్ష లేకుండా స్త్రీ పురుషులకు సమాన హక్కులను కల్పించి స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించే విదంగా చూస్తే మహిళలు అన్ని రంగాలలో పురుషులతో పాటు సమానంగా అభివృద్ధి చెందగలుగుతారు. మహిళలంటేనే చిన్న చూపు చూస్తూ కేవలం పురుషులకు సేవ చేయడానికి, ఇంటి పని, పిల్లల ఆలన పాలన చూసుకోవడానికి పరిమితం చేస్తున్నారు.భారతదేశ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా డా. బి.ఆర్ అంబేద్కర్ పార్లమెంటులో పురుషులతోపాటు సమానంగా మహిళలకు హక్కులు కల్పించాలని హిందూ కోడ్ బిల్లు ప్రవేశపెడితే మహిళల అభివృద్ధిని, మహిళ సాధికారత జీర్ణించుకోలేక ఆ బిల్లు వీగిపోయేటట్లు అప్పటి రాజకీయ




నాయకులు చేయడం బాధాకరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకువచ్చిన మహిళలపై దాడులు మాత్రం అరికట్టలేకపోతున్నారు. మహిళ సాధికారత సాధించి పురుషులతో పాటు సమానంగా చూసిన రోజే నిజమైన మహిళ దినోత్సవం అన్నారు. టి యు జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, కళాకారుడు డోలక్ యాదగిరి వేముల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు

- గోదావరి నీళ్లు అందించాలని డిమాండ్
- రోడ్డునుదిగ్బంధం చేసిన రైతాంగం – పోలీసుల రంగ ప్రవేశం
- చెరుకు శ్రీనివాస్ రెడ్డి హామీతో ఆందోళన విరమణ

రాయపోల్. మార్చి 17 ప్రజా జ్యోతి:
తలపున గోదావరి నీళ్లు వస్తున్నప్పటికీ తమ పంట పొలాలకు నీరు రావడంలేదని మెదక్ జిల్లా చేగుంట మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు దౌల్తాబాద్ మండలం ఇందుప్రియల్ చౌరస్తాలోని రామయంపేట కెనాల్ వద్ద సోమవారం రోడ్డుపై టెంట్లు వేసి బైఠాయించి సాగు నీటి కోసం పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.
చేగుంట- గజ్వేల్ ప్రధాన రహదారి కిలోమీటర్ల పొడవున్న వాహనాలు ఎక్కడెడక్కడ నిలిచిపోయాయి. చేగుంట మండలంలోనిపోతన్ పల్లి,పోతంశెట్టిపల్లి, మక్కరాజుపేట, చందాయిపేట , కసాన్ పల్లి, దౌల్తాబాద్ మండలం మాచిన్ పల్లి తదితర గ్రామాలకు చెందిన 500 మంది రైతులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రోడ్డుపై బైఠాయించి తమ పంట పొలాలకు గోదావరి ద్వారా సాగునీరు అందించి తన పంటలను కాపాడాలని రైతులు డిమాండ్ చేశారు. నాయకులు, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు తమ బాధలను దృష్టిలో పెట్టుకొని పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయా గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు పార్టీలకు అతీతంగా రోడ్డుపై టెంట్ వేసుకొని బైఠాయించడంతో కిలోమీటర్ల పొడవునా వాహనాలు ఎక్కడికి అక్కడ నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న తొగుట సిఐ లతీఫ్, ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ లు సంఘటనా స్థలానికి చేరుకొని రైతులను సముదాయించారు. తమకు కాలువల ద్వారా నీరు అందించేందుకు అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యను పరిష్కరించాలని రైతులు పేర్కొన్నారు. రైతుల డిమాండ్లను సామరస్యంగా పరిష్కరించే విధంగా కృషి చేస్తామని సీఐ రైతులకు సూచించారు. దీంతో రైతులు రోడ్డుపైనే బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.
రామాయంపేట కెనాల్ ద్వారా చేగుంట మండలంలోని పలు



గ్రామాలకు గోదావరి సాగునీరు అందించే విధంగా కృషి చేస్తామని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. సాగు నీరు కోసం రోడ్డుపై రైతులు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకొని ఆయన ఇందుప్రియల్ చౌరస్తా లో ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు వెళ్లి వారి బాధలను విన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు చేపడుతున్న ఆందోళన న్యాయమేనని, కానీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అన్ని గ్రామాలకు సాగు నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎప్పటికీ సాగునీరు వచ్చే విధంగా వచ్చే సంవత్సరం జనవరి కల్లా రైతులు ఆగాల్సి ఉంటుందని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం రైతులతో కలిసి రామాయంపేట కెనాల్ కాలువను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, రైతులతో పాటు ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

## సిఐటియు ఆధ్వర్యంలో తహసీల్దార్ బాల శంకర్ కు వినతి పత్రం

జహీరాబాద్, మార్చ్ 17( ప్రజా జ్యోతి న్యూస్ )
కోహిర్ ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని గత మూడు సంవత్స రాల నుండి పెండింగ్ లో ఉన్న డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ బాల శంకర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 17,19, 21, 24 తేదీలలో ఆశల హక్కుల సాధన కోసం కార్యక్రమాలు చేయడం జరుగుతుంది అన్నారు. అధికారులు ఈ నెల 17 నుండి 30 వరకు సర్వేలు చేయాలని ఆశ వర్కర్లకు ఒత్తిడి చేయడం జరుగుతుంది సిఐటి యు కోరేది ఒకటే పెండింగ్ డబ్బులు చెల్లించిన నెక్స్ట్ డే నే ఆశ వర్కర్లు కొత్త సర్వేలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. డబ్బులు వచ్చినాయి అని చెప్తున్నారు. తప్ప ఆశ వర్కర్ల అకౌంట్లోకి మాత్రం డబ్బులు వేయడం లేదని అన్నారు.మాటలు చెప్పడం కాదు చేతలు చేయండి అని అన్నారు దీంతోపాటు ఎగ్జామినేషన్ సెంటర్ గాని ఎలక్షన్ డ్యూటీలు కానీ చేపిస్తున్నారు కానీ డబ్బులు ఇవ్వట్లేదు ఇతర లక్షల రూపాయలు జీతం ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులకు మాత్రం డ్యూటీ డబ్బులు ఇస్తున్నారు ఆశ వర్కర్లు ఏం పాపం చేశారని ఇవ్వడం లేదు కాబట్టి ఇక మీదట ఎలక్షన్ డ్యూటీ గాని ఎగ్జామ్ డ్యూటీ గాని చెయ్యమని ఈరోజు ఆశ వర్కర్ల యూనియన్ తరపున ప్రభుత్వా నికి డిమాండ్ చేస్తున్నాం ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న డబ్బులు చెల్లిస్తేనే కొత్త సర్వేలు చేస్తాం లేదంటే చెయ్యమని ఆశ వర్కర్ యూనియన్ సిఐటియు తరపున ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం పూర్తి స్థాయిలో డబ్బులు చెల్లించే వరకు ఆశ వర్కర్లు అందరూ కొత్త సర్వేలు చేయ వద్దని అన్నారు పెండింగ్ డబ్బులు ఇవ్వ కుంటే రాబోయే రోజుల్లో ఉద్యమాలు సమ్మెలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ అధ్యక్షురాలు శివ లీల స్వరూప లక్ష్మి సునీత శారద సునీత రేణుక నాగలక్ష్మి నిర్మల సువర్ణ కల్పన అనురాధ సువర్ణ ప్రమీల నిరూప తదితరులు పాల్గొన్నారు.



## ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన తోటి స్నేహితులు

రాయపోల్ మార్చి 17 ప్రజా జ్యోతి.
రాయపోల్ మండల పరిధిలోని మంగాజ్ పల్లి ఎస్సీ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ రామ్మోల్ల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేసిన తోటి స్నేహితులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న 2001 - 20002 బ్యాచ్ కి చెందిన



స్నేహితులు తోటి స్నేహితుని కుటుంబాన్ని పరామర్శించి, 15,000/- వేల రూపాయలు, 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, శ్యామ్ రావు, జనార్ధన్, గ్రామస్తులు కొమ్ము కుమార్, కొన్నింటి నరసింహులు, ఎల్లం, గణేష్, రమేష్, ప్రసాద్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన దత్తగిరి.. ముగిసిన సంగీత్ దర్బార్

జహీరాబాద్, మార్చ్ 17( ప్రజా జ్యోతి న్యూస్ )
సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ దత్తగిరి క్షేత్రంలో తెలంగాణ ఉద్యమ గాయని రేలారే రేలా గంగా భక్తి పాటలతో దుమ్ము లేపింది. దత్తగిరి మహారాజ్ 46వ వార్షిక అమర తిథి సందర్భంగా ఆలయంలో రాత్రి ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి, సిద్దేశ్వరానంద గిరి జ్యోతి ప్రజ్వలన చేసి రాత్రి 10 గంటలకు సంగీత దర్బార్ ను ప్రారంభించారు. రేలారే గంగ బృందం సభ్యులు ఫోక్ సింగర్స్ జంగిరెడ్డి,సునీత, మల్లంపల్లి రాజు వారు నిర్వహించిన భక్తి జానపద గీతాలతో దత్తాత్రేయ స్వామి వారి భక్తులు మంత్ర ముగ్ధులయ్యారు. భక్తి పాటలతో దత్తగిరి ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆదివారం రాత్రి 10 గంటలకు



ప్రారంభమైన సంగీత దర్బార్ సోమవారం ఉదయం 6 గంటల వరకు కొనసాగింది. గంగా ఫోక్ సాంగ్స్ తో మహిళల భక్తులు స్టెప్పులు, కోలాటలు వేశారు. అనంతరం నారాయణఖేడ్, బీదర్, జహీరాబాద్, ప్రాంతాల నుంచి వచ్చిన సంగీత కళాకారులతో భజన సంకీర్తనలు కొనసాగాయి. వేడుకలను తిలకించేందుకు హైదరాబాద్, సంగారెడ్డి, నారాయణఖేడ్, బీదర్, జహీరాబాద్, ప్రాంతాల భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ అల్లాడి వీరేశం, విశ్వ మాను ధర్మ ప్రచారం నాయకులు శేరి నర్సింగ్ రావు, రాజు పాటిల్ గ్రామస్తులు తమ ఏర్పాటు చేశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఝరాసంగం పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రాచన్న పటేల్ మృతి

జహీరాబాద్, మార్చ్ 17( ప్రజా జ్యోతి న్యూస్ )
ఝరాసంగం మండల పరిధిలోని కప్పాడ్ గ్రామ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రాచన్న పటేల్ కప్పా డ్ గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. సాయకాలం వాకింగ్ కోసం వెళ్లి వస్తుండగా ఈ సంఘంటానా జరిగింది అని స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకోన్న డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశం, కేతకి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహా గౌడ్ లు ఆస్పత్రి కి వెళ్లి పరామర్శించారు. అయన మృతి చెందడంతో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



## తక్షణమే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించలి

### తక్షణమే అమలులోకి తీసుకురావాలి అబ్రహం మాదిగ

జహీరాబాద్, మార్చ్ 17( ప్రజా జ్యోతి న్యూస్ )
ఎస్సీ వర్గీకరణను అన్ని ఉద్యోగ నోటిఫికేషన్ లకు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ ఝరాసంగం మండల అధ్యక్షులు మైకల్ మాదిగ ఆధ్వర్యంలో జహీరాబాద్ తహసీల్దార్ ముందు జరుగుతున్న దీక్షను మ్యాతరి.రమేష్ నేషనల్



హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు, వై.అశోక్ కుమార్ మాజీ సర్పంచ్ కృష్ణాపురం లు పూలమాలలు వేసి ప్రారంభించడం జరిగింది. అబ్రహం మాదిగ, ఉల్లాస్ మాదిగలు మాట్లాడుతూ వెంటనే ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు వర్గీకరణ వర్తింపజేసేలా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వివేక్ వెంకటస్వామి నేతృత్వంలో మాల ప్రజాప్రతినిధులు మాల మహానాడు నాయకులు ముఖమంత్రిని కలిసి ఎస్సీ వర్గీకరణ అడ్డుకోవడానికి నేటికీ కుట్రలు చేస్తుండడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.ఇప్పటికే 70 ఏళ్లుగా ఎస్సీ ఉద్యోగాలన్నీ ఏకపక్షంగా దోచుకున్న మాలలు ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ జరగకుండా చేసి ఉద్యోగాలన్ని దోచుకు పోవాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమల్లో లేకపోతే ఉద్యోగా ల్లో మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగు తుందనే విషయం రేవంత్ రెడ్డి గారికి స్పష్టంగా తెలుసు అయినప్పటికీ మాదిగ లకు అన్యాయం చేయాలని చూస్తే మాదిగలు ఊరుకోరని అన్నారు.ఎస్సీ వర్గీకరణ జరిగేంతవరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ ఝరాసంగం మండల నాయకులు తరుణ్, సంసోను, నాగేష్, వినయ్, ప్రవీణ్, వినోద్, అభిషేక్, సందీప్, దయానంద్, నరేష్ మాదిగలు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 54 దరఖాస్తులు

- జిల్లాలో వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు
- ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు
- కలెక్టరేట్కు వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం
- మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి మార్చ్ 17 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** ఈ వేసవిలో జిల్లాలోని వివిధ గ్రామాలలో తాగునీటి సమస్య తరలిత్తకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 54 మంది వివిధ సమస్యలపై దరఖాస్తులను అధికారులకు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం ముగిసిన తర్వాత కలెక్టర్ అధికారుల నిర్దేశించి మాట్లాడారు. గ్రామస్థాయిలో చేతి పంపులు, పబ్లిక్ వాటర్ సప్లై సిస్టం , మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతను నిరంతరం పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు శుద్ధమైన తాగునీరు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిని అధికారులు నిరంతరం పరీక్షలు నిర్వహించాలన్నారు. పంచాయితీ రాజ్ అధికారులు, మునిసిపల్ అధికారులు, %ష్ట్రఇఇ% అధికారులు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా భూగర్భ జలాల అడుగంటి తాగునీటి సమస్య ఏర్పడితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్కు వివిధ సమస్యలపై వచ్చే ప్రజలకు వేసవి తాపానికి ఇబ్బంది పడకుండా స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కలెక్టరేట్ ప్రాంగణంలో అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డిఆర్ఓ పద్మజ రాణి, జడ్పీసీఈఓ జానకి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 17(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని షాపూర్ నగర్లో జమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజ కవర్గం ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. నియోజవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యల పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...నియోజకవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యలను సత్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అంటేనే సంక్షేమం,కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి,కాంగ్రెస్ అంటేనే జీవన ఉపాధికల్పన అన్నారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, యువజన నాయకులు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## నిరుపేదల పెన్నిధి... సీఎం సహాయ నిధి

మాజీ డిప్యూటీ మేయర్



**కుత్బుల్లాపూర్, మార్చ్ 17(ప్రజా జ్యోతి) :** నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన 37,500/- రూపాయల విలువగల "సీఎం సహాయనిధి" శివాని, (రామచంద్రం) లబ్ధిదారులకు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్,సీనియర్ నాయకులు రవి కాంత్ చేతుల మీదుగా చెక్కును పంపిణీ చేశారు.

## యాదవ మహాసభ కార్యదర్శిగా చిన్నాల శ్వేతా యాదవ్



**సికింద్రాబాద్ /కంటోంమ్నెట్ 18 (ప్రజా జ్యోతి :** అఖిలభారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా బోయిన్ పల్లి కి చెందిన చిన్నాల శ్వేతా యాదవ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం బోయినపల్లి డైమండ్ పాయింట్ ఏషియన్ పెయింట్ కాలనీ; లోని; ఆమె నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ .. అఖిలభారత యాదవ మహాసభ లో కార్యదర్శిగా తనకు అవకాశం కల్పించినందుకు సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా అఖిల భారత యాదవ మహాసభ మహిళా విభాగాన్ని బలోపేతం చేయడమే తన లక్ష్యమని అన్నారు.వైద్యురాలిగా విధులు నిర్వహిస్తూనే తెలంగాణ వ్యాప్తంగా వెనుకబడిన యాదవ మహిళలలో చైతన్యం తీసుకురావడమే ధ్యేయంగా పని చేస్తానని అన్నారు. తెలంగాణలోని వివిధ జిల్లాలలో యాదవ మహిళలు వెనుకబడి ఉన్నారని వారిని విద్య,ఆర్థిక, రాజకీయ రంగాలలో ఉన్నత స్థాయికి తీసుకురావడంలో తన వంతు కృషి చేశానని రాబోయే రోజులలో ఆ సేవలు మరిన్ని చేస్తానని ;అన్నారు. తెలంగాణలోని గ్రామీణ మారుమూల ప్రాంతాలలో యాదవ మహిళల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. తన సామాజిక వర్గం లో వెనుకబాటుకు గురైన మహిళలను గుర్తించి చైతన్య పరచడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీందర్ యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర యాదవ మహాసభ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ లు పాల్గొన్నారు.

## వికారాబాద్లో ఎన్సిసి యూనిట్ను ఏర్పాటు చేయండి

- చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి
- కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్తో కలసిన ఎంపీ



**పరిగి, మార్చి 17 (ప్రజాజ్యోతి) :** చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఎవ్ సిసి యూనిట్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం న్యూఢిల్లీ సౌత్ బ్లాక్ లో రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ తో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు, బిజెపి పార్లమెంటరీ పార్టీ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమావేశమయ్యారు. మారుమూల ప్రాంతమైన తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్, చేవెళ్ల నియోజకవర్గ విద్యార్థిని, విద్యార్థులకు ఎన్ సిసి యూనిట్ ను వికారాబాద్ లో ఏర్పాటు చేయడం వల్ల ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. అనేకమంది విద్యార్థిని విద్యార్థులు ఈఎన్సిసి ద్వారా క్రమశిక్షణ అలాగే దేశభక్తి భావనతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో కూడా రిజర్వేషన్ పొందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఎం.పి వివరించారు. జూలై నెల 2024 లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వికారాబాద్ లో ఎన్ సిసి యూనిట్ ఏర్పాటు కోసం లేఖ రాయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించిందని ఎంపీ చెప్పారు. వికారాబాద్ మునిసిపల్ పరిధిలో ఉన్న శ్రీ అనంత పద్మనాభ స్వామి కళాశాల ప్రాంగణంలోనీ భవనంలో, ఈ యూనిట్ ఏర్పాటు చేయడానికి కళాశాల యాజమాన్యం కూడా సంసిద్ధత వ్యక్తం చేసి, తెలంగాణ - ఏపీ రాష్ట్రాల ఎన్ సిసి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కు లేఖ రాసిందని ఎం.పి తెలిపారు. కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి కూడా ఈ యూనిట్ ఏర్పాటు చేయడానికి సానుకూలంగా స్పందించడంతో చిరకాలంగా ఎదురుచూస్తున్న వికారాబాద్ ప్రాంత వాసుల కల నెరవేరుతుందని ఎం.పి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆశాభవం వ్యక్తం చేశారు.

## పాఠశాల విద్యార్థుల్లో సృజనాత్మక నైపుణ్యాలను వెలికి తీయడానికి క్విజ్ పోటీలు ఎంతో ఉపయోగపడతాయి

శిక్షణ ఫౌండేషన్ మెంటర్ చిరంజీవి



**ధారూర్ మర్చి 17(ప్రజా జ్యోతి) :** మండలం పరిధిలోని వివిధ పాఠశాలలో శిక్షణ ఫౌండేషన్ నిర్వహించినటువంటి క్విజ్ పోటీలను కేరెల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించినటువంటి క్విజ్ పోటీలకు వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.అందులో ప్రథమ స్థానంలో ఎంపీపీ ఎస్ ఏబ్బనూర్ ద్వితీయ స్థానంలో పాఠశాల ఎంపీపీఎస్ హరిదాస్ పల్లి తృతీయ స్థానంలో పాఠశాల అల్లిపూర్ వివిధ పాఠశాలలా నుండి వచ్చిన విద్యార్థులకు బేసిక్స్ లెవెల్స్ పెంచడం కోసం ఈ శిక్షణ ఫౌండేషన్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు శిక్షణ ఫౌండేషన్ గురించి మాట్లాడుతూ...... ఇలాంటి పోటీలు నిర్వహించడం విద్యార్థులలో సృజనాత్మక మైనటువంటి తెలివిని విద్యలో నైపుణ్యాలను విద్యార్థుల యొక్క స్థాయిలను తెలుసుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందని మరిన్ని ఇలాంటి పోటీల నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని అలాగే శిక్షణ ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చెన్నయ్య, శిక్షణ ఫౌండేషన్ సీనియర్ చిరంజీవి, మల్లేష్, రాజేందర్, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడికి రావలసిన గ్రాడ్యుయేట్ ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



**కూకట్ పల్లి, మార్చి 17 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం ప్రశాంత్ నగర్ ఇండస్ట్రీ ఏరియాలో "క్వాలిటీ ఇంజనీరింగ్ కంపెనీ"లో బాబర్ సింగ్ యాదవ్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల క్వాలిటీ ఇంజనీరింగ్ కంపెనీలో విధులు మానేశాడు. బాబర్ సింగ్ యాదవ్ అనే కార్మికుడికి గ్రాడ్యుయేట్ 50,000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన కార్మికుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి బాబర్ సింగ్ యాదవ్ కు రావలసిన గ్రాడ్యుయేట్ 50,000/- వేల రూపాయలు ఇప్పించాడు. కార్మికుడు బాబర్ సింగ్ యాదవ్, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్కు కృతజ్ఞతలు తెలిపిన పాలిటెక్నిక్ విద్యార్థినిలు

కళాశాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు కేటాయించడం పట్ల హర్షం





**సంగారెడ్డి, మార్చ్ 17 ప్రజా జ్యోతి ప్రతినిధి :** సంగారెడ్డి పాలిటెక్నిక్ కళాశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులు కేటాయించినందుకు విద్యార్థులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ను, సంగారెడ్డి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి .పి. జానకి దేవి, ఆధ్వర్యంలో విద్యార్థులు కలిసి అభినందనలు తెలిపారు. సిఎస్ఆర్ నిధులతో కళాశాలలో సిసి రోడ్డు నిర్మాణం, తాగునీటి సౌకర్యానికి ఆర్వో ప్లాంట్ నిర్వహణ, అభివృద్ధికి నిధులు ఇచ్చినందుకు విద్యార్థులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళాశాలలో మౌలిక వసతులు ఏర్పాటు తో మెరుగైన విద్యా వాతావరణాన్ని అందిస్తాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ప్రయోజనకరమైన ప్రతి అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకుని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి, ఈఈ, ఈ సెక్షన్ వి. ఇందిరా ప్రియదర్శిని. జనరల్ సెక్షన్ హెచ్ఓడి.ఎస్ ఎన్ పద్మావతి ఈసీ సెక్షన్ ఇంచార్జ్ హెచ్ఓడి. విద్యాసాగర్. డిపార్ట్మెంట్ మరియు. హాస్టల్ ఇన్చార్జ్. %ఔ%.శ్రీనివాస్ గౌడ్.%ఖ%. జగదీశ్వర్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఇంకెంత మంది సామాన్యులు మోసపోయాక ప్రభుత్వ భూములను కాపాడుతారు

ప్రజావాణిలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 17(ప్రజా జ్యోతి) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో నేడు సిపిఐ నియోజకవర్గ బృందం కలెక్టర్ గౌతమ్ పొట్రు కలిసి గాజులరామారంలో మరియు కుత్బుల్లాపూర్ మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల కబ్జాల గురించి వివరించి గత ప్రభుత్వ హాయంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా అయిందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ కబ్జాల నుండి ప్రభుత్వ భూములను కాపాడుతానని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరన్నర అయినప్పటికీ గాజులరామారంలో జరిగిన కబ్జాల పైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల తిరిగి సర్వేనెంబర్ 307, 326 342, 329 లలో భూకబ్జాలు మొదలయ్యాయని వీటి వల్ల సామాన్య ప్రజలు మోసపోతున్నారని దీనికి కారణం రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లే ఈ కబ్జాలు నేటికీ కొనసాగుతున్నాయని, కబ్జాలను అరికట్టాలంటే ముందుగా కబ్జాదారుల పైన క్రిమినల్ చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూములను కాపాడడానికి చుట్టు ఫెన్సింగ్ వేయాలని కలెక్టర్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఒకవేళ కబ్జాలను అరికట్ట లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని వాళ్లకు భూమి ఇస్తానని హామీ ఇచ్చిన మేరకు మేం పేద ప్రజలను డబ్బు లేని వారిని సమీకరించి కలెక్టర్ వారి వివరాలను ఇస్తామని వాళ్లకైనా ప్రభుత్వ భూమిని కేటాయిస్తే ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని,అదేవిధంగా పేద ప్రజలు కూడా సంతోషపడతారని కావున దీనిపైన ఏదో ఒక రకమైనటువంటి చర్యలు కచ్చితంగా తీసుకోవాలని వారు కలెక్టర్ ని డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వ భూములను కాపాడేంతవరకు సిపిఐ పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కచ్చితంగా ఆ ప్రభుత్వ భూముల సంరక్షణ కోసం అతి త్వరలో చర్యలు తీసుకుంటామని,చుట్టూ ఫెన్సింగ్ వేస్తామని అవి కచ్చితంగా ప్రభుత్వం ఆధీనంలో ఉంటాయని అనవసరంగా ప్రజలు కబ్జాదారుల మాటలు విని లక్షలు ఇచ్చి స్థలాలు తీసుకొని మోసపోవద్దని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, మండల సహాయ కార్యదర్శి నరసింహా రెడ్డి, కోశాధికారి సదానంద్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు ఇమామ్, జంబులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



**శేరిలింగంపల్లి, మార్చ్ 17 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ఆదర్శనగర్,లో ప్లాట్ నెం. 53, స. నెం. 58/1లో మిరియాల ప్రీతం నిర్మించిన అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని 'ప్రజావాణి'లో జోనల్ కమీషనర్కు ఫిర్యాదు చేసిన 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి. స్టేటస్కోలో నిర్మాణం చేస్తున్న సందర్భంలో కంటెంప్ట్ కూడా ఫైల్ చేసినా బిల్డర్ బాజాప్తా నిర్మాణం చేశాడని కసిరెడ్డి భాస్కరరెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. సెల్లార్, అనేక ఫ్లోర్లు నిర్మించడంతో పాటు 53 గజాలు అదనంగా కబ్జా చేశాడనే విషయం టౌన్ ప్లానింగ్ దర్యాప్తులో తేలిందని వెంటనే చర్యలు తీసుకోవాలని 'జనం కోసం' డిమాండ్ చేసింది. హోటల్ పేరు పెట్టి హోటల్ నడుపడం లేదని, కోర్టు కేసు దృష్ట్యా అలా నడుపుతున్నట్టు ఫేక్ హోటల్ సృష్టించాడని 'జనం కోసం' జోనల్ కమీషనర్ కు ఫిర్యాదు చేసింది. వెంటనే ఈ అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేయాలని 'జనం కోసం'అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి జోనల్ కమీషనర్ ను డిమాండ్ చేశారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- అవగాహన ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, మార్చి 17 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ప్రతిఒక్కరు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుతూ చెత్తను రోడ్లపై వేయకూడదని సూచిస్తూ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జీహెచ్ఎంసీ, శానిటేషన్ అధికారి శ్రీనివాస్ రావు పారిశుధ్య సిబ్బంది తో కలిసి సోమవారం ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వారానికి ఒకసారైనా తనిఖీ చేసుకుని మీ ఇంటి పరిసరాలలో ఉన్న నీటి నిల్వలను తొలగించాలని అన్నారు. ముఖ్యంగా చెత్తను వీధుల్లోనూ, కాలువలోను, చెరువుల్లోనూ వేయకుండా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. పారిశు ధ్య కార్మికులకు సహకరించి, మీ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని రోగాల బారిన పడకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, పాండుగౌడ్, గుడ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, సయ్యద్, అగ్రవాసు, కైసర్, ఇస్మాయిల్, పోశెట్టిగౌడ్, వాలి నాగేశ్వరరావు, మహేష్, ఖలీమ్, రసూల్, రాజ్యలక్ష్మి, సౌందర్య, పుట్టం దేవి, జీహెచ్ఎంసీ అధికారులు శానిటేషన్ సూపర్వైజర్ మనోహర్ రెడ్డి, ఎస్.ఆర్.పి నాయక్, మల్లేష్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- మంచినీటి సమస్యపై జలమండలి జనరల్ మేనేజర్ను కలిసిన కార్పొరేటర్ సతీష్ గౌడ్



**బాలానగర్, మార్చి 17 (ప్రజా జ్యోతి) :** వేసవి కాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ జలమండలి అధికారులకు సూచించారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ లో వివిధ కాలనీ మరియు బస్తీలో పర్యటిస్తున్నప్పుడు ప్రజల నుంచి మంచినీటి సరఫరా విషయంలో లో ప్రెషర్ సమస్య ఉందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సోమవారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ జలమండలి జనరల్ మేనేజర్ ప్రభాకర్ ను కలిసి డివిజన్ లో గతంలో ఏ విధంగానైతే వాటర్ ప్రెషర్ తో వస్తుందో పైనుండి అదేవిధంగా డివిజన్ల వారిగా సప్లైలకు ఆటంకం లేకుండా లో ప్రెజర్ సమస్య రాకుండా సమస్యని పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు జనరల్ మేనేజర్ ప్రభాకర్ స్పందిస్తూ ఏజీఎం, మేనేజర్లతో చర్చించి సమస్య తలెత్తకుండా ప్రెషర్ తో కూడిన మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, సురేంద్ర నాయుడు, కిరణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనకు నిదర్శనం ప్రజా వాణి కార్యక్రమం

- ప్రజావాణి కార్యక్రమానికి భారీగా తరలివస్తున్న ప్రజలు,సత్వరమే సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న అధికారులు
- వి.జగదీశ్వర్ గౌడ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్



**శేరిలింగంపల్లి, మార్చ్ 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దిశనిర్ధేశంలో అధికారులు అభివృద్ధి,సమస్యల పరిష్కారమే ద్యేయంగా ముందుకు సాగుతున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్. సోమవారం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని హెచ్.ఎం.డబ్లు.ఎస్.ఎస్.బి కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గచ్చిబౌలి, కొండాపూర్, లింగంపల్లి, హాఫీజ్ పెట్ మరియు మాదాపూర్ డివిజన్ పరిధిలో తమ దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన మంజీర పైప్ లైన్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ పైప్ లైన్ పనులపై జీఎం, డిజిఎం ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు, బస్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా సంకటహర చతుర్థి పూజలు

ధర్మపురి (మార్చి 17)ప్రజా జ్యోతి :
జగిత్యాల జిల్లాలోని ప్రముఖ దేవస్థానం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలోని అనుబంధ





దేవాలయం అయిన శ్రీ రామలింగేశ్వర స్వామి సంకష్టహర వారి దేవస్థానంలో చతుర్థి సందర్భంగా దేవస్థానంలో గల గణపతికి గణపతి ఉపనిషత్ లతో అభిషేకం హారతి మంత్రపుష్పం కార్యక్రమములు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో దేవస్థానం ట్రస్ట్ బోర్డు అధ్యక్షులు జక్కు రవీందర్, కమిటీ సభ్యులు , సూపరింటెండెంట్ కిరణ్,వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ ,స్థానిక వేదపండితులు మధు రామ శర్మ,అర్చకులు విశ్వనాథ శర్మ,బొజ్జ సంతోష్ కుమార్ రాజగోపాల్, ద్యావళ్ల సాయికుమార్,అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## జగిత్యాల మ్యాంగో మార్కెట్ అధ్యక్షునిగా అమినోద్దీన్

జగిత్యాల టౌన్, మార్చి17, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా కేంద్రంలోని చల్ గల్ మ్యాంగో మార్కెట్ లో మ్యాంగో కమిషన్ ఏజెంట్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల మ్యాంగో కమిషన్ ఏజెంట్స్ 80 మంది సభ్యులు మ్యాంగో మార్కెట్ అధ్యక్షునిగా మహమ్మద్ అమినుద్దీన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అమినుద్దీన్ మాట్లాడుతూ మ్యాంగో మార్కెట్లో అభివృద్ధి పనులు కోసం అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి ఏ పని ఉన్న ముందు ఉండి సహకరిస్తానని తెలిపారు.

## నూకపెల్లి సరస్వతి దేవాలయం లో పదవ తరగతి విద్యార్థుల పూజలు

జగిత్యాల రూరల్, మార్చి17, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా లోని నూకపెల్లి అర్బన్ కాలనీలోని ధ్యాన జ్ఞాన సరస్వతి మాత ఆలయంలో పదవ తరగతి పరీక్షలు ఈ నెలలో ప్రారంభం అవుతున్న సందర్భంగా జిల్లాలోని చుట్టూ





పరిసర ప్రాంతాలలో చదువుతున్న విద్యార్థులు విచ్చేసి చదువుల తల్లి సరస్వతి దేవి వద్ద వారి వారి యొక్క హాల్ టికెట్స్ , పెన్నులు, ఎక్సమ్ పాడ్స్ అమ్మవారి పాదాల వద్ద ఉంచి పరీక్షలలో మంచి మార్క్స్ రావాలని టెన్షన్ లేకుండా పరీక్షలు జరగాలని మంచి మార్కులు పొంది మును ముందు ఉన్నతమైన చదువులు చదివి ముందుకు వెళ్లాలని ప్రత్యేకమైన పూజలు నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాత బంగ్లాకు కొత్త నిర్మాణ అనుమతులు

**మున్సిపల్ అధికారులపై చర్యలకై ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు**

జగిత్యాల్ టౌన్,మార్చి 17,(ప్రజాజ్యోతి)
జగిత్యాలలో గత పది ఏండ్ల క్రిందనే మున్సిపల్ అనుమతులు లేకుండానే మూడు అంతస్తుల భవనం నిర్మించారని దీనికి ఈ నెల మార్చి 1న కొత్తగా నిర్మాణం కోసం అనుమతులు ఇచ్చారని చర్యలు తీసుకోవాలని చిగుర్ల భగవాన్ రాజ్ అనే యువకుడు జిల్లా కలెక్టర్ గారికి



ఇచ్చిన ఫిర్యాదు లో కోరారు. ధర్మపురి రోడ్డులో 1వార్డులో సర్వే నెం. 62 లో ఏనుగుల రాజమల్లయ్య అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు మునిసిపల్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే 10సంవత్సరాల క్రితమే మూడు అంతస్తుల భవనాన్ని ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండానే నిర్మించారని పేర్కొన్నారు. ఇదివరకే నిర్మించి ఉన్న భవనానికి ఈ నెల మార్చి 1 2025న నూతన భవన నిర్మాణ అనుమతులను జగిత్యాల మున్సిపల్ ఇచ్చిందని పేర్కొన్నారు.ప్రభుత్వాన్ని మోసం చేసి, రోడ్డును ఆక్రమించిన రాజమల్లయ్య పై అవినీతి కి పాల్పడిన మున్సిపల్ అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని భగవాన్ రాజ్ కలెక్టర్ ను కోరగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులుపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని మరియు అధికారులను అవినీతికి ప్రేరేపించి త్రప్పుదోవ పట్టించిన ఏనుగుల రాజమల్లయ్య పై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారని తెలియజేశారు.

# త్యాగాలకు ప్రతీకారం రంజాన్ మాసం

– ఎన్ఎన్ వెల్ఫేర్ సొసైటీ అధ్వర్యంలో ఇఫ్తార్ విందు

కోరుట్ల, మార్చి 17 ప్రజాజ్యోతి ప్రతినిధి:
కోరుట్ల పట్టణంలో ఎన్ఎన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ కార్యాలయంలో రంజాన్ మాసం సందర్భంగా రోజ స్వీకరించిన వారికీ కోరుట్ల ఎన్ఎన్ వెల్ఫేర్ సొసైటీ తరపున ఉపవాసం ఉన్న మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు, సోదరులకు ఇఫ్తార్ విందు, మరియు భోజన వసతి ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా కోరుట్ల ఎన్ఎన్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ ఏఏ.అక్రమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితాన్ని, జీవిత గమనాన్ని పవిత్రంగా మర్చి మనసుకు ప్రశాంతతను ఇచ్చేదే రంజాన్ మాసం. మనసులోనే స్వర్గం అనుభూతిని కలిగించేది. ఈ నెల అందుకే ఈ నెలలో అల్లాహ మానవత్వం, పవిత్రతతో బతకాలి. కఠినమైన ఉపవాస దీక్షలు పాటించి పేదల ఆకలి బాధలు తెలుసుకునేలా చేసి పేదలకు సాయం చేసిన ప్రోత్సహిస్తుంది.





మీ పవిత్ర మాసం ప్రార్థనలు, దాన ధర్మాలు చేస్తూ ఆధ్యాత్మికతతో జీవించాలి అనిచెప్తుంటారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్వర్ సిద్దిఖీ, ముక్రం బైగ్, ఖలీల్, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నయీమ్, సుజాయిత్ అలీ, మసిఉద్దీన్ సలావుద్దీన్, మోసిన్, సాజిద్, ఆబిద్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సోగ్రాభి, ఇంతియాజ్, అక్రమ్,హుసైన్,రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన వ్యక్తిత్వమే విజయానికి మూలం

డా. అడ్డిగ శ్రీనివాస్, సైకాలజిస్ట్ మరియు వ్యక్తిత్వ వికాస శిక్షణ నిపుణులు

జగిత్యాల్ టౌన్,మార్చి17, (ప్రజాజ్యోతి)
తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో నేడు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) జగిత్యాల సెమినార్ హాలులో వ్యక్తిత్వ నిర్మాణానికై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు., కళాశాల ప్రిన్సిపల్ డా. కె. రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డా. అడ్డిగ



శ్రీనివాస్, సైకాలజిస్ట్ ముఖ్య వక్తగా విచ్చేసి విద్యార్థినులకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణను ఇవ్వడం జరిగింది. ఆయన మాట్లాడుతూ విలువలతో కూడిన వ్యక్తిత్వమే విజయానికి మూలమని మన మైండ్ సెట్ లో మార్పు తీసుకురావడం ద్వారా ఆశావహ ఫలితాలు సాధించవచ్చన్నారు. నెగటివ్ ఆలోచనలు ఉన్నవారు పరిస్థితులలో సమస్యలను చూస్తే పాజిటివ్ ఆలోచనా దృక్పథం ఉన్నవారు అవకాశాలను వెతుక్కుంటారన్నారు. అన్నింటిలో మంచి చెడులు ఉంటాయని, మనం ఎంచుకునే సరైన మార్గం వల్ల ఉత్తమ వ్యక్తిత్వ నిర్మాణం సాధ్యం అవుతుందన్నారు.అనంతరం తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్, ప్లేస్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఐ ఫోన్ ఉత్పత్తి కేంద్రంలో పనిచేయుటకు ఉదయం శ్వాన్ బిజినెస్ సర్వీసెస్ వారు నిర్వహించిన జాబ్ మేళాలో ఎన్నికైన వారికి మధ్యాహ్నం జాబ్ ఆఫర్ లెటర్స్ ఇవ్వడం జరిగింది. కళాశాల పూర్వ విద్యార్థులు మరియు తదితరులు మొత్తం 53 మంది ఈ ఇంటర్వ్యూలకు హాజరు కాగా



ఇందులో శ్వాన్ బిజినెస్ సర్వీసెస్, యం. డి. మనిదీప్ ఆడువాల, ప్రతినిధులు రాజు, ప్రవళిక 28 మంది ఎంపికైనట్లు తెలియజేయగా, వారికి కళాశాల ప్రిన్సిపల్ డా. కె. రామకృష్ణ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాలను తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ కోఆర్డినేటర్ జి. నీరజ సమన్వయ పరచగా సీనియర్ అధ్యాపకులు డా. ప్రమోద్ కుమార్, జి. చంద్రయ్య, యం.ఏ. రహీమ్, డా. వి. వరప్రసాద్, డాక్టర్ వాసవి, రామచంద్రం, యన్.యస్ యస్. ప్రోగ్రాం అధికారులు శ్రీమతి సంగీత రాణి, డా శ్రీలత, మల్లికార్జున్, డా. జమున, టి.యస్.కె.సి. మెంటర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ పూర్తి అయిందని అబద్ధపు ప్రచారాలు..

**సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ ఎప్పుడు చేస్తారు**
**ఇప్పుడు అప్పుడు అంటూ కాలయాపన చేయడమేనా ...?**
**ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టమైన ప్రకటన చేసే ఆలోచన ఉందా%??**
**రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ పై కలెక్టర్ కి వినతి పత్రం అందజేత.**

జగిత్యాల టౌన్,మార్చి 17, (ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతులు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ ఇకనైనా వెంటనే



రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ అయిందని చెప్పి అబద్ధపు ప్రచారాలు జరుగుతున్నవి.కానీ వాస్తవిక పరిస్థితులు క్షేత్రస్థాయిలో వేరేలా ఉన్నాయని ఒకసారి గ్రామస్థాయిలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించిన విధంగా రైతు పాలన కార్యక్రమం నిర్వహించి వాస్తవిక పరిస్థితులు తెలుసుకున్నట్లయితే ఇంకా రుణమాఫీ కానీ రైతుల వివరాలు తెలుస్తాయి.రైతులకు న్యాయం చేసిన వారవుతారని అబద్ధపు మాటలతో కాలం వెళ్లడం సరికాదని.ఇప్పటివరకు ఎంత ఋణ మాఫీ అయినది ఎవరికి అయినది తెలియజేయగలరనీ డిమాండ్ చేశారు.రుణమాఫీ ఎంత మంది రైతులకు అయింది ఇంకా ఎంత మంది రైతులకు రుణ మాఫీ కావాల్సింది ఉంది. జిల్లాలోని రైతులకు 60 శాంతం మాత్రమే రుణ మాఫీ అయినది ఇంకా 40% రుణ మాఫీ కావాల్సి ఉంది.ఇప్పటివరకు అయినా రుణమాఫీ ఇంకా మిగిలిన ఋణ మాఫీ ఎప్పటివరకు చేస్తారు తెలుపగలరని రైతులు డిమాండ్ చేశారు, రైతులు తీసుకున్నటువంటి రుణాలు లక్ష రూపాయల లోపు ఉన్న రైతులు ఉన్నారు రెండు లక్షల రూపాయల లోను తీసుకున్న రైతులు ఉన్నారు గతంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష రూపాయల లోపున్న రైతులకు ఒకేసారి రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చారు కానీ లక్ష రూపాయల లోపు ఉన్న రైతులకు 60% మాత్రమే రుణమాఫీ అయింది ఇంక రెండు లక్షల లోన్ తీసుకున్న రైతులకు కూడా ఇలానే 60% రుణమాఫీ అయినది వారు హామీ ఇచ్చిన ప్రకారం లక్ష రూపాయల లోపు లోను తీసుకున్న వారికి కూడా ఒకే విడతలో రుణమాఫీ చేయలేదు కనీసం ఎప్పుడు చేస్తారో ఇకనైనా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి వారి మాటలలో ఎప్పుడూ చేస్తారో ఎలాంటి స్పష్టమైన హామీ లేదు ఇప్పుడు చేస్తాం అప్పుడు చేస్తాం అంటూ కాలయాపన చేయడం సరికాదు.

### జిల్లాలో నిధులు అందని రైతుల వివరాలు

బంగారం కుదబెట్టి తీసుకున్న రుణం 24,450. పట్టాదారు పాసు బుక్కులు లేని వారు 7097. నిధులు బదిలీకి ప్రాసెస్ లో ఉన్నవారు 24 119. అసలు కన్నా వడ్డీ రుణమాఫీ కానీ వారు 1147. ఆధార్ కార్డు వేరుగా ఉండి నిధులు రానివారు 1189. కుటుంబ సభ్యుల నిర్ధారణ పూర్తికానివారు 3766. ఖాతా సమస్యతో నిధులు బదిలీ జరగని వారు542. మైనర్ పేరిట ఋణ నిధులు రానివారు16. కటికన్నా ఎక్కువ రుణ ఖాతాలు ఉన్నవి150. ఒకే కష్టమర్ తో వేర్వేరు ఐడీలు ఉన్నది 230. ఇలా అన్ని విధాల ఏదో ఒక రకమైన రుణాలు తీసుకున్న రైతులు ఇప్పటివరకు రైతు రుణమాఫీ కాక ఇబ్బందులు పడుతున్నారు ఇకనైనా రైతుల కష్టాలను ఇబ్బందులను చూసైనా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక రాష్ట్ర నాయకుడు పన్నాల తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు మిట్టపెల్లి తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి కర్నె రాజేందర్ రెడ్డి, ఇప్ప రాజేందర్ రెడ్డి, తురగ శ్రీధర్ రెడ్డి,రాగుల లింగారెడ్డి, నోముల నర్సింహారెడ్డి,చందు,లక్ష్మారెడ్డి,వెంకన్న పాల్గొని కలెక్టర్ కి వినతి పత్రం అందజేస్తూ రైతు రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు.

# గుడుంబా స్థావరాలపై మెరుపుదాడులు

- **300 లీటర్ల బెల్లంపానకం ధ్వంసం.**
- **ఎనిమిది లీటర్ల నాటు సారా స్వాధీనం.**
- **ముగ్గురిని బైండోవర్ చేసిన ఎక్సైజ్ అధికారులు.**

ఎల్లారెడ్డిపేట, మార్చ్, 17, (ప్రజా జ్యోతి):
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా, మొరాపూర్, తెర్లుమద్ది, రామాపూర్ గ్రామాలలో ఎక్సైజ్ పోలీసులు గుడుంబా స్థావరాలపై మెరుపు దాడులు నిర్వహించారు. 300 లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేసి 8లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో ముగ్గురు వ్యక్తులను బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ఇందులో ఇద్దరు వ్యక్తులు బైండోవర్ ఉల్లంఘించినందుకు కేసు నమోదుచేసి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ముస్తాబాద్ మండలంలోని కిరాణం షాపులపై దాడులు నిర్వహించగా అత్యధికంగా నిల్వఉన్న బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నామని దుకాణ యజమానులను ముస్తాబాద్ తహసీల్దార్ ముందు బైండోవర్ చేస్తామని పేర్కొన్నారు. ఎవరైనా సరే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డ బైండోవర్ ను ఉల్లంఘించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ పేర్కొన్నారు. ఈ దాడులలో డీటీఎఫ్ ఎక్సైజ్ ఎస్సై శైలజ, కరీంనగర్ ఎస్సై. ఎం.ఏ మజీద్, సిబ్బంది శంకర్, అమృత్ రెడ్డి, సుమన్, రాకేష్, రాజు, రాజేందర్, మల్లేష్, కిషోర్, వర్మ, మొగిలి, రవి, శ్రవణ్, వినయ్, పాల్గొన్నారు..



## మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగికంగా వేధించిన కేసులో ఇద్దరు నిందితులకు 2 నెలల జైలు శిక్ష, ఒక్కొక్కరికి పదివేల రూపాయలు జరిమానా

జగిత్యాల,మార్చి 17, ((ప్రజాజ్యోతి)
మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన పీట్ల సూరి (21) కొమిరి నరేష్ (20 ) అనే ఇద్దరు యువకులు ఓ మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగికంగా వేధించిన కేసులో నిందితులకు 2 నెలల జైలు శిక్ష , ఒక్కొక్కరికి పదివేల రూపాయలు జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి శ్రీమతి నీలిమ తీర్పునిచ్చారు.

## పనిముట్ల కోసం మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలి

చొప్పదండి, మార్చి 17 ( ప్రజా జ్యోతి):
సబ్మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ స్కీం కింద మహిళా రైతులు వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ కోరారు. చొప్పదండి మండలానికి 6




పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్లు, 6 బ్యాటరీ స్ప్రేయర్లు, 3 రోటవేటర్ కేటాయించారని తెలిపారు. అప్లికేషన్ ఫారం తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, భూమి పాస్బుక్ జిరాక్స్, పాస్పోర్ట్ ఫోటో జత చేయాలని తెలిపారు. ఈనెల 19 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఆదర్శ పాఠశాలలో ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

చొప్పదండి ,మార్చి 17 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం లోని రుక్మాపూర్ మోడల్ స్కూల్ లో సోమవారం చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. కాట్నపల్లి, ఆర్నకొండ, రాగంపేట్ గ్రామాలలోని హై స్కూల్ లలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని



విద్యార్థులకు కూడా పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ముద్దసానిరంగన్న, గాజంగి రాములు,జక్కుల అనిల్, ఈర్ల స్వామి, పత్తిపాక నరేష్,గడమల్ల గంగరం, మచ్చ రమేష్, మణిశంకర్ రెడ్డి,జక్కుల జనార్ధన్,యువజన కాంగ్రెస్ నాయకులు నల్లాల అఖిల్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పరీక్షలపై భయాందోళనలు వీడాలి

చొప్పదండి ,మార్చి 17 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం రుక్మాపూర్ జడ్ పి హెచ్ ఎస్ లో సోమవారం వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులకు మార్చి 21 నుండి ఎస్ఎస్సి బోర్డ్ ఎగ్జామినేషన్స్ ఉ



న్నందువల్ల పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ఉపాధ్యాయులు అనేక విషయములు తెలియజేశారు. పరీక్షలు రాసే విధానాన్ని, భయాందోళన లేకుండా ధైర్యంగా పరీక్ష రాయడానికి తీసుకోవలసిన మెలుకువలు తెలియజేశారు. అనంతరం పరీక్ష ప్యాడ్ లను విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు ఆనందంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్, గట్టు శ్రీవాణి, శారద, సంఘనభట్ల సురేందర్, సముద్రాల అంజయ్య, సుంకే ఉమాదేవి ,బండపల్లి మల్లికార్జున్, సీఆర్పీలు సురేందర్ ,రమేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ**

చొప్పదండి ,మార్చి 17 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్రలో రేవంత్ రెడ్డి ప్రభుత్యం, బి ఆర్ ఎస్ పార్టీ రెండు చేతులు కలిపి ప్రజలను మోసం చేస్తున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, శాసన సభ్యుడు జగదీశ్వర రెడ్డి దిష్టి బొమ్మలను కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేయడం, బి ఆర్ ఎస్ పార్టీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బొమ్మలను దగ్ధం చేస్తూ డ్రామాలాడుతున్నారని అన్నారు.



ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలో ఒకటైన రైతు రుణమాఫీ పూర్తి చేయకపోవడం, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయకపోవడం, వితంతుల ఆసరా పెన్షన్లను మంజూరు చేయడం లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఇరు పార్టీలు చేసే నాటకాలు ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ప్రజల బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆల్ఫా టెక్ టీషర్ట్స్, టోపీలు ఆవిష్కరణ

ఇల్లందు, మార్చి 17, ప్రజాజ్యోతి : ఆల్ఫాటెక్ లోగో తో ఉన్న టీ షర్ట్ లు, టోపీలను సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే కాలంలో విద్యుత్ నియంత్రణకు ప్రత్యామ్నాయంగా సౌర విద్యుత్ ను ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు ఆల్ఫా టెక్ ఎనర్జీస్ అండ్ ఇన్ఫ్రా




ఏజెన్సీ ముందడుగు వేసిందన్నారు. ఇల్లందులో ఉన్న ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్స్ కు టీ షర్ట్స్, టోపీలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, సీనియర్ నాయకుడు మడుగు సాంబమూర్తి, గోచికొండ సత్యనారాయణ, కున్సోత్ రాము, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బొల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## జీవితంలో లక్ష్యాన్ని ఎంచుకోవాలి

ఇల్లందు, మార్చి 17, ప్రజాజ్యోతి : విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించేంత వరకు నిరంతరం కృషి చేయాలని సింగరేణి పాఠశాల కరస్పాండెంట్ జి. సుధాకర్ సూచించారు. సోమవారం ఇల్లందు సింగరేణి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు విద్యార్థుల నడవడికలపై దృష్టి




సారించాలని కోరారు. పరీక్షా సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకొని పరీక్షా సమయానికి వారి సెంటర్ కి 20 నిమిషాలు ముందుగా వెళ్లాలని పేర్కొన్నారు. అనంతరం 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు హాల్ టికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ జాయింట్ సెక్రటరీ వై. సునీల్ ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీనివాస్, ఇంచార్జ్ స్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెన్నూరులో దివ్యాంగులకు ఉచితంగా బస్ పాస్ లు పంపిణీ

### దివ్యాంగులకు అండగా కె.వి.ఆర్

కల్లూరు మార్చి 17(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చెన్నూరు గ్రామపంచాయతీలో సోమవారం అర్హులైన దివ్యాంగులకు చెన్నూరు గ్రామానికి చెందిన కె.వి.ఆర్ ఆర్థిక సహకారంతో సత్తుపల్లి ఆర్టీసీ డిపో వారి చేత ఉచితంగా బస్పాసలను పంపిణీ చేశారు.ఆర్టీసీ వారు అందించే బస్పాసులతో పల్లె వెలుగు,ఎక్స్ప్రెస్,డీలక్స్ బస్సులలో 50% రాయితీతో ప్రయాణించవచ్చునని అన్నారు. ఒక్కొక్క ఐడి కార్డుకు అయ్యే ఖర్చు ను కె.వి.ఆర్ ఆర్థిక సహకారంతో గ్రామపంచాయతీ పరిధిలోని అర్హులైన



దివ్యాంగులందరికీ అందించటం జరుగుతుందని అన్నారు.చెన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని చెన్నూరు రావికంపాడు నుండి అర్హులైన దివ్యాంగులు ఈ బస్ పాస్ లను అందుకున్నట్లు ఆర్టీసీ వారు తెలిపారు.సుదూర ప్రాంతమైన సత్తుపల్లి కి వచ్చి దివ్యాంగులు బస్సు పాస్ లు తీసుకోవడం వ్యయ ప్రయాసలతో కూడుకున్న విషయం కావడంతో తమ స్వగ్రామంలో క్యాంపు ఏర్పాటు చేసి ఉచితంగా దివ్యాంగులందరికీ బస్ పాస్ లు అందించాలని సంకల్పంతో ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించిన కెవిఆర్ ను పలువురు దివ్యాంగులు,గ్రామస్తులు అభినందించారు.గత రెండు సంవత్సరాలుగా చెన్నూరు గ్రామంలో అర్హులైన దివ్యాంగులందరికీ తన సొంత ఖర్చులతో బస్పాసులను అందించడం హర్షనీయమని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారుఈ కార్యక్రమంలో విలేజ్ బస్సు ఆఫీసర్ కిన్నెర. ఆనందరావు,సిబ్బంది కంచి.శాంసన్ పలువురు గ్రామస్తులు దివ్యాంగులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డుకు శంకుస్థాపన చేసిన మాజీ ఉపసర్పంచ్ గోవిందు భాగ్యమ్మ..

తల్లాడ, మార్చి 17 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో సీసీ రోడ్డుకు గ్రామ మాజీ ఉప సర్పంచ్ గోవిందు భాగ్యమ్మ, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కృషితో సిసి రోడ్లు మంజూరైనట్లు వెల్లడించారు. గ్రామంలో మట్టి రోడ్లను సిసి రోడ్లుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యే రాగమయి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, గోవిందు సురేష్, స్థానికులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ వల!

## -పది పరీక్షలు రాసిన విద్యార్థులు వేటలో కార్పొరేట్ కళాశాలలు

**-అప్పుడే మొదలైన ఇంటర్ అడ్మిషన్లు**
**-విద్యార్థుల తల్లిదండ్రులకు గాలం**
**-రంగంలోకి లెక్చరర్లు, పిఆర్వో లు**
**-పాఠశాలల నిర్వాహకులకు తాయిలాలిచ్చి డేటా సేకరణ..?**

ఏ తల్లిదండ్రులైనా తమ పిల్లలకు ఉన్నత భవిష్యత్తు అందించేందుకు తపన పడుతుంటారు. ఎంత కష్టమైనా, ఖర్చయినా నాణ్యమైన విద్యను అందించాలని కోరుకుంటారు. దీంతో వారి ఆరాటాన్ని కార్పొరేట్ కళాశాలలు సొమ్ము చేసుకుంటున్నాయి. మా కళాశాలలలో చేర్పిస్తే మీ పిల్లల ఇలా... అలా... అవుతారని మభ్యపెడుతున్నారు. ఇప్పుడే అడ్మిషన్ తీసుకుంటే ఇంత శాతం ఫీజు తగ్గుతుందని ప్యాకేజీల పేరిట కోర్సుకో రేటు కడుతూ ఇంటివద్దనే అడ్మిషన్లు తీసుకుంటున్నారు. విద్యార్థులకు ఇష్టమైన కోర్సు కాకుండా వారు చెప్పిన కోర్సులోనే జాయిన్ చేసి వారి భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నారు. పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాకముందే లెక్చరర్లు, పిఆర్వో లు ఊర్లలో వాలిపోతున్నారు.

ఇల్లందు, మార్చి 17, ప్రజాజ్యోతి :

### డబ్బులిచ్చి డేటా సేకరణ

కార్పొరేట్ కళాశాలలు ఏజెంట్లకు కమిషన్లు, వేతనాలు చెల్లిస్తుండడంతో వారు విద్యార్థులను చేర్పించేందుకు కసరత్తు మొదలుపెట్టారు. ఎవరైనా తల్లిదండ్రులు ఫలితాలు రాకముందే ఎలా చేర్పించాలంటూ ప్రశ్నిస్తే మీ పిల్లలు బాగానే చదువుతారని మాకు సమాచారం ఉందని తప్పకుండా పాస్ అవుతారని చెప్పడం విశేషం. అవసరమైతే పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల నుండి తల్లిదండ్రులతో మాట్లాడించడం జరుగుతుంది. ఒకవేళ పాస్ కాకపోతే చెల్లించిన డబ్బులు తిరిగి ఇస్తామంటూ హామీలిస్తున్నారు. అంతేకాకుండా ఎవరైనా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ఆయా కళాశాలల్లో చేర్పిస్తే ఫీజులో నుంచి 10 నుండి 15 శాతం వరకు కమిషన్ రూపొందిస్తున్నట్లు సమాచారం. పాఠశాలలలో విద్యనభ్యసించిన పది పరీక్షలు రాసిన విద్యార్థులకు సంబంధించిన డేటాను సైతం డబ్బులిచ్చి తీసుకోవడం జరుగుతుందని తెలుస్తుంది. విద్యార్థుల తల్లిదండ్రులకు పిఆర్వో, లెక్చరర్లు, కార్పొరేట్ కళాశాలల కార్యాలయం నుంచి ఫోన్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సమాచారం.

### అప్రమత్తతే ముఖ్యం

తల్లిదండ్రులు తొందరపడి కార్పొరేట్ కళాశాలల మాయమాటలు నమ్మి పిల్లల బంగారు భవిష్యత్తును నాశనం చేయవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకసారి కళాశాలలో చేరితే తరువాత ఎవరు పట్టించుకోరని పేర్కొంటున్నారు. ముందుగా విద్యార్థులు అభిప్రాయం, సదరు కళాశాలలో విద్య నాణ్యత, బోధన చేస్తున్న వారి అనుభవం అంశాలను కళాశాలలకు చెందిన సీనియర్ విద్యార్థులను తెలుసుకున్న తర్వాత ఆలోచించి అడ్మిషన్ కు మొగ్గు చూపాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.

**కార్పొరేట్ కళాశాలల ఆధారాలను కట్టడి చేయాలి**
**చాందావత్ రమేష్ బాబు టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు**


కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాల అసత్య ప్రచారం, ఆగడాలను కట్టడి చేయాల్సిన బాధ్యత జిల్లా ఇంటర్ బోర్డు అధికారులదే. అక్రమ అడ్మిషన్ల దందాపై భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించి పోరాటం చేస్తాం. విద్యార్థుల తల్లిదండ్రులను అడ్మిషన్ల కోసం ఇబ్బందులకు గురి చేయవద్దు. అలా విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేసినట్లు తెలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.



# దివ్యాంగులకు యూడీఐడీ స్మార్ట్ కార్డులు

### అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు
### వన్ నేషన్, వన్ డిసెబులిటీపై కేంద్రం కసరత్తు

భద్రాచలం , మార్చి17, ప్రజాజ్యోతి : వన్ నేషన్ , వన్ డిసెబులిటీలో భాగంగా దేశంలోని వికలాంగులందరికీ ఒకే రకమైన కార్డులు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం




యూడీఐడీ కార్డులను ప్రవేశపెట్టింది. ప్రస్తుతం వైకల్య నిర్ధారణకు సదరం సర్టిఫికెట్ ఇస్తున్నారు. దానికి కూడా కాలపరిమితి ఉ టుంది. ఈ సమస్యలేవి లేకుండా యూడీఐడీ (యూనిక్ డిసెబిలిటీ ఐడీ) సంబరును కేటాయించి. స్మార్టు కార్డులు జారీ చేయనున్నారు. ఇందుకు ప్రత్యేకంగా పోర్టల్ ను ప్రారంభించి దివ్యాంగులే నేరుగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. సమగ్ర వివరాలతో పాటు పాస్ పోర్ట్ సైజు ఫొటో, సంతకం లేదా ఆధార్ కార్డు తదితర గుర్తింపు కార్డులను పోర్టల్ లో అప్లోడ్ చేసి సదరం శిబిరం నిర్వహించే కేంద్రాల్లో దగ్గర ఉండే దానిని ఎంచుకోవాలి. అక్కడ ఏ రోజు సదరం నిర్వహిస్తారో మొబైల్ ఫోనుకు మెసేజ్ పంపిస్తారు. అక్కడికి వెళ్తే డాక్టర్లు వారి వైకల్యాన్ని నిర్ధారించి ఎంత శాతం ఉండనేది పోర్టల్లో నమోదు చేస్తారు. కొత్తవారితో పాటు ఇప్పటికే సదరం సర్టిఫికెట్ పొందిన వారికి కూడా స్మార్టు కార్డులు జారీ చేస్తారు. స్మార్ట్ కార్డుల కోసం మీసేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకొని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించే సదరం శిబిరానికి హాజరు కావాల్సి ఉంటుంది. వివరాలన్నీ సరిగ్గా ఉ న్నాయని డాక్టర్లు నిర్ధారించి స్మార్ట్ కార్డు మంజూరు చేస్తారు. డిజిటల్ సంతకంతో కూడిన స్మార్ట్ కార్డు పోస్టు ద్వారా దివ్యాంగుడి ఇంటి అడ్రస్ కు పంపిస్తారు. కార్డులో ఐడీ నంబరు, దివ్యాంగుడి పేరు, వైకల్యం రకం, ఎంతశాతం ఉంది అనే వివరాలు అందులో ఉంటాయి.

### కార్డుతో బహుళ ప్రయోజనాలు

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న యూడీఐడీ కార్డుతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయి. సదరం శిబిరంలో వికలాంగత్వం నిర్ధారణ అయిన తర్వాత అర్హులైన వారికి అధికారులు కార్డు మంజూరు చేస్తారు. ఈ కార్డు ఆధార్ లింక్ చేయబడి ఉండటంతో వికలాంగులకు కేంద్రం అందించే సంక్షేమ పథకాలు ఏ మేరకు అందుతున్నాయే పరిశీలించే అవకాశం ఉంటుంది. ఈ కార్డు బస్సులు, రైళ్ల టికెట్లపై రాయితీలు, పింఛన్ వంటి ప్రయోజనాలు పొందవచ్చు. దేశంలో ఎక్కడైనా ఈ కార్డుని ఉపయోగించుకోవచ్చు. వికలాంగుల సామాజిక, ఆర్థిక విషయాలు ఈ కార్డు ద్వారా తెలుసుకునే అవకాశం ఉ ంటుంది. వికలాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందే అన్ని పథకాలకు యూడీఐడీ కార్డు కీలకంగా మారనుంది.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**అదనపు కలెక్టర్ లు డాక్టర్ శ్రీజ, శ్రీనివాస్ రెడ్డిలి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూలి ప్రజల అర్జీల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించరాదని, గ్రీవెన్స్ లో అందించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని





అన్నారు. కూసుమంచి మండలం పెరిక సింగారం గ్రామానికి చెందిన బి. ఆదెమ్మ గ్రామంలో సర్వే నెంబర్ 231 లో ఎకరం 3 గుంటల భూమి తన భర్త పేరు మీద ఉన్న భూమికి, తన ఆడపడుచు నకిలీ పత్రాలు సృష్టించి అక్రమంగా పాసు బుక్కు తీసుకున్నారని, తమ భూమి తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేయగా, సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం దొరన్ననగర్ కు చెందిన జి. నరేష్ తన భార్య కు సెప్టెంబర్ నెలలో ప్రెగ్నెన్సీ కన్ ఫార్మ్ అయిందని, మా మధ్య కొన్ని గొడవలు జరుగడం వల్ల తన అనుమతి లేకుండా 5 నెలల గర్భవతికి వారి కుటుంబ సభ్యులు అబార్షన్ చేయించారని, దీనిపై తగిన చర్యలు తీసుకొని చట్టరీత్యా కేసులు నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంహెచ్ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కల్లూరు మండలానికి చెందిన కే. సత్యవేణి బిఎస్సీ బి.ఎడ్ చేసానని తనకు కంప్యూటర్ ఆపరేటింగ్ వచ్చని, తనకు ఏదైనా ఉ ద్యోగం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరం టేకులపల్లి కేసిఆర్ టవర్స్ కు చెందిన ఎస్.కే. హసీన బ్లాక్ నెంబర్ 30 ఎఫ్ 2 లో నివాసం ఉంటున్నానని, ఇంటిలో షాట్ సర్క్యూట్ జరిగిందని, ఇల్లు మొత్తం బూడిద అయిందని, తనకు పరిహారం అందించి సాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల భూములకే సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు

ఇల్లందు, మార్చి 17, ప్రజాజ్యోతి: సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు మంత్రుల భూములకా లేక జిల్లా ప్రాంత ప్రజల సాగు భూములకా అని ఆదివాసీ సంక్షేమ పరిషత్ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఈసాల సురేష్ విమర్శించారు. సోమవారం స్థానిక గోవింద్ సెంటర్ లో జరిగిన ఆ సంఘ సమావేశం ఆయన మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్టు నిర్మాణం వలన పినపాక, కొత్తగూడెం, ఇల్లందు, భద్రాచలం నియోజకవర్గ ప్రజలకు నీళ్లు వచ్చి, మా ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తాయని ఎంతో ఆశ పడ్డారన్నారు. కానీ మా ఆశలన్నీ అడియాశలు చేస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లాల మంత్రివర్గం ఖమ్మం జిల్లా మైదాన ప్రాంతం, నల్గొండ జిల్లాలకు నీళ్లను చేర్చి ఆ జిల్లాల కింద ఉ న్న ఆంధ్ర ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని చూడడం, ఇది తమ ఆదివాసి ఎమ్మెల్యేల చేతగాని తనానికి నిదర్శనమని ఆరోపించారు. ఈ ప్రాంత నీళ్లు, నిధులు, నియామకాలను ఆదివాసీలకు వర్తించే విధంగా పాటుపడాల్సిన ఎమ్మెల్యేలు ఏమి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు మరలా ప్రజల దగ్గరకు ఓట్ల కోసం ఏ విధంగా వస్తారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరారు. మన జిల్లా రైతులందరి పొలాలకు నీళ్లు వచ్చే వరకు, ఆదివాసి సంక్షేమ పరిషత్ దశలవారీగా కలెక్టర్ ఆఫీస్, ఐటిడిఎ ఆఫీస్, ఆదివాసి ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాలను ముట్టడిచేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వాగబోయిన



చంద్రయ్య దొర, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పూనెం శివరాం, ఖమ్మం జిల్లా కార్యదర్శి వట్టం నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసాల రామచంద్రు, ఇల్లందు మండల అధ్యక్ష, కార్యదర్శులు చీమల వెంకటేశ్వర్లు, కోరస కోటయ్య, పోదెం కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రూ151తో ఇంటి వద్దకే సీతారాముల కళ్యాణ ముత్యాల తలంబ్రాలు

సత్తుపల్లి మార్చి17 ప్రజా జ్యోతి: ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా ఇంటి వద్దకే భద్రాచలం సీతారాముల కల్యాణ ముత్యాల తలంబ్రాలు కేవలం151 రూపాయలతో అందించబడతాయని సత్తుపల్లి డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి సోమవారం తెలిపారు. డిపో మేనేజర్ కార్యాలయంలో సీతారాములకు కళ్యాణం ముత్యాల తలంబ్రాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి,మొదటి బుకింగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భద్రాచలం సీతారాముల కళ్యాణానికి వెళ్లలేని వారి సౌకర్యార్థం టి జి ఎస్ ఆర్ టి సి లాజిస్టిక్స్ వారి ద్వారా కేవలం 151 రూపాయలతో ఇంటి వద్దకే ముత్యాల తలంబ్రాలను అందించనున్నట్లు ఆమె వివరించారు. రామభక్తులు ప్రతి ఒక్కరూ ఈ సదా అవకాశాన్ని ఉపయోగించుకొని ముత్యాల తలంబ్రాలను ఇంటి వద్ద పొందాలని ఆమె కోరారు. బుకింగ్ చేసిన వారికి రెండు ముత్యాలతో కూడిన తలంబ్రాలు ఇంటి వద్దనే ఇవ్వబడును, ముత్యాల తలంబ్రాలు కావలసినవారు సత్తుపల్లి డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్కే మునీర్ పాషా 9154298585, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు 9866619189 లను సత్తుపల్లి 9154298594 అశ్వరావుపేట 9494232424, కల్లూరు 8688972823, వి ఎం బంజర 7382858372 అన్నపురెడ్డిపల్లి 9701573644 సంప్రదించాలని కోరారు. సత్తుపల్లి డిపో పరిధిలోని రామ భక్తులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్ కే మునీర్ పాష ,ఆఫీసు సిబ్బంది బాబురావు, టైపిస్టు శ్రీనివాస్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



## వడ్డే రామారావు మనవరాలు లిఖిత సాయిశ్రీకి ఉత్తమ అవార్డు..

తల్లాడ, మార్చి 17 (ప్రజా జ్యోతి న్యూస్): భరతనాట్యంలో అద్భుత ప్రదర్శన కనబరిచిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే రామారావు, లీలావతి మనవరాలు చిన్నారి లిఖిత



సాయిశ్రీ ఉత్తమ అవార్డు అందుకున్నారు. హైదరాబాదులోని రవీంద్ర భారతి లో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సరం సందర్భంగా ఉగాది బాల పురస్కారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చిన్నారి లిఖిత సాయి శ్రీ భరతనాట్యంలో అత్యంత ప్రతిభ కనబరిచి అవార్డును సొంతం చేసుకుంది. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త దైవాజ్ఞ శర్మ చేతుల మీదుగా ఉగాది బాల పురస్కార్ అవార్డు అందుకున్నారు. చిన్నారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో భరతనాట్య గురువు కనతాల ఫణి, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## 15 రోజుల ముందే ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం

### సింగరేణి ఆర్జీవన్ లలిత్ కుమార్

గోదావరిఖని , మార్చి 17 (ప్రజా జ్యోతి)
2024-25 ఆర్థిక సంవత్సరానికి 36 లక్షల టన్నుల వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని ఓసిపి5 15 రోజుల ముందే సాధించడం అభినంద నీయమని సింగరేణి అర్జీ1 జీఎం లలిత్ కుమార్ అన్నారు.సోమవారం ఆర్ జి వన్ జిడికే ఓసిపి5 ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు,యునియన్ నాయకులు,సూపర్ వైజర్లు ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.గత నెల సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం కార్మిక చైతన్య యాత్ర ద్వారా ఇచ్చిన స్ఫూర్తితో పాటు



ఉత్పత్తి ఉత్పధికత పై అవగాహన కల్పించటం ద్వారా అంకిత భావంతో పనిచేసి జిడికే ఓసిపి 5 కి నిర్దేశించిన 36 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 36.19 లక్షల టన్నులు ఉత్పత్తి సాదించి 106 శాతం ను 15 రోజుల ముందే సాదించినట్లు జీఎం తెలిపారు. ఇందులో భాగస్వాములు అయిన అధికారులు,యునియన్ నాయకులు,సూపర్ వైజర్లు,ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఇదే స్పూర్తితో భవిష్యత్తులో కుడా సమిష్టి కృషితో అంకిత భావంతో పని చేసి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాదించాలని.అనంతరం ఉద్యోగులకు స్వీట్స్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్,సేఫ్టి అధికారి పొనుగోటి శ్రీనివాస్,ప్రాజెక్టు ఇంజనీర్ రమేష్,సూపర్డెంట్ ఆఫ్ మైన్స్ అనిల్ గబలే,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,డిప్యూటి మేనేజర్ పెరుమాళ్ళ శ్రీనివాస్,గుర్తింపు సంఘం ఏఐటియుసి పిట్ సెక్రెటరీ ప్రభుదాస్ పాల్గొన్నారు.

## తెలంగాణలోని బడుగు బలహీన వర్గాలకు నేడు చారిత్రాత్మక దినం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిల్లును చట్టసభల్లో ఆమోదంతో బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని నిరూపితమైంది.చారిత్రాత్మక బీసీ బిల్లును ప్రవేశపెడుతున్న కాంగ్రెస్‌తో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కలిసిరాకపోతే బీసీ సామాజికవర్గం ఆ పార్టీలను ఎన్నటికీ క్షమించదు.బీజేపీ వారికి నిజంగా బీసీలకు న్యాయం చేయాలని ఉంటే దీన్ని కేంద్రంలో కూడా ఆమోదించేలా బీజేపీ అధిష్టానాన్ని ఒప్పించాలి.విద్య, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిల్లును చట్టసభల్లో ఆమోదంతో కాంగ్రెస్ పార్టీయే బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందని మరోసారి రుజువయ్యింది.
సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని చెప్పడానికి బీసీ రిజర్వేషన్ల, ఎస్సీ వర్గీకరణ బిల్లులను చట్టసభల్లో ప్రవేశపెట్టడమే నిదర్శనం ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో కులగణన పూర్తి చేసి కాంగ్రెస్ చరిత్ర సృష్టించడమే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాని డిమాండ్ చేస్తున్నా,కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తున్నా.బీజేపీ నేతలకు చిత్త శుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు తెలపండి రాష్ట్రంలో కులగణన పూర్తి చేసిన కాంగ్రెస్ బీసీలకు న్యాయం చేసే దిశగా వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్య, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిల్లును చట్టసభల్లో ఆమోదం తర్వాత కేంద్రానికి పంపిస్తుంది. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు 23 శాతానికి తగ్గించి చారిత్రాత్మక తప్పు చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు పశ్చాతాపం వ్యక్తం చేస్తూ, బిల్లు ఆమోదం కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి.తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిగా దళితుడిని చేస్తానని చెప్పిన కేసీఆర్, గెలిచాక తానే గద్దెనెక్కి దళితులను అవమానించారు అని గుర్తుచేశారు.బీసీ రిజర్వేషన్ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

## రోడ్డు ప్రమాదంలో జర్నలిస్టుకు తీవ్ర గాయాలు

### -బాధితుడిని పరామర్శించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నేతలు

హైదరాబాద్, మార్చి 17,ప్రజాజ్యోతి:
రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక





కార్యదర్శి బీవీ శేఖర్ ను పలువురు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు పరామర్శించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,పిల్లి రాంచందర్, కోశాధికారి రాచమల్ల వెంకటేశ్వర్లు,సీనియర్ జర్నలిస్టు గోవర్ధన్ తదితరులు సోమవారం ఎల్బీనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీవీ శేఖర్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రమాద పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈనెల 12వ తేదీ సాయంత్రం బీవీ శేఖర్ అంబర్ పేటలోని తన ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా రోడ్డుపైన వాటర్ వర్క్స్ అధికారులు తవ్వి వదిలేసిన గుంతలో పడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయన కాలు విరిగింది. వెంటనే ఆసుపత్రికి తరలించగా రెండు రోజుల క్రితం ఆపరేషన్ చేశారు.

# పురుడు పోసుకున్న రాజీవ్ యువవికాసం

మొదటిపేజీ తరువాయి..

మరొకటి లేదన్నారు. రాష్ట్రంలో 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. త్వరలోనే స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న 65 లక్షల మంది మహిళలకు 1.20 కోట్ల నాణ్యమైన చీరలు పంపిణీ చేయనున్నట్లు- సీఎం వెల్లడించారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశానికి

ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా 5 లక్షల మందికి రూ. 6 వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు



స్వాతంత్య్రం వచ్చిన ఇన్నేళ్లలో ఇప్పటివరకూ కులగణన జరగలేదు. సమాజానికి ఎక్స్ రే వంటి కులగణన దేశమంతా జరగాలని రాహుల్ గాంధీ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ.. అసెంబ్లీలో బిల్లు కూడా ప్రవేశపెట్టాం. ఎస్సీల వర్గీకరణ కోసం 35 ఏళ్లుగా ఉద్యమం సాగుతోంది. దశాబ్దాలుగా నానుతున్న ఎస్సీ వర్గీకరణపై కూడా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాం. అబద్ధాల పునాదుల మీద మేము ప్రభుత్వాన్ని నడపలేం. గత ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారాకు పాల్పడింది. దుబారా ఖర్చులను తగ్గించుకుంటూ అప్పులు చెల్లిస్తున్నాం. ఒక్క ఇసుక విక్రయంలోనే రోజువారీ ఆదాయం రూ.3 కోట్లు పెరిగిందని వివరించారు. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లలో 17 శాతం పెరుగుదల నమోదైంది. ధరల పెరుగుదలను నియంత్రించడంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉందని సిఎం అన్నారు. నాకు పరిపాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. మంత్రివర్గం నుంచి మంత్రులను తొలగిస్తేనే.. పట్టు ఉన్నట్లా? అధికారులను తొలగించి, బదిలీలు చేస్తేనే పాలనపై పట్టు- సాధించినట్లు అవుతుందా?ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాం. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని మా ఎమ్మెల్యేలకు.. అసలైన అర్హులకు పథకాలు తప్పకుండా వర్తింపజేయాలని అధికారులకు చెబుతున్నాను. అన్నింటినీ సవ్యంగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లడమే నా విధానం. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగించడమే మా లక్ష్యం అని సీఎం అన్నారు.
డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూనే స్వయం ఉపాధి కల్పించాలనేదే ప్రభుత్వ లక్ష్యం. యువ వికాసం పథకాన్ని ఉపయోగించుకొని యువత ఉపాధి కల్పించుకోవాలి. ఉద్యోగాలు లభించక గ్రామీణ యువత ఇబ్బందులు ఎదుర్కొంటోంది. యువ వికాసం పథకాన్ని గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలి. ఏడాది వ్యవధిలోనే గ్రూప్-1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు కూడా ఇచ్చాం. రాష్ట్రంలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వాలని ధర్నాలు జరిగే రోజులొచ్చాయి. యువతకు ప్రభుత్వ, ప్రైవేటు- ఉద్యోగాల కల్పనతో పాటు- స్వయం ఉపాధిపైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని భట్టి అన్నారు. రాజీవ్ యువ వికాసం' పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ- నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయనుంది. యువ వికాసానికి ఇవాల్టి నుంచి ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 6 నుంచి మే 30 వరకు లబ్ధిదారుల ఎంపిక, యూనిట్ల కేటాయింపు ప్రక్రియ ఉంటుంది.ఎన్నికల వేళ ఇచ్చిన హామీల్లో ఒక్కో హామీని నెరవేరుస్తూ వస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆరు హామీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం.. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మరో పథకాన్ని ప్రారంభించారు. సోమవారం నాడు.. తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ స్కీమ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని

చేయనున్నారు. ఒక్కో లబ్దిదారుడికి రూ. 4 లక్షల వరకు రుణం మంజూరు చేయనున్నారు. 60 నుంచి 80 శాతం వరకు రాయితీతో ఈ రుణాలు మంజూరు చేయనున్నారు. ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఏప్రిల్ 6వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుంది. జూన్ 2వ తేదీన రాయితీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున రుణాలు మంజూరు చేయనుంది ప్రభుత్వం. 5 లక్షల మంది యువతకు రూ 6 వేల కోట్లు- ఇవ్వనుంది ప్రభుత్వం. రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తే.. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి సగటు-న 4,200 మందికి లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. తెలంగాణలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి.. కానీ ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వడంటూ ధర్నాలు జరిగే రోజులు వచ్చాయని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని యువతకు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి కల్పించడంపై దృష్టి సారించామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభించామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి సోమవారంప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, జూపల్లి, ఎమ్మెల్యేలు కూనంనేని, అక్బరుద్దీన్ ఓవైసీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ల ద్వారా పథకాలు ప్రకటించారు కానీ నిధులు ఇవ్వలేదు.. స్కీములు అమలు చేయలేదని విమర్శించారు.
జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ జరగాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని అన్నారు. గత దశాబ్ద కాలంలో రాష్ట్రంలో గ్రూప్ 1 పోస్టుల భర్తీ జరగలేదని.. కానీ మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే గ్రూప్ 1 పరీక్ష నిర్వహించి ఫలితాలు విడుదల చేశామని పేర్కొన్నారు. టీ-జీపీఎస్ నుంచి ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తున్నామన్నారు. యువతకు ఓ వైపు ఉద్యోగాలు కల్పిస్తూనే.. మరోవైపు స్వయం ఉపాధికి ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ స్వయం ఉపాధికి ఒక్క పథకం కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు సెల్ఫ్ ఎంఎ÷-లాయిమెంట్ కోసమే రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చామని తెలిపారు. ఇప్పటి వరకు ఎక్కడా ఒకేసారి 5 లక్షల మంది యువతకు రూ.6 వేల కోట్ల రుణాలివ్వలేదన్నారు. రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభోత్సవ తేదీ నుంచి యువతకు రుణాలు మంజూరు చేసే వరకు పక్కాగా తేదీలు ప్రకటించామని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం (జూన్ 2) రోజున 5 లక్షల మంది యువతకు రుణాలిస్తామని తెలిపారు. రాష్ట్ర యువత భవిష్యత్ కోసమే రాజీవ్ యువ వికాసం స్కీమ్ అని పునరుద్ఘాటించారు.

### అసెంబ్లీ బీసీ, ఎస్సీ రిజర్వేషన్ బిల్లులు

## ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

బీసీలకు రిజర్వేషన్లపై పార్టీలకతీతంగా ఐక్యంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 1979లోనే ఈ రిజర్వేషన్ల కోసం మండల్ కమిషన్ వేశారని గుర్తు చేశారు. మండల్ కమిషన్‌తోనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ శాసనభలో కీలక బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో పాటు- దేవాదాయ చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం సభ ముందుకు తీసుకొచ్చింది. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు భారాస సంపూర్ణ మద్దతు ఇస్తుందని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఫలాలు అందినప్పుడే బీసీలు సంతోషిస్తారని అన్నారు. ఈ అంశంపై శాసనసభలో ఏకగ్రీవ తీర్మానానికి, పార్లమెంట్‌లో పోరాటానికి భారాస కలిసి వస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతూ ఓటేస్తామని చెప్పారు. బిల్లుపై రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ఒత్తిడి తీసుకురావాలని హరీశ్‌రావు కోరారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ, బీసీ రిజర్వేషన్ల బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. దేవాదాయ చట్టసవరణ బిల్లును మంత్రి కొండా సురేఖ శాసనసభ ముందుకు తీసుకొచ్చారు. వీటితో పాటు- తెలుగు యూనివర్సిటీ-కి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టే బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆ తర్వాత వీటిపై పలువురు సభ్యులు మాట్లాడారు. అనంతరం ఈ బిల్లులు సభ ఆమోదం పొందినట్లు- స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. జనాభా లెక్కన రిజర్వేషన్లు ఉండాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన అని బీజేఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ అన్నారు. పూలే వారసులం అయిన బీసీలకు చదువులు దక్కడం లేదు.. తాము కరిగిపోతూ సమాజానికి సేవ చేస్తున్నాం.. అవకాశాలు మాత్రం బీసీలకు రావడం లేదు.. గత పాలకులు 7లక్షల కోట్ల అప్పులు చేశారు.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ అప్పు మరింత పెరిగింది.. లక్షల కోట్ల రూపాయల అప్పు బీసీలపై పెట్టారు అని ఆయన ఎద్దేవా చేశారు. 2 కోట్లకు పైగా ఉన్న బీసీలకు ఎంత ఉపాధి దక్కుతుంది, ఎన్ని నిధులు ఇస్తున్నారు అని ప్రశ్నించారు. బీసీలకు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది.. 60 శాతం బీసీలకు స్థానిక సంస్థల ప్రతినిధులు అయితే సరిపోదు.. శాసనసభలో కూడా ప్రాతినిధ్యం కావాలని డిమాండ్ చేశారు. రెండు పార్టీలు ఆడుతున్న నాటకంలో బీసీలు బలి అవుతున్నారని పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఇక, మతపరమైన రిజర్వేషన్లు చెల్లవని హైకోర్టు కొట్టివేసిందని శంకర్ తెలిపారు. దీనిపై సుప్రీం కోర్టులో స్టే కొనసాగుతుంది.. టెక్నికల్ గా కూడా ఆలోచన చేయాలని కోరుతున్నాను.. అలాగే, అడ్వకేట్ జనరల్ గా బీసీలకు అవకాశం రావడం లేదు.. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి అన్నారు. ఆ మేరకు ఆదేశాలు ఇచ్చి సీఎం చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. జడ్జి నియామకంలో కొలీజియంకు పంపే పేర్లలో అన్యాయం జరుగుతుంది.. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు 7నుంచి 8 వేల కోట్ల రూపాయలు వస్తాయని అనుకున్నాం.. 22 ఓట్లు ఉన్న ఓ ఇంట్లో 5 పదవులు ఉన్నాయి.. అలాగే, నల్గొండ జిల్లా నేతలకు ఒక్క ఇంట్లినే రెండు మూడు పదవులు ఉన్నాయని ఆరోపించారు. 19 మంది మాత్రమే బీసీలు ఉన్నారంటే అందరూ అర్థం చేసుకోవాలి.. బీసీల ఆత్మగౌరవ భవనాల్లో కూడా అన్యాయం జరిగింది.. ఎవరితోనూ సంబంధం లేదు.. బీసీలకు జరిగిన అన్యాయంపై మాట్లాడుతాను అని పాయల్ శంకర్ చెప్పుకొచ్చారు. ఇక, భవిష్యత్తులో బీసీలకు మంచి జరగాలనేదీ ఈ బిల్లు ఉద్దేశం అని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. కాగితాల మీద కార్పోరేషన్లు ఇస్తే బ్రతుకులు మారవు.. 33 జిల్లాలను పాలిస్తున్న మీకే ఇంత ఆతృతగా ఉంటే దేశంలో ఇన్ని రాష్ట్రాలు దేశాన్ని పాలిస్తున్న మాకెంత ఆతృత ఉంటుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు సహేతుకం అయితే రిజర్వేషన్లు పెంచుకోవచ్చని చెప్పింది.. అప్పుడు సుప్రీంకోర్టులో సరైన వాదనలు వినిపించి ఉంటే ఆ తీర్పు వచ్చేది కాదు.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సరైన వాదనలు వినిపించింది కాబట్టి ఎస్సీ వర్గీకరణ జరుగుతుంది.. సుప్రీంకోర్టు తీర్పును బూచిగా చూపించి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు కోర్టును ఒప్పించగలిగాం.. మా బాధలు అందరికీ తెలియాలి.. కాంగ్రెస్ ఆలోచన తీర్మానం చేసి పంపితే అయిపోతుంది అన్నట్టు- ఉంది.. మంచి పని చేసే ముందు పాజిటివ్ గా ఆలోచన చేయాలి.. చర్చ ప్రారంభానికి ముందే ఇతరులపై ఎందుకు ఆరోపణలు చేస్తున్నారు.. రాజకీయాల్లో బీసీల రిజర్వేషన్లకు మేం మద్దతు ఇస్తున్నామని బీజేఎల్పీ ఉప నేత పాయల్ శంకర్ వెల్లడించారు.

# ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

మొదటిపేజీ తరువాయి..

సహకారాన్ని కొనసాగించే ఒక ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి. భారత పర్యటనలో ఉన్న అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ ప్రధాని మోదీతో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా ఉగ్రవాదం, సైబర్ సెక్యూరిటీ వంటి ముప్పును



ఎదుర్కోవడంలో సహకారం పెంపొందించే మార్గాలపై చర్చించినట్లు- సమాచారం. సమావేశం సందర్భంగా గబ్బార్డ్‌కు మోదీ గంగా జలం అందజేయగా.. మోదీకి ఆమె రుద్రాక్ష మాల బహూకరించారు. గడిచిన రెండు నెలల్లో ప్రధాని మోదీతో గబ్బార్డ్ రెండోసారి భేటీ కావడం గమనార్హం. అంతకుముందు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో గబ్బార్డ్ సమావేశమయ్యారు. నిఘా సమాచారాన్ని పంచుకోవడంతోపాటు- భారత్-అమెరికా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. ఖలిస్థానీ ఉగ్ర సంస్థ సిక్కు ఫర్ జస్టిస్‌తో పాటు- దాని వ్యవస్థాపకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూపైనా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రాజ్‌నాథ్ కోరారు. అనంతరం జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్‌తో తులసీ గబ్బార్డ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

## రాజ్‌నాథ్ సింగ్‌తో ఆమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ సమావేశం

మొదటిపేజీ తరువాయి..

అధికారి భారత్ పర్యటించడం ఇది మొదటిసారి. రెండున్నర రోజుల పర్యటనలో భాగంగా ఆదివారంనాడు న్యూఢిల్లీకి వచ్చిన ఆమె గ్లోబల్ ఇంటెలిజెన్స్ కాంక్లేవ్‌లూ కూడా పాల్గొన్నారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబల్‌తోనూ ఆదివారం సాయంత్రం గబ్బర్డ్ సమావేశమయ్యారు. భారత్, అమెరికా మధ్య భద్రతారంగంలో బంధాన్ని బలోపేతం చేసుకోవడంతో ఉభయులూ చర్చించారు. ఇండో-పసిఫిక్, ఖలిస్థానీ ఉగ్రవాదం వంటి అంశాలు కూడా చర్చించినట్టు సమాచారం.

## ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం లేదు

### ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ

### ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎఐఎం వాకౌట్

### ఉస్మానియా వర్సిటీకి సురవరం పేరు పెట్టాలి

### ఏలేటి మహేశ్వర్ రెడ్డి



హైదరాబాద్,మార్చి17(ప్రజాజ్యోతి):
ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సభ నిర్వహణపై ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా.. అధికార పక్షానికే ఎక్కువ సమయం కేటాయించడాన్ని ఓవైసీ తప్పుబట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. సభలో మాట్లాడుదామంటే మైక్ ఇవ్వరు.. అధికార పక్షం ఇలా చేయడం మంచిది కాదు. శాసనసభను నడపడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. ప్రశ్నలు కూడా మార్చుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం. ఇది గాంధీ భవన్ కాదు.. అసెంబ్లీ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి.. గాంధీ భవన్‌లా కాదు అని ఎమ్మెల్యే ఓవైసీ సూచించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. ప్రశ్నలు కూడా మార్చుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం. ఇది గాంధీ భవన్ కాదు.. అసెంబ్లీ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి.. గాంధీ భవన్‌లా కాదు అని ఎమ్మెల్యే ఓవైసీ సూచించారు. నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు మార్పును బీజేపీ సభ్యులు వ్యతిరేకించారు. కావాలంటే ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టుకోవాలి అని అధికార కాంగ్రెస్ పక్షానికి సూచించారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును ప్రముఖ కవి, ఉద్యమకారుడు సురవరం ప్రతాప్ రెడ్డిగా మారుస్తూ అసెంబ్లీలో మంత్రి దామోదర రాజనర్సింహ బిల్లు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీకి పేరు మార్చి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకోండి.. కానీ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీకి పేరు మార్చకండి అని సూచించారు. అనంతరం బీజేపీ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు అవివేకమైన చర్య. పొట్టి శ్రీరాములు ఒక ప్రాంతానికి పరిమితమైన నేత కాదు. దళితుల కోసం పోరాటం చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టాలి. సీఎం చెప్పినట్లు ఏపీలో పొట్టి శ్రీరాములు వర్సిటీ లేదు. పొట్టి శ్రీరాములు పేరుతో దేశంలో ఎక్కడా వర్సిటీ లేదు అని ఎమ్మెల్యే సూర్యనారాయణ పేర్కొన్నారు.

## సొరంగం వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

నాగర్‌కర్నూలు,మార్చి17(ప్రజాజ్యోతి): ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోని డీ1, డీ2 ప్రదేశాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. టన్నెల్లో చిక్కుకున్న మిగిలిన ఏడుగురిని గుర్తించడానికి రెస్క్యూ ఆపరేషన్ 24వ రోజుకు చేరుకున్నది. డీ1 ప్రదేశంలో నీటి ఊట భారీగా రావడంతో రెస్క్యూ ఆపరేషన్‌కు ఇబ్బందిగా మారింది. ఏడుగురి మృతదేహాలను గుర్తించడానికి సోమవారం ఉదయం రెస్క్యూ బృందాలతో పాటు- కేరళకు చెందిన క్యాడర్ డాగ్స్ లోపలికి వెళ్లాయి. సోమవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ , సహాయక బృందాల ఉన్నతాధికారులతో సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు సహాయక బృందాలు నిర్విరామంగా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు- జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రమాదంలో చిక్కుకున్నవారు ఉన్న ప్రదేశంగా డీ1, డీ2 ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో సహాయక చర్యలను మరింత వేగవంతం చేశామన్నారు. సహాయక చర్యల్లో అడ్డంకి గా మారుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ భాగాలను తొలగించే పనులు కొనసాగిస్తూ, ఎస్కావేటర్, రెట్టింపు సహాయక బృందాలతో మట్టిని తొలగించే పనులు వేగవంతం చేసినట్లు- వివరించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ర్యాట్ హోల్ మైనర్స్ బృందాలు, డీ 1, డీ2 ప్రదేశాల్లో సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు- తెలియజేశారు . ప్రమాద ప్రదేశంలో నీటిని తొలగించేందుకు డి-వాటరింగ్ పక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీ-మ్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, ర్యాట్ హోల్ మైనర్స్, క్యాడర్ డాగ్స్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే, జీఎస్ఐ, బృందాల అధికారులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.